ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

విశాఖ సిటీ

16

శనివారం 6 జనవరి 2018





విద్యార్థినులతో కలిసి నృత్యం చేస్తున్న సీఎం

ప్రతిరోజూ సంక్రాంతే

జన్మభూమితో ఈసారి గ్రామాలకు ముందేవచ్చిన పండుగ శోభ

- మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించవచ్చు
- ధర్మసాగరం జన్మభూమి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

... మెయిన్, టాబ్లాయిడ్ సెంటర్‌స్ప్రెడ్‌లో

జిల్లాకు బాబు వరాలు

- నర్సీపట్నం మెయిన్ రోడ్డు విస్తరణకు రూ.160 కోట్లు

ఖాకీ మార్కు బిజినెస్

- పదవీ విరమణకు కాస్త ముందు విశాఖ జిల్లాలో ఏసీబీకి దొరికిన ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్
- ఇప్పుడు రౌడీలతో చెట్టపట్టాల్
- గ్రూపులన్నింటినీ ఒక తాటిపైకి తెచ్చి డాన్‌లా వ్యవహరించాలని ప్లాన్

అతనో పోలీస్ అధికారి. కొద్దినెలల్లో పదవీ విరమణ చేస్తాడనగా అడ్డంగా ఏసీబీకి దొరికిపోయాడు. రాజభోగాలతో జరగాల్సిన ముగింపు వీడ్కోలు...

... మిగతా 14వ పేజీలో

- రెండు గ్రూపులతో మంతనాలు
- రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో జోక్యం
- పోలీసులమంటూ వెళ్లి సామాన్యుల వద్ద సంతకాలు తీసుకున్న వైనం
- ఉన్నతాధికారుల దృష్టికి వ్యవహారం

ABN ఆంధ్రజ్యోతి

ముత్యాల ముగ్గుల పోటీ రేపు

- జిల్లాలో రెండుచోట్ల నిర్వహణ

3

- ప్రతి కేంద్రంలోనూ ముగ్గురికి బహుమతులు
- వేదిక: శ్రీప్రకాష్ స్కూల్ ఆవరణ, టీపీటీ కాలనీ
- సంప్రతించవలసిన ఫోన్ నంబర్లు : 9985411639, 0891- 2549123

ఇన్ఫర్మేషన్ పాయింట్


ఫోన్‌లో సమాధానాలిస్తున్న వీసీ నాగేశ్వరరావు

దూరవిద్య బీఎడ్ ఫలితాలు విడుదల

ఎంవీపీకాలనీ, జనవరి 5: ఆంధ్రవిశ్వవిద్యాలయం దూరవిద్య బీఎడ్ పరీక్షల ఫలితాలను విడుదల చేశామని ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఉదయం నిర్వహించిన డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమంలో ఆయన విద్యార్థుల సందేహాలకు సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూరవిద్య బీఎడ్ ఫలితాలను ఏయూ వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు. త్వరలో నాన్‌టీచింగ్ బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. దూరవిద్య పరీక్షలు, పీజీ కోర్సులలో ప్రవేశాలు, ఫలితాలు విడుదల, విభాగాల నిర్వహణ తదితర అంశాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు, దూరవిద్య సంచాలకులు ఆచార్య బి.మోహిని, డీన్‌లు కె.నిరంజన్, కె .చంద్రమౌళి, ప్రవేశాల సంచాలకులు ఆచార్య కె.రాజేంద్రప్రసాద్, పరీక్షల విభాగం అధికారులు ఎంవీవీఎస్ ప్రకాష్, ఎస్ వీ సుధాకరరెడ్డి, ఎన్‌వీవీఎస్ఎస్ మార్కెండేయులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉపాధి


సిరిపురం, జనవరి 5: టెక్ మహీంద్రా ఫౌండేషన్ సహకారంతో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి పాసై, డిగ్రీ అయిన 18 నుంచి 27 సంవత్సరాల వయస్సులోపు నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు గల కోర్సుల్లో శిక్షణ అందించి ఉపాధి కల్పించనున్నట్టు సంస్థ డైరెక్టర్ మయూర్ తెలిపారు. కంప్యూటర్ , టాలీ కోర్సుల్లో నాలుగు నెలల పాటు ఉచిత శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఎన్‌ఏడీ బాజీ జంక్షన్‌లోని నిర్మాణ్ ఆర్గనైజేషన్ కేంద్రంలో కానీ లేదా 9502874304, 73307 86078 ఫోన్ నంబర్లను ఈ నెల 8వ తేదీ లోపు సంప్రతించాలని కోరారు.


సాగర్‌నగర్ తీరంలో ఉన్న ముళ్లకప్ప కళేబరం

తీరంలో ముళ్లకప్ప కళేబరం

సాగర్‌నగర్, జనవరి 5: సాగర్‌నగర్ తీరానికి శుక్రవారం ముళ్లకప్ప కళేబరం ఒకటి కొట్టుకువచ్చింది. సముద్ర జీవరాశులలో అరుదైన జీవిగా ముళ్లకప్పకు పేరు వుంది. ఈ కప్పకు ఒళ్లంతా ముళ్లు వుంటాయి. ఈ ముళ్లు గుచ్చుకుంటే జెర్రికుట్టినట్టు బాధ కలుగుతుంది. ఈ ముళ్ల సాయంతోనే సముద్ర జలాల్లో వాటిని అవి రక్షించుకుంటూ వుంటాయి. కప్పేగాని చేప తరహాలో తోక వుంటుంది. భూమిపై నివసించే కప్పలు ఉభయ చరజీవులు. ముళ్లకప్ప మాత్రం సముద్ర జలాల్లో తప్పించి మరెక్కడా జీవించలేదు. ముళ్లకప్పను సాగర్‌నగర్ తీరానికి వచ్చిన సందర్శకులు ఆసక్తిగా తిలకించారు.

అరుదైన జీవజాతుల సంరక్షకులు



తూర్పు కనుమలు

ఎన్నో రకాల జీవజాతులకు ఆవాసయోగ్యమైన ప్రదేశం. ఈ కనుమల్లో కొన్నేళ్ల కిందట వరకు అలరించిన జీవజాతులు ఇప్పుడు మచ్చుకు కూడా కనిపించడం లేదు. దీనికి కారణాలు అనేకం. కారణమేదైనా అటువంటి అరుదైన జీవజాతులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. ఇదే ఉద్దేశంతో నగరానికి చెందిన ఓ యువకుడు స్నేహితులతో కలిసి తూర్పు కనుమల వన్యప్రాణి సంరక్షణ సంస్థను స్థాపించి జీవజాతులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నాడు. గత కొన్నేళ్లుగా తూర్పు కనుమల పరిధిలోని అనేక గ్రామాల్లో ఈ యువ బృందం తిరుగుతూ ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపడుతోంది. పలు ప్రాంతాల్లో పర్యటించి అరుదైన జంతువులు కనిపించినప్పుడు వాటికి హాని చేయకుండా ఎలా తిరిగి అడవుల్లోకి పంపాలో వివరిస్తున్నారు. **- ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం**

- తూర్పు కనుమల్లో వన్యప్రాణి సంరక్షణకు నడుంకట్టిన యువత
- గిరిజన గ్రామాల్లోని ప్రజలకు అవగాహన
- జంతువులు అంతరించి పోకుండా కృషి
- గ్రామాల్లో ప్రత్యేక కెమెరాల ఏర్పాటు
- ప్రత్యేక కార్యాచరణతో ముందుకు..

నగర పరిధిలోని సింహాచలానికి చెందిన కంటిమహంతి మూర్తి చిన్నప్పటి నుంచి వన్యప్రాణులను చూస్తూ పెరిగారు. ఖాళీ సమయాల్లో జంతు ప్రదర్శన శాలకు వెళ్లి అక్కడున్న వన్య ప్రాణులతో ఎక్కువ సమయాన్ని గడుపుతుండేవారు. జువాలజీలో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసిన అనంతరం పలు ప్రాంతాల్లో ఉద్యోగం చేసినా సంతృప్తినివ్వలేదు. ముందు నుంచీ వన్యప్రాణుల సంరక్షణ పట్ల ఒక అవగాహనతో ఉన్న మూర్తి వాటిపైనే పూర్తిగా పని చేయాలన్న నిర్ణయానికి వచ్చి 2014లో వన్యప్రాణి సంరక్షణ సంస్థను ప్రారంభించారు. పలువురు స్నేహితులతో కలిసి తూర్పు కనుమల్లో అంతరించిపోయే దశకు చేరుకున్న జీవజాతులపై పనిచేసేందుకు నిర్ణయించారు. నాటి నుంచి ఇప్పటి వరకు అనేక గ్రామాల్లో తిరుగుతూ జీవజాతుల సంరక్షణకు పని చేస్తున్నారు. ఈ సంస్థకు మూర్తి వ్యవస్థాపకునిగా ఉండగా, ఏడుగురు సభ్యులతో సొసైటీ బోర్డు ఉంది. ఈ బోర్డులో మురళీధర్, సుబ్రహ్మణ్యం, నాగార్జున శ్రీధర, చరత్ ఎస్, అమల్‌నాథ్, సత్యారావు ఉన్నారు. వీరితోపాటు 30 మంది వలంటీర్లు కూడా పని చేస్తున్నారు.



ప్రజల్లో అవగాహన కల్పించేందుకే..

తూర్పు కనుమల్లోని వన్యప్రాణుల సంరక్షణకు ప్రజల్లో అవగాహనే ముఖ్యమన్న విషయాన్ని ఈ యువ బృందం గుర్తించింది. వన్యప్రాణులను రక్షించాలంటే తప్పనిసరిగా ప్రజలకు ఆయా జీవ జాతులపై అవగాహన కల్పించాలని భావించి తూర్పు కనుమలకు ఆనుకుని ఉన్న గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నారు. కొత్త జంతువులు గ్రామాల్లోకి వచ్చినప్పుడు వాటిని చంపేయం కాకుండా బయటకు ఎలా పంపించాలి, అవి ఎందుకు వస్తున్నాయన్న అనేక విషయాలను వీరు ఆయా గ్రామాల్లోని ప్రజలకు వివరిస్తున్నారు. జంతువులకు, మనుషులకు మధ్య తగాదా వాతావరణాన్ని తగ్గించే ప్రయత్నం ఈ యువ బృందం చేస్తోంది.

ప్రత్యేక కెమెరాలతో నిఘా

తూర్పు కనుమలకు ఆనుకుని ఉన్న గ్రామాల్లోకి వెళ్లి కొత్తగా వస్తున్న జంతువుల గురించి వివరాలను తెలుసుకుంటూరు. అందులో అంతరించిపోయే దశలో ఉన్న జంతువులున్న గ్రామానికి చుట్టుపక్కల వైల్డ్ లైఫ్ కెమెరాలను(కెమెరా ట్రాప్)లను అమర్చి ఆయా జంతువులను గుర్తించి వాటి ఫొటోలను ఆటోమేటిక్‌గా తీసేలా చేస్తారు. వీటిని గ్రామస్థులకు చూపించి అవి ఎందుకు వస్తున్నాయి, వాటి జీవన విధానం వంటి అంశాలను వివరిస్తారు.

అడవులు అంతరించడం వల్లే..

నగరాలను అభివృద్ధి చేసుకునే క్రమంలో కొన్ని వందల రకాల అరుదైన జీవజాతులకు ఆలవాలమైన తూర్పుకనుమలను నాశనం చేస్తున్నామని ఈ యువ బృందం ఆవేదన వ్యక్తం చేస్తోంది. దీని వల్ల అరుదైన జీవులతోపాటు ఆయా అడవుల్లో నివసించే జంతువులు జనావాసాల్లోకి వెళ్లి అకారణంగా ప్రజల చేతిలో మృత్యువాత పడుతున్నట్టు వీరు గుర్తించారు. పొరపాటున జనావాసాల్లోకి వచ్చిన ఇటువంటి జంతువులను మళ్లీ అడవుల్లోకి వెళ్లేలా చేయడం వలన వాటిని కాపాడుకునే అవకాశముందని మూర్తి చెబుతున్నారు.

అంతరించే దశకు..


జనావాసాల్లోకి వచ్చి అకారణంగా కొన్ని అరుదైన జీవజాతులు చనిపోయి అంతరించే దశకు చేరుకున్నట్టు ఈ యువ బృందం పరిశోధనలో వెల్లడింది. గత ఐదేళ్లతో తూర్పు కనుమల్లోనే కనిపించే కింగ్ కోబ్రాలు, అడవి పిల్లులు వంటివి పదుల సంఖ్యలో ప్రజల చేతిలో మృత్యువాతపడ్డాయి. వీటితోపాటు అనేక రకాల జీవజాతులు వాహనాలు ఢీకొట్టి, ప్రజల చేతిలో చనిపోతున్నట్టు మూర్తి చెబుతున్నారు.

రక్షించుకోవాలి

బావురు పిల్లి, నీటి పిల్లి, మచ్చపిల్లి, అడవి పిల్లి... ఇళ్లలో తిరిగే పిల్లులు తప్ప ఇటువంటి పేర్లు ఎప్పుడూ విని ఉండం.. ఇటువంటివి ఎవరూ పట్టించుకోని అరుదైన జీవజాతులు. ఇవి తూర్పు కనుమల్లో మాత్రమే కనిపించే అరుదైన జాతులు. వీటితో పాటు కింగ్ కోబ్రా, అడవి పందులు, కొన్ని రకాల పాములు వంటివి ఇప్పటికే అంతరించే దశకు చేరుకున్నట్టు ఆ బృందం చెబుతోంది.

యువ

చంపుకుంటే పోతే వినాశనమే..



జీవజాతులను చంపుకుంటూ పోతే సృష్టి వినాశనమే తప్ప మరేమి ఉండదు. ఈ సృష్టిలో ఒక జీవి మనుగడ మరో జీవి మనుగడపై ఆధారపడి ఉంటుంది. ఎలుకలను తిని పాములు బతుకుతాయి, పాములను తిని కింగ్ కోబ్రాలు బతుకుతాయి. పాములను చంపుకుంటూ పోతే ఎలుకలు పెరిగిపోతాయి. ఇప్పటికే 30 శాతం పంటలను ఎలుకలు నాశనం చేస్తున్నాయి. దీనికి కారణం పాములను మనం చంపుకుంటూ వెళ్లడం వల్లే. ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో ఈ సంస్థను ప్రారంభించి పని చేస్తున్నాం. విష జంతువులకు కూడా మనుషులంటే భయమే. వాటిని చంపకుండా అడవుల్లోకి పంపించే ప్రయత్నం చేస్తే కొన్ని వందల జీవజాతులను మరింత కాలం బతికేలా చేసినవాళ్లమవుతాం.

- కంటిమహంతి మూర్తి, తూర్పు కనుమల వన్యప్రాణి సంరక్షణ సంస్థ వ్యవస్థాపకుడు





వందల గ్రామాల్లో..

తూర్పు కనుమలు ఉన్న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలతోపాటు ఒడిశాలోని పలు ప్రాంతాల్లోని గ్రామాల్లో ఈ యువ బృందం విస్తృతంగా పర్యటించింది. అక్కడకు కొత్తగా వస్తున్న జంతువుల వివరాలను తెలుసుకుని వాటిపై అధ్యయనాన్ని ప్రారంభించారు. సుమారు 20 గ్రామాల్లోని ప్రజలకు అటువంటి జంతువులు వచ్చినప్పుడు అడవుల్లోకి ఎలా పంపించాలి?.. కోళ్లు, ఎలుకలు, మేకలు వంటి వాటిని తినేందుకు వచ్చినప్పుడు వాటి నుంచి ఏ విధంగా రక్షించుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. బారికేడ్లు కట్టడం ద్వారా అడవి పిల్లులను, ఎలుకలు లేకుండా చూసుకోవడం ద్వారా కొన్ని రకాల విష సర్పాలు రాకుండా ఎలా చేసుకోవచ్చో ఈ యువ బృందం వివరిస్తోంది.


» 7న జిల్లాలో రెండుచోట్ల నిర్వహణ
» నగరంలో శ్రీ ప్రకాష్ పాఠశాలలో..
» ప్రతి కేంద్రంలోనూ ముగ్గులకి బహుమతులు

CLASSIFIEDS



AGRI BUSINESS

★ భోగి, సంక్రాంతి పండగకు ప్రకృతి సిద్ధంగా తయారుచేయబడిన ఆవు పాలు, పేడ, పిడకలు మా వద్ద లభించును. మర్రిపాలెం, పోస్టాఫీసు రోడ్డు. సం॥ 6281591801, 9346333239
AJV_440412



BUSINESS OFFER

★ రూ.500 పెట్టుబడితో నెలకు అధికంగా లాభాలను ఆర్జించే అద్భుతమైన అవకాశం కొరకు సంప్రదించండి ☎ 9100889946 / 9100889947
AJH_15888

GOLD FINANCE

■ గోల్డ్ నెటిక్- బంగారం కొనబడును, బ్యాంకులలో తాకట్టు సంస్థలలో ఉన్న బంగారం విడిపించి కొత్త బంగారం ధరకే కొనబడును. మరియు గిఫ్ట్ కూపన్ ద్వారా బహుమతులు పొందండి. 96427 96420, 96427 96421
AJO_433414

☞ బంగారం బ్యాంకులలో & ఇతర ప్రైవేట్ సంస్థలలో వస్తువులను విడిపించి వారి కన్నా అధిక ఋణం ఇవ్వబడును & కొనబడును. సెల్ : 99487 05090, 91605 55654
AJB_442485

బంగారం కొనబడును

బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును (స్పాట్ పేమెంట్, నోచార్జెస్), Cont: 8790624566.
AJC_446857



ELECTRONICS

TV REPAIRS

★ ఒక్క ఫోన్ కాల్‌తో మీ ఇంటివద్దనే Ex. ఇంజనీరుచే TV, LCD, LED, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, స్పాట్ రిపేరు 3 Yrs. వారంటీ, *Old TV's, LED's, LCD's కొనబడును. S.S.V ఎలక్ట్రానిక్స్ ✆ 9394235623, 9291488856
AJV_440374

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

For Classifieds Contact :
9985406698



REAL ESTATE

FLAT FOR SALE

★ **2 B/R Deluxe Flats** 1000 sft. W/F, 30 Lakhs only. 3 B/R Deluxe Flats 1375 sft., S/F, N/F. Ready to Occupy. Madhurawada. Cont.: 9849397153
AJV_435955

★ **2 BHK Flat 1050 sft.** 3rd Floor, S/F, Cupboards, Car Parking, Lift (4 yrs. Old). Near Vepagunta to Gosala Road, Padmavathi Nagar. Ph: 9885180930
AJV_440416

★ **Yendada,** 2150 sq.ft. New Appt., W/F 3rd Floor, 1.5 km from NH-5 & GITAM College. 2 km from Zoo. 3 km from Cricket Stadium. 4 km from Health City, for Sale @ 88 Lakhs with Complete INTERIOR Work. Cont.: 9490831232. No Mediators Strictly.
AJV_436037

PLOT FOR SALE

★ తగరపువలస దగ్గరలో అన్ని వసతులు పూర్తి చేసుకుని నూతన వెంచర్‌లలో VUDA Plots కలవు. Spot Registration. 75% Bank Loan. సం॥ 9640429549.
AJV_440312

★ **VUDA Plots** & Duplex Houses in Gated Community "VENKATADRI TOWNSHIP" Nr. Tagarapuvalasa. Cont.: 98484 26532
AJV_440698

HOUSE FOR SALE

★ **344 sq.yds. Individual** House G+1 at Kailashnagar, Kanithi Road, Gajuwaka, Vizag. Fully Furnished & Car Parking. Cont.: 92466 72588
AJV_435956



SITUATION VACANT

WANTED

★ **Part / Full Time** Jobs Online Promotion for all Students, Employees, House Wifes for a free Demo & Training. Cont.: 7207414052
AJV_440378

★ **ఉద్యోగం లేదని చింతించకండి.** Animation, డేటా ఎంట్రీ, హార్డ్‌వేర్ నెట్‌వర్కింగ్, రిటైల్ సేల్స్ కోర్సుల్లో, ఉచిత శిక్షణ ఉచిత ఉపాధి కల్పించబడును. 90003 79933, 7702877622
AJV_5445

★ **హార్డ్‌కోర్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.** అర్హత : ఇంటర్. 2 వీలర్ తప్పనిసరి. లైట్ వెహికల్ డ్రైవర్స్, హెవీ వెహికల్ డ్రైవర్స్. సం॥ 9849215462
AJV_440382

➾ **Canada, Singapore** for B.Tech-Mechanical, EEE, E & I, Civil & All, 10th to PG Workers, Data Entry, Admin, ITI & Dipoma-All, Bsc- Nursing With Direct PR. Ph: 8985262131
AJG_443047


☞ **Opportunity: పార్ట్, ఫుల్ టైమ్ వర్క్** చేస్తూ అధిక ఆదాయం సంపాదించుకొనే అవకాశం కలదు. Age: 20+, Qly: డిగ్రీ. సంప్ర. ఎ.సుధాకర్, సెల్ : **96668 25999**
AJB_442422

ముత్యాల ముగ్గుల పోటీ రేపు

విశాఖపట్నం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక, 'ఏబీఎన్' ఛానల్ ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నాయి. టాటా జెమినీ, సీఎంఆర్ షాపింగ్‌మాల్, గోల్డ్‌డ్రాప్ ఆయిల్, డిజిసెల్, అమృతబిందు సహకారంతో ఈనెల ఏడవ తేదీన నగరంలోని సీతమ్మధార టీపీటీ కాలనీలో గల శ్రీప్రకాష్ విద్యానికేతన్ ఆవరణతోపాటు, అనకాపల్లిలోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఆదివారం ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభం కానున్నాయి.

ముగ్గురు విజేతలకు బహుమతులు

ప్రతి కేంద్రంలో జరిగే పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందించనున్నారు. మొదటి బహుమతిగా రూ.5 వేలు, రెండో బహుమతిగా రూ.3 వేలు, మూడో బహుమతిగా రూ.2 వేలు అందించనున్నారు. జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన మహిళకు రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనే అవకాశం లభిస్తుంది.



ఇవీ నిబంధనలు

- పోటీల్లో మహిళలు మాత్రమే పాల్గొనాలి.
- చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి.
- ముగ్గు, రంగులు వగైరా సామగ్రిని పోటీదారులే తెచ్చుకోవాలి.
- ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం రెండు గంటలు మాత్రమే.

మరింత సమాచారానికి..
నగరంలోని శ్రీప్రకాష్ స్కూల్ ఆవరణలో నిర్వహించే పోటీలో పాల్గొనదలచిన వారు 9985411639, 0891-2549123 నంబర్‌లకు, అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే పోటీల్లో పాల్గొనాలనుకునే మహిళలు 9985411656 నంబర్‌కు సంప్రతించవచ్చు.

ప్రసూతి మరణాలు నియంత్రించండి

» విమ్స్‌లో అధికారులతో ప్రిన్సిపల్ సెక్రటరీ సమీక్ష

విశాఖపట్నం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జరు గుతున్న ప్రసూతి మరణాలపై వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పూ నం మాలకొండయ్య సమీక్షా సమా వేశాన్ని నిర్వహించారు. శుక్రవారం విమ్స్‌లో ఉన్నతాధికారులతో సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న శిశు మరణాలపై ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రసూతి శిశువుల మరణాల నివారణకు చర్యలు తీసుకో వాలని అధికారులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న శిశు మరణాల సమాచారాన్ని క్రోడీకరించి దానికి గల కారణాలను, నివారణ చర్యలను తీసుకోవాలని లైఫ్‌లైన్ సెల్ అధికారులకు ఆమె సూచించారు. ప్రసవాలు ఆసు పత్రుల్లోనే జరి గేలా చూడాలని, అందుకు ఏం చేయాలన్న దానిపై ఆలోచించాలని సూచించారు.

యోగా నారసింహుడిగా అప్పన్న



సింహాచలం, జనవరి 5: పవిత్రమైన ధనుర్మాసోత్సవాలలో అంతర్భాగమైన రాపత్తు ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం వరాహలక్ష్మీ నృసింహస్వామి భక్తులకు యోగ ముద్రలో నారసింహునిగా దర్శనమిచ్చాడు. ఉత్సవంలో భాగంగా వేకువజామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి ధూపసేవ, సేవాకాలం వంటి ప్రభాత ఆరాధనలు యధావిధిగా పూర్తి చేసి బాలభోగం, రాజభోగాలను నివేదన చేసి మధ్యాహ్నం పవళింపు జరిపారు. సాయింత్రం స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని యోగ ముద్రలో కూర్చున్న రీతిలో రెండుచేతుల్లో సుదర్శన, పాంచజన్యాలను ధరించిన విధంగా ఆలయ అలంకారి కరి సీతారామాచార్యులు తీర్చిదిద్దిన తీరు భక్తులను ఆకట్టుకుంది.

నృసింహ దీక్షల విరమణకు ముమ్మర ఏర్పాట్లు

సింహాచలం, జనవరి 5: వరాహలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రారంభించిన నృసింహ దీక్షలను ఈ నెల 8వ తేదీన దీక్షాపరులు విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా సింహాచల దేవస్థానం అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానంగా దీక్షల ముగింపును పురస్కరించుకుని భక్తుల నుంచి తిరుముడులను స్వీకరించేందుకు ప్రత్యేక వైదిక సిబ్బందిని నియమించారు. దీక్షల ముగింపు సందర్భంగా ముందుగా ప్రకటించిన విధంగా ప్రత్యేక హోమం నిర్వహించేందుకు ఆలయ ఉత్తర రాజగోపురం ఎదురుగా ఉన్న సువిశాల ఖాళీ స్థలంలో తాటి ఆకులతో ఆగమశాస్త్ర విధానంలో యాగశాల నిర్మాణాన్ని చేపట్టారు.



నిర్మాణంలో ఉన్న యాగశాల

భక్తుల కోసం క్యూల ఏర్పాటు చేశారు.

దీక్షల ముగుంపు చేసిన భక్తులను తిరుముడలతో సహా అప్పన్నస్వామి దర్శనానికి ఈనెల 8వ తేదీ ఉదయం అంతరాలయంలోకి అనుమతిస్తారు. తిరుముడుల సమర్పణ, విశేష నృసింహ హోమం, పూర్ణాహుతి అనంతరం ఉదయం 10:30 గంటలకు ప్రత్యేక వేదికపై శాంతి కల్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి కోడూరి రామచంద్రమోహన్ ప్రకటించారు.

భీమునిపట్నం
నియోజకవర్గం

భీమునిపట్నం - ఆనందపురం - మధురవాడ - పద్మనాభం - తగరపువలస
సాగర్‌నగర్ - సింహాచలం - పీఎం పాలెం

అన్నవరంలో వైద్యశిబిరం

భీమునిపట్నంరూరల్, జనవరి 5: అన్నవరంలో శుక్రవారం వైద్యశిబిరంలో 120 మందికి పరీక్షలు చేశారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధులు బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. అవంతి ఇంజినీరింగ్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ అధ్యాపకులు సహకారం అందించారు.



5జీ టెక్నాలజీతో అనూహ్య మార్పులు

▸▸ ఢిల్లీ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్ ప్రక్రియ

తగరపువలస, జనవరి 5: వైర్‌లెస్‌లో పనిచేసే టెలిఫోన్లు యాండ్రాయిడ్ ఫోన్లు ఇతర నెట్ వర్కింగ్ పరికరాలను 5జీ టెక్నాలజీని ప్రభుత్వం ప్రవేశ పెట్టనుందని డిల్లీ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్ ప్రక్రియ తెలిపారు. అనిట్స్ కళాశాలలో దేశంలో వివిధ విద్యాసంస్థల అధ్యాపకులకు ఐదు రోజుల శిక్షణ శిబిరాన్ని ఆయన జ్యోతి వెలిగించి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 5జి వైర్‌లెస్ టెక్నాలజీలో అనేక మార్పులు రానున్నాయన్నారు. ఇంతవరకూ 3జీ వినియోగంలో ఉందని 4జీ కూడా పరిమితంగా వినియోగంలోకి వచ్చిందని తాజాగా 5జీ కూడా అందుబాటులోకి రానుందన్నారు. దీనిని అందుబాటులోకి తీసుకుని వస్తే సెకెనుకు వంద మెగా బైట్లు సామర్థ్యాన్ని వినియోగించుకోవచ్చునన్నారు. మెట్రోపాలిటిన్ సిటీల్లో సెకెనుకు 100 ఎంబి డేటాను డౌన్‌లోడ చేసుకోవచ్చునని ఒకే భవనంలో ఎన్ని కార్యాలయాలు ఉన్నా సెకెనుకు అందరూ ఒకేసారి ఒక జీబీని వాడుకోవచ్చన్నారు. 4జీతో పోలిస్తే స్పెక్ట్రం సామర్థ్యం బాగా పెరుతుందని టవర్లు శక్తివంతంగా పనిచేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. సమావేశానికి అనిట్స్ ఛైర్మన్ ఎన్‌బిఆర్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ డా. టి.వి హన మంతరావు వరంగల్ ఎన్ఐటి ప్రొఫెసర్ డా. రఘునాథ్ తదితరులు మాట్లాడారు. ఈసిఇ విభాగ అధిపతి డా. వి.రాజ్యలక్ష్మి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శంకర్ ప్రక్రియను కళాశాల సిబ్బంది అధ్యాపకులు సన్మానించారు. వివిధ ప్రాంతాలకు చెందిన ఎన్ఐటి ఐఐటి వంటి సంస్థలకు చెందిన అధ్యాపకులు పలువురు హాజరయ్యారు. వీరికి ఫ్యాకల్టీ డవలప్‌మెంటు ప్రొగ్రాం కింద 5జి టెక్నాలజీ పై అవగాహన కల్పించారు.



శంకర్ ప్రక్రియను సన్మానిస్తున్న దృశ్యం

అప్పన్న సన్నిధిలో కార్మికశాఖ అదనపు ముఖ్య కార్యదర్శి



కప్పస్థంభం వద్ద నీరబ్‌కుమార్ ప్రసాద్

సింహాచలం,జనవరి 5: ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ, ఉపాధికల్పనశాఖ, శిక్షణ, కర్మాగారాల శాఖ అదనపు ముఖ్య కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు దేవాలయ సహాయ కార్యనిర్వాహణాధికారి ఆర్వీవిఎస్ ప్రసాద్ సాదర స్వాగతం పలికారు. ఆలయ కప్పస్థంభాన్ని ఆలింగనం చేసుకున్న తరువాత గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేశారు. పండితులు వేదాశీర్వచనాలిచ్చి ప్రసాదాలను అందజేవారు.

ప్రపంచీకరణలో సరికొత్త మార్పులకు అవకాశం

▸▸ స్పెయిన్ మేనేజ్‌మెంట్ రంగ నిపుణుడు మొపాలస్

సాగర్‌నగర్, జనవరి 5: ప్రపంచీకరణలో ప్రస్తుతం మూడోదశ ప్రారంభం కానుందని ఇందులో కొత్త ఉపాధి మార్గాలు, కొత్త ఆర్థిక సమీకరణాలు, యువతకు నూతన అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని బార్సిలోని ఐక్యూఎస్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిపుణుడు డాకర్ కార్లస్ మొపాలరెస్ గార్సియా పేర్కొన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో శుక్రవారం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భవిష్యత్తులో వస్త్రతయారీ రంగం నుంచి సేవారంగం వైపు పరిశ్రమల ప్రాబల్యం పెరుగుతుందన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ పి.షీలా అధ్యక్షతన జరిగిన సమావేశంలో విదేశీ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ కె.పి.సి.కిషన్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ కార్లస్ మొపాలరెస్‌గార్సియాను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ షీలా

అఖిల భారత పోటీలకు దక్షిణ మండల మహిళా టెన్నిస్ జట్టు ఎంపిక

సాగర్‌నగర్, జనవరి 5: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా నాలుగు రోజులుగా జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయ మహిళా టెన్నిస్ పోటీలలో శుక్రవారం ఎస్ఆర్ఎమ్ డీమ్డ్ విశ్వవిద్యాలయం జట్టు, ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్టుపై 2-1 స్కోరుతో విజయం సాధించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం రన్నర్స్‌గా విజయం సాధించాయి. బెంగుళూర్ విశ్వవిద్యాలయం జట్టు అన్నా విశ్వవిద్యాలయం జట్టుపై 2-0 స్కోరుతో విజయాన్ని నమోదు చేసి మూడోస్థానం సాధించగా, అన్నావిశ్వవిద్యాలయం నాల్గోస్థానం సాధించిందని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు. సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయం మహిళా విజేతలు శనివారం జరగబోయే అసోసియేషన్ ఆఫ్ ఇండియాన్ యూనివర్సిటీస్ (ఎఐయు) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా అఖిల భారత స్థాయి అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా టెన్నిస్ పోటీలలో పాల్గొంటారని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకష్ణారావు తెలిపారు.

భీమిలిలో 5కె రన్ 7న

భీమునిపట్నం, జనవరి 5: జన్మభూమి-మావూరు కార్యక్రమం ముగింపు సందర్భంగా ఈనెల 7న భీమిలి బీచ్‌రోడ్‌లో 5కె రన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.హరిప్రసాదరావు తెలిపారు. ఉదయం 7 గం.లకు బీచ్‌రోడ్‌లో ఉమర్‌ఆలీషా ఆశ్రమం నుంచి ఎంపీపీ యరబాల కృష్ణవేణి ప్రారంభిస్తారని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు.

'ఎన్‌టీఆర్ జలసిరి'పై సమీక్ష

సీతమ్మధార, జనవరి 5: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎన్‌టిఆర్ జలసిరి పథకంలో భాగంగా రైతులకు రాయితీపై ఇస్తున్న సోలార్ పంప్‌సెట్లపై శుక్రవారం ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. నెడ్‌క్యాప్ వైస్‌ఛైర్మన్ ఎండీ కమలాకర్‌బాబు, ఏపీఎస్‌పీడీసిఎల్ సీఎండీ ఎంఎం నాయక్, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై.దొర ఆధ్వర్యంలో జరిగిన సమీక్షలో ఛానల్ పార్టనర్స్ మరియు సప్లయర్స్ పాల్గొన్నారు. హెచ్.వై.దొర మాట్లాడుతూ ఇప్పటి వరకూ 4,100 మంది రైతులు సోలార్ పంప్‌సెట్లకు చెల్లింపులు జరిపారని, 2,721 సోలార్ పంప్‌సెట్లు అమర్చామన్నారు. ఈ నెల 31 తేదీలోపు పూర్తి చేయాలని నెడ్‌క్యాప్ ఎండి ఎం.కమలాకరబాబు ఆదేశించారు. ఏపీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్లు బొడ్డు శేషుకుమార్, సోలార్ అండ్ కమర్షియల్ జనరల్ మేనేజర్ డి.సుమన్ కళ్యాణి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హెచ్.వై.దొర.

భర్త అత్తమామలపై పిర్యాదు

భీమునిపట్నంరూరల్, జనవరి 5: మండలంలోని దాకమర్రి గ్రామానికి చెందిన ముగడ రమ్మ అనే వివాహిత తనను భర్త అత్త వేధిస్తున్నారని భీమిలి పోలీసులకు పిర్యాదు చేసింది వివాహం జరిగి నాలుగు సంవత్సరాలు అయిందని అప్పటి నుంచి కట్నం తెమ్మని భర్త శివరావు అత్త రామయ్యమ్మ తనను వేధిస్తున్నారని పిర్యాదులో పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సినిమా గైడ్

తగరపువలస
తాతా : మళ్లీ రావా
చిట్టివలస
సప్తగిరి: ఏంసీఏ
గణేష్: హలో
మధురవాడ
దుర్గాదేవి: ఏంసీఏ

సమస్యలు పరిష్కరించాలని వినతి

ఆనందపురం జనవరి 5: మండలంలో క్రైస్తవులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మంత్రి గంటా శ్రీనివాసరావుకు మండల మైనార్టీ కో-ఆప్షన్ సభ్యుడు జంగం జోషి వినతి పత్రం అందజేశారు.మండలంలో ప్రధానంగా క్రైస్తవుల శ్మశాన వాటిక సమస్య ఉందన్నారు.ఈ విషయంపై 2014 జనరల్ బాడీ మీటింగ్‌లో తీర్మానం చేసి కలెక్టర్ దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అయినా ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన మంత్రి గంటా శ్రీనివాసరావు త్వరలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

డీసీఐ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజాబ్యాలెట్

సింహాచలం,జనవరి 5 : లభాల బాటలో ఉన్న కేంద్ర ప్రభుత్వ సంస్థ డ్రెడ్జింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాను ప్రభుత్వ ప్రైవేటీకరించటాన్ని వ్యతిరేకిస్తూ అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ల పిలుపు మేరకు మహావిశాఖ 72వ వార్డు సిటు ఆధ్వర్యంలో శుక్రవారం వార్డు కార్యాలయం వద్ద ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. ఈ సందర్భంగా లాభాల్లో నడిచే డిసిఐని ప్రైవేటీకరించటం వలన కలిగే నష్టాలను కార్మిక నేతలు సమగ్రంగా వివరించారు. విశాఖ వాసులకు తీవ్ర నష్టాన్ని కలిగించే డీసీఐ ప్రైవేటీకరణను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలంటూ పిలుపునిచ్చారు. సాయంత్రం సింహాచల ప్రధాన కూడలిలో ప్రజాబ్యాలెట్‌ను కార్మిక నేతలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీఐ ఉద్యోగి వంశీ, గోపాలపట్నం డివిజన్ సిటు నేత సత్యనారాయణ, 72వ వార్డు సిటు అధ్యక్షులు ముద్దాడ వరప్రసాద్, హరి, భానుచందర్, ఎంవిఎస్ నారాయణ పాల్గొన్నారు.



ఓటింగ్‌లో పాల్గొన్న కార్మికులు

సంక్షిప్తం

నాయీ బ్రాహ్మణులకు కళాభవనం

తగరపువలస, జనవరి 5: తగరపువలసలో నాయీ బ్రాహ్మణుల కోసం కళాభవనాన్ని నిర్మించడానికి మంత్రి గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. తగరపువలస సమీపంలో రాయిపాలెంలో గురువారం జరిగిన జన్మభూమి కార్యక్రమానికి విచ్చేసిన మంత్రిని సంఘం అధ్యక్ష కార్యదర్శులు చిప్పాడ శంకరరావు, అలుగోలు శ్రీనివాసరావు తమ సంఘ ప్రతినిధులతో కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఈ ప్రాంతంలో 500 కుటుంబాలు ఉన్నాయని కులవృత్తితో పాటు నాదస్వరం వంటి సంగీత కార్యక్రమాలలో వీరు ఉన్నారని వీరి కోసం కళాభవనాన్ని మంజూరు చేయాలని కోరామన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించారని భవనం మంజూరు చేసేందుకు హామీ ఇచ్చారని సంఘ ప్రతినిధులు తెలిపారు.

శరీర ధారుధ్యానికే డ్రిల్



డ్రిల్‌లో పాల్గొన్న సెక్యూరిటీ సిబ్బంది

సింహాచలం, జనవరి5: ఆర్టీసీలో పనిచేసే రక్షణ విభాగ కార్మికుల శరీర దారుఢ్యానికే ప్రత్యేక డ్రిల్ నిర్వహిస్తామని ఛీప్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో శుక్రవారం సెక్యూరిటీ మెన్ డ్రిల్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. 16మంది సెక్యూరిటీ మెన్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరించిన నాయకులు

మధురవాడ, జనవరి 5: జీవీఎంసీ 5వ వార్డు పరిధిలోని శ్రీలక్ష్మీనగర్‌లో శ్రీవిఘ్నేశ్వరలక్ష్మీ ఎస్సీసెల్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం పలువురు టీడీపీ నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వార్డు టీడీపీ అధ్యక్షుడు పిళ్లా నరసింగరావు,నగర బీసీసెల్ అధ్యక్షుడు పోతిన వెంకటరావు తదితరులు మాట్లాడుతూ టీడీపీ నాయకులు పిళ్లా వెంకటరావు,నాగోతి శివాజీ,కలివేల్పు సూరిబాబు, నమ్మి శ్రీను,సంఘం అధ్యక్ష,కార్యదర్శిలు సునీత,తులసి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పూజలు

కొమ్మాది, జనవరి 5: చంద్రంపాలెం జాతరగుట్టపై దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో పీఠం వద్ద అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. గురుస్వామి పోతిన పరశురాం ఆధ్వర్యంలో పిళ్లా సూరిబాబు ఘనంగా పూజలు నిర్వహించారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ఆనందపురం, జనవరి 05: మండలంలో బోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు ఎంపీటీసీ సభ్యుడు బోని అప్పలనాయుడు సొంత నిధులతో సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టడీమెటీరియల్ ఉపయోగించుకుని శతశాతం మార్కులు సాధించాలన్నారు. 10/10 మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా రూ.20 వేలు నగదు బహుమతిని అందిస్తామని ప్రకటించారు. హెచ్‌ఎం అప్పలరాజు మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సహకారాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

» 'జన్మభూమి-మా ఊరు'లో
మంత్రి గంటా శ్రీనివాసరావు

ఆనందపురం జనవరి 5: అభివద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని గొట్టిపల్లి, శొంఠ్యాం, రామవరం పంచాయితీల్లో జన్మభూమి మాఊరు గ్రామసభలను నిర్వహించారు. గొట్టిపల్లి పంచాయతీలో ఎంపీడీఓ బి.అరుణశ్రీ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో మంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తున్న ఘనత టీడీపీకే చెందుతుందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, పక్కా గృహాలను అందిస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ బీమా పథకంలో ప్రతీ ఒక్కరూ సభ్యులుగా చేరితే విపత్కర పరిస్థితుల్లో ఆసరాగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పాఠశాలకు ప్రహరీ అదనపు తరగతి గదులు కావాలని, గొట్టిపల్లిలో వెటర్నరీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన మంత్రి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎండోమెంట్ కమిషనర్ అనురాధ, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, భీమిలి మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ కోరాడ నాగభూషణరావు, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బి.మణిశంకర్‌నాయుడు, మాజీ మండలాధ్యక్షుడు కోరాడ రాజబాబు, ఎంపీపీ చెన్నా వరలక్ష్మి, వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, గంటా ప్రతినిధి చిక్కాల విజయ్‌బాబు, నాయకులు బమ్మిడి ఉమ, కాకర వెంకటరమణ, బి.ఆర్.బి.నాయుడు, సర్పంచ్ కోరాడ నాయుడుబాబు, ఎంపీటీసీ సభ్యుడు గంటా అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కు ఐదు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోంది..

మండలంలోని రామవరంలో తహశీల్దార్ ఈశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.సీతారామరాజు, శొంఠ్యాం సహకార సంఘం అధ్యక్షుడు కె.వరహాలురాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు రామవరం పంచాయతీలో సెల్ సిగ్నల్స్, ఇంటర్‌నెట్ సిగ్నల్స్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నామని, రేషన్ కావాలంటే సుమారు ఐదు కిలో మీటర్ల దూరం వెళ్లి వేలిముద్రలు వేయాల్సిన పరిస్థితి నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని కోరారు. సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నాయకులు అగరపు గంగరాజు, దేముడుబాబు తదితరులు పాల్గొన్నారు. శొంఠ్యాంలో పంచాయితీ విస్తరణాధికారి రమణయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.

సంక్షేమ ఫలాలు పొందండి..

భీమునిపట్నం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగపర్చుకుని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని భీమిలి మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్, తెలుగు మహిళా నాయకురాలు గాడు చిన్నికుమారి లక్ష్మి కోరారు. శుక్రవారం జీవీఎంసీ 17, 18 వార్డుల్లో జన్మభూమి మావూరు కార్యక్రమాలు నిర్వహించారు. భీమిలి జోన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు మాట్లాడుతూ అర్హత ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడానికి జన్మభూమి వారధిగా ఉంటుందన్నారు. చంద్రన్న కానుకలు అందజేశారు. పి.కుమారి, టి.రాజేశ్వరి, సిహెచ్.సరోజిని తదితరులు మాట్లాడుతూ రేషన్ సరకులు సక్రమంగా పంపిణీ చేయడం లేదని, డిపోల్లో రెండు తూకాలు నిర్వహిస్తున్నారని, 25 కిలోల బియ్యం వద్ద మూడు కిలోలు తక్కువగా వస్తున్నాయని ఆరోపించారు. అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్‌లను జన్మభూమి నోడల్ అధికారి వెంకటరావు అందజేశారు. కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. తొలుత, మున్సిపల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో టీడీపీ జోన్ అధ్యక్షుడు గంటా నూకరాజు, జన్మభూమి కమిటీ సభ్యులు అప్పికొండ అప్పలనాయుడు, కనకల అప్పలనాయుడు, జి.పోలిరాజు, మారోజు సంజీవకుమార్, డింగి సత్యనారాయణ, వీఆర్వో వీర్రాజు, జోన్ యూసీడీ టీపీఓ శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజరు హసీనా తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

కోరాడ జన్మభూమిలో
టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య వాగ్వాదం

పద్మనాభం: మండలంలోని కోరాడలో శుక్రవారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ముందుగా జన్మభూమిపై ముఖ్యమంత్రి సందేశం చదివిన వెంటనే మాజీ సర్పంచ్, వైసీపీ యువ విభాగం అధ్యక్షుడు కె.లక్ష్మణ్ కొంతమంది రైతులు కలిసి ఎంపీడీఓతో మాట్లాడుతూ రుణమాఫీ పత్రాలు అందుకున్న రైతులకు నేటికీ బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమకాలేదన్నారు. కాలనీ ఇళ్లు, పింఛన్లు అర్హులకు ఇవ్వడం లేదని పార్టీ పరంగా చూస్తున్నారని ఆరోపించారు. దీనిపై టీడీపీ నాయకులు గెద్ద ప్రసాద్, జి.ఎర్నాయుడులు కలుగజేసుకుని అర్హులందరికీ పథకాలు అందుతున్నాయని చెప్పారు. దీనిపై ఇరువర్గాలకు మాటా, మాటా పెరిగి వాగ్వాదం చోటుచేసుకోవడంతో టీడీపీ అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్ గొడవను సద్దుమణిగేలా చేశారు. అనంతరంసభలో ఎంపీపీ కె.పద్మ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకొన్న అర్హులందరికీ పథకాలను అందిస్తున్నాయన్నారు. రుణమాపీ నగదు కూడా త్వరలోనే జమ అౌతాయన్నారు. గ్రామాభివృద్ధికి సహకరించిన ప్రజాప్రతినిధులు అధికారులను సన్మానించారు. చిన్నాపురంలో జరిగిన సభలో ముగ్గుల పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతులు పంపిణీ చేశారు. పద్మనాభంలో పలువురికి రేషను కార్డులు, చంద్రన్న ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. తహసీల్దారు కె.రమాదేవి, ఏఈ ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు కె.లీలావతి, కె.బంగారునాయుడు, మాజీ సర్పంచ్ ఈగల శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.


చంద్రన్న కానుకలు అందజేస్తున్న నాయకులు


టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య వాగ్వాదం

వార్తలు

పాఠశాలలో బోధనోపకరణాల ప్రదర్శన

ఎండాడ, జనవరి 5: రాష్ట్ర పభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మావూరు కార్యక్రమంలో శుక్రవారం జన్మభూమి జ్ఞానభూమిలో భాగంగా ఎండాడ జిల్లా పరిషత్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు రూపొందించిన బోధనోపకరణాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. హెచ్‌ఎం రమేష్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సూర్యనారాయణ, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, తిరుమలరావు, దేముడు తదితరులు పాల్గొన్నారు.

విద్యావికాసం ర్యాలీ

భీమునిపట్నం, జనవరి 5: భీమిలి ప్రభుత్వ ఎస్‌వీఎల్‌ఎన్‌ఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యావికాసం ర్యాలీ నిర్వహించారు. గొల్లలపాలెం, కృష్ణా కాలనీల్లో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.గ్లోరిదయాకుమారి ప్రతీ ఇంటికి వెళ్లి తమ కళాశాలలో సదుపాయాలు తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీచేసి తమ కళాశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు. భీమిలిలో 18వ వార్డు జన్మభూమి సభలో పాల్గొని ఆమె మాట్లాడుతూ కళాశాలలో సదుపాయాలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. గొల్లలపాలెంలో మానవ హారం నిర్వహించారు. లెక్చరర్లు హరిప్రసాదరావు, శామ్యూల్‌రాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

7న శ్రీనివాస కల్యాణం

మధురవాడ, జనవరి 5: చంద్రంపాలెం ఎన్‌జీఓఎస్ కాలనీలో రాజరాజేశ్వరి దేవి పీఠం ప్రాంగణంలో కాలనీవాసుల సహకారంతో సుదర్శనం సీతారామాచార్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు కాలనీవాసులు తెలిపారు. కార్యక్రమానికి భక్తులంతా తరలి రావాలని కోరారు. కల్యాణానికి వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి రావాలని సూచించారు.

కేజీబీవీని సందర్శించిన డిప్యూటీ కార్యదర్శి


విద్యార్థినులతో మాట్లాడుతున్న స్వప్నప్రియరెడ్డి

భీమునిపట్నం, జనవరి 5 : భీమిలి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని రాష్ట్ర డెప్యూటీ కార్యదర్శి స్వప్నప్రియరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థినులతో ఆమె మాట్లాడారు. పరీక్షల్లో 10 జీపీఏ సాధించడానికి పలు సూచనలు చేశారు. పరీక్షలకు పిల్లలను ఏ విధంగా సిద్ధం చేయాలనే విషయమై విద్యాలయం ప్రత్యేకాధికారి కె.గ్రేస్‌లిల్లీతో, బోధన సిబ్బందికి పలు సలహాలు, సూచనలు తెలిపారు. విద్యాలయం పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. చీఫ్ మానిటరింగ్ ఆఫీసర్ పార్వతీదేవి పాల్గొన్నారు.

శిల్పారామంలో ముగిసిన వస్త్ర ప్రదర్శన

మధురవాడ, జనవరి 5: పర్యాటక కేంద్రం మధురవాడ శిల్పారామంలో గతనెల 22 న ప్రారంభమైన అఖిలభారత చేనేత వస్త్ర ప్రదర్శన శుక్రవారం ముగిసింది. క్రిస్మస్, నూతన సంవత్సరం,సంక్రాంతి పండుగల సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులతో ఈ వస్త్రప్రదర్శన ఏర్పాటు చేశారు .పట్టుచీరలు, ధోవతులు, దుపట్టాలు, డ్రెస్‌మెటీరియల్‌తో పాటు వివిధ రకాల చేనేత చీరలు, పురుషుల దుస్తులు విక్రయించారు. వీటికోసం శిల్పారామంలో 56 స్టాల్సు ఏర్పాటు చేయగా రూ.50 లక్షలకు పైగా వ్యాపారం జరిగింది. శుక్రవారం కొనుగోలుదారులతో స్టాల్సు కిటకిటలాడాయి. ప్రదర్శనకు అనూహ్యమైన స్పందన కనిపించిందని శిల్పారామం పరిపాలనాధికారి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు.


స్టాల్స్ వద్ద రద్దీగా ఉన్న దృశ్యం

'ప్రత్యేక ఉపాధ్యాయులకు డిఎస్సీ నియామకాల్లో సడలింపు ఇవ్వాలి'

పద్మనాభం, జనవరి 5: ప్రత్యేక ఉపాధ్యాయులను డిఎస్సీలో ప్రత్యేక ఉపాధ్యాయులుగా నియామకంలో వెయిటేజీ ఇవ్వాలని రాష్ట్రమంత్రి గంటా శ్రీనివాసరావుకు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ వ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడులకు శుక్రవారం వినతి పత్రం ఇచ్చినట్లు ప్రత్యేకఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హెచ్.రాజ్‌కుమార్ చెప్పారు. త్వరలో నిర్వహించే డిఎస్సీలో ప్రత్యేక స్కూల్ అసిస్టెంటు పోస్టులు 860 పోస్టులు ఉన్నాయన్నారు. ప్రత్యేక అవసరాల విద్యార్థులకు బోధన చేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులకు నియామకాల్లో 50శాతం వెయిటేజీతో పాటు టెట్ నుంచి మినహాయింపు, వయోపరిమితి సడలింపులను ఇచ్చి నియామకాలు చేపట్టాలని మంత్రికి వివరించారు. 2012-13, 2013-14లలో కేంద్రం ఇస్తామన్న 2350 పోస్టులను కూడా భర్తీ చేస్తే ఉపాధ్యాయులందరికీ న్యాయం జరుగుతుందని వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్, కమిషనర్ సంధ్యారాణితో చర్చించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. సంఘ ప్రతినిధులు చంద్రశేఖర్, భవానీ, శ్రీనివాసరావు ఉన్నారు.

బహిరంగ మలవిసర్జనపై అవగాహన

కొమ్మాది, జనవరి 5: స్థానిక రిక్షాకాలనీ గురుకుల సాంఘిక సంక్షేమ కళాశాలలో బహిరంగ మల, మూత్ర విసర్జన వలన కలుగు అనర్థాలపై అవగాహన సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ రూపవతి అధ్యక్షతన నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి.రాంబాబు ఆధ్వర్యంలో విద్యార్థినులతో కొమ్మాదిజంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యావికాసంపై అవగాహన

సాగర్‌నగర్, జనవరి 5: ఆరోవార్డు సాగర్ నగర్ జీవిఎంసి జోనల్ కార్యాలయంలో శుక్రవారం జన్మభూమి-మాఊరు పై అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యావికాసంపై కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధురవాడ జెడ్‌సి పిఎమ్‌సత్యవేణి హాజరై విద్యావికాసం గూర్చి వివరించారు. ఈ సందర్భంగా ఆరోవార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెట్టుపల్లి.గోపి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.పోటీలను జన్మభూమి కమిటీ సభ్యులు బి.దొరబాబు, శతపతి.మంగాదేవి,న్యాయవాది శ్యామ్యూల్ ,ఎల్లయ్యరెడ్డి,బుద్దల.వెంకటేశ్వరరావు, సూరిబాబురెడ్డి తదితర్లు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మృతదేహాలు బంధువులకు అప్పగింత

ఆరిలోవ, జనవరి 5: ఆరిలోవ ముస్తాఫాకానీలో గురవారం ఆత్మహత్యకు పాల్పడిన దేవిరెడ్డి రాజశేరెడ్డి, అతని భార్య సౌమ్య, కుమార్తె జాహ్నవి, కుమారుడు విష్ణుతేజల మృతదేహాలను శుక్రవారం వారి బంధువులకు అప్పగించారు. వారి భౌతికదేహాలను చూసేందుకు రాజష్‌రెడ్డి బంధువులు, ఆమె తల్లిదండ్రులు, సోదరి ఆరిలోవ పోలీసుస్టేషన్‌కు వచ్చారు. అక్కడ నుంచి కేజీహెచ్ మార్చురీకి వెళ్లారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను శుక్రవారం సాయంత్రం బంధువులకు అప్పగించారని ఆరిలోవ పోలీసులు తెలిపారు. కాగా మృతురాలు సౌమ్య ఆర్థిక ఇబ్బందుల కారణంగా చనిపోతున్నట్టు ఆత్మహత్యకు ముందుగానే తన సోదరికి ఫోన్‌లో సమాచారం పెట్టిందని అయితే తాను చూసుకోలేదని ఆమె పోలీసులకు ఆ మెసేజ్‌ను చూపించినట్టు తెలిసింది.

డ్రంకన్‌డ్రైవ్ కేసులో జైలు శిక్ష

భీమునిపట్నం, జనవరి 5: మద్యం తాగి వాహనాన్ని నడిపిన కేసులో ఐదు గురు నిందితులకు శుక్రవారం భీమిలి నాలుగో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు మూడు రోజుల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. నూతన సంవత్సరం సందర్భంగా పద్మనాభం మండలం రేవిడి రోడ్డులో చిట్టిబాబు, నడుమూరి గౌరి, నీలాపు శంకరరావు, ఈశ్వరరావు, ముసలినాయుడు ద్విచక్రవాహనాలపై మద్యం తాగి ప్రయాణిస్తున్నారు. వీరిని పోలీసులు డ్రంకన్ డ్రైవ్ కేసులో అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు

నేటి నుంచి యువతరంగ్

అగనంపూడి, జనవరి 5: దువ్వాడ విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నుంచి రెండు రోజులపాటు యువతరంగ్ 2 కే- 18 నిర్వహించనున్నట్టు సంస్థ ఛైర్మన్ లావు రత్తయ్య తెలిపారు. వేడుకలకు స్టీల్ ప్లాంట్ డైరెక్టర్ వేణుగోపాలరావు, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ సత్యవరప్రసాద్ సినీ హీరో సందీప్‌కిషన్, నటుడు హర్షవర్ధన్ (అమృతంఫేం), డైరెక్టర్ అనీల్ రావిపూడి, ఐఎన్ఎస్ కర్ణ కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ వరుణ్‌సింగ్, పారా అథ్లెటిక్స్ కోచ్ సత్యనారాయణ, రియో పారాలింపిక్స్ మెడల్ విజేత వరుణ్‌భాటీ, సినీ గాయకుడు ధనుంజయ్, గాయని గీతామాధురి పాల్గొనను న్నట్టు యవతరంగ్ కన్వీనర్ డాక్టర్ మధుసూదన్‌రావు తెలిపారు.

ఏబీవీపీ ర్యాలీ ..

బీచ్‌రోడ్డు, జవనరి 5: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 155వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని బీచ్ రోడ్డులోని వైఎంసీఏ నుంచి ఆర్కేబీచ్ కాళీమాత గుడి వద్ద స్వామి వివేకానంద విగ్రహం వరకు 1000మంది విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏమ్మెల్సీ మాధవ్ విచ్చేసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి భారత దేశ గొప్పతనాన్ని తెలియజేసిన యూత్ ఐకాన్ స్వామి వివేకానంద అన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ పులుసు జనార్ధన్, శాసన మండలి సభ్యులు సోమువీరాజు, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు టీఎస్ రాజు, గణేష్, నగరకార్యదర్శి సాయిలోహిత్, సూర్య, ధనుంజయ్, నాగేంద్ర, హరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సహజసిద్ధంగానే ముక్కాంలో సముద్రపు కోత

- కోత నివారణకు టెట్రాపాడ్స్‌తో రక్షణ
- జీఎస్ఐ డీడీజీఎం విద్యాసాగర్

విశాఖపట్నం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): విజయనగరం జిల్లా భోగాపురం మండలంలోని ముక్కాం గ్రామంలో సహజసిద్ధంగానే సముద్ర కోత జరిగిందని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ జీవీవీ విద్యాసాగర్ తెలిపారు. శుక్రవారం విశాఖలోని సంస్థ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముక్కాంలో సముద్రకోతతో మత్స్యకారులు ఆందోళన చెందారని మీడియాలో వచ్చిన కథనాలపై స్పందించామన్నారు. ఈనెల మూడు, నాలుగు తేదీల్లో తనతోపాటు సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ బాలచంద్రుడు, డాక్టర్ అంబిలి, డాక్టర్ కృష్ణప్రసాద్ ముక్కాంను సందర్శించామన్నారు. సుమారు మీటరున్నర నుంచి రెండుమీటర్ల ఎత్తులో అలలు ఎగిసిపడి సముద్రం గ్రామం దిశగా ముందుకురావడంతో రోడ్డు కోతకు గురైందన్నారు. అలల ఉధృతికి 100 నుంచి 150 మీటర్ల పొడవునా కోత ఏర్పడిందన్నారు. గురుత్వాకర్షణ శక్తిలో కలిగే మార్పులకు అనుగుణంగా ఆటు,పోట్లు రావడంతో కోత ఏర్పడిందన్నారు. ముక్కాం తీరంలో కొండలైట్ రాళ్ల



విలేఖరులతో మాట్లాడుతున్న విద్యాసాగర్

వుండడంతో అలలు వక్రీభవనం చెంది గట్టిగా తాకడంతో 100 నుంచి 150 మీటర్ల వరకు కోత ఏర్పడిందని వివరించారు. అంతే తప్ప మానవ తప్పిదం కాదని స్పష్టంచేశారు.

ముక్కాం గ్రామస్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ముక్కాంలో 2004నుంచి కోత ప్రారంభమైందని, ఇన్నేళ్లలో గ్రామం దిశగా అలలు చొచ్చుకురావడం ఇదే తొలిసారని గ్రామస్థులు చెప్పారని విద్యాసాగర్ తెలిపారు. ప్రతి అమావాస్య, పౌర్ణమికి ఆటు,పోట్లు వస్తాయని, అయితే ప్రతిసారీ ఇంతఎత్తున అలలు ఎగిసిపడే అవకాశంలేదన్నారు. కోస్తా నియంత్రణ మండలి నిబంధనల మేరకు తీరం నుంచి 500 మీటర్ల వరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని ఆయన స్పష్టం చేశారు. తీరానికి ఆనుకుని నిర్మాణాలు చేపడితే సహజంగానే కోత ఏర్పడుతుందన్నారు. భవిష్యత్తులో ముక్కాంలో కోత లేకుండా వుండాలంటే బరువు కలి గిన సిమెంట్ టెట్రాపాడ్స్, హెలో క్యూబ్స్ వేస్తే కోతను నివారించవచ్చని అభిప్రాయపడ్డారు.



కోతకు గురైన ముక్కాం తీర ప్రాంతం

లేకపోతే అలలు తాకే ప్రాంతం నుంచి 500 మీటర్ల దూరంగా కొన్ని ఇళ్లు తరలించాలని సూచించారు. తుఫాన్‌లు, సునామీలు, లేదా పోర్టుల కోసం బ్రేక్ వాటర్స్ నిర్మాణంతో సముద్రం కోతకు గురయ్యే అవకాశం వుందని పేర్కొన్నారు. ముక్కాంలో తాము చేపట్టిన అధ్యయనంపై విజయనగరంజిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

ఉప్పాడలో కోత...

కాకినాడ తీరంలో ఉప్పాడ వద్ద కూడా సముద్రం కోతకు గురవుతోందని విద్యాసాగర్ పేర్కొన్నారు. కోస్తా తీరంలో 974 కిలోమీటర్ల పొడవునా పలుచోట్ల తీరం కోతకు గురవుతుంటుందని, కొన్నిచోట్ల ఇసుక డిపాజిట్ అవుతుందన్నారు.

కోస్తా తీరం పొడవునా కోతపై అధ్యయనం చేయడంలేదన్నారు. ఎక్కడైనా అధికారులు కోరితే అధ్యయనం చేస్తామన్నారు. తీరంలో ఖనిజ నిక్షేపాలను కనుగోనడానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని ఒక ప్రశ్నకు బదులు చెప్పారు.

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, జనవరి 5: ప్రయాణికుల సౌకర్యార్థం పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను ప్రవేశపెడుతున్నట్టు వాల్తేరు డివిజన్ డీసీఎం ఎల్.అశోక్‌రావు తెలిపారు.

విశాఖ-కొల్లాం-విశాఖ బై వీక్లీ

08567 నంబరు బై వీక్లీ రైలు ఈనెల పది నుంచి 20వ తేదీ వరకు ప్రతి శని, బుధవారాల్లో రాత్రి 11.00 గంటలకు విశాఖలో బయలుదేరి సోమ, శుక్ర వారాల్లో ఉదయం తెల్లవారుజాము 3.45 గంటలకు కొల్లాం చేరుతుంది. 08568 నంబరు బై వీక్లీ ప్రత్యేక రైలు ఈనెల 12 నుంచి 22వ తేదీ వరకు ప్రతి సోమ, శుక్ర వారాల్లో ఉదయం 5.45 గంటలకు కొల్లాంలో బయలుదేరి మంగళ, శనివారాల్లో మధ్యాహ్నం 12.30 గంటలకు విశాఖ చేరుతుంది.

విశాఖ-హైదరాబాద్-విశాఖ

07148 నంబరు రైలు ఈనెల 10, 12వ తేదీల్లో సాయంత్రం 5.45 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి మర్నాడు ఉదయం 8.15 గంటలకు విశాఖ చేరుతుంది. 07147 నంబరు రైలు 11,13వ తేదీల్లో సాయంత్రం 6.50 గంటలకు విశాఖలో బయలుదేరి మర్నాడు 9.45 గంటలకు హైదరాబాద్ చేరుతుంది.

తిరుపతి-విశాఖ-తిరుపతి ఏసీ స్పెషల్

07487 నంబరు ప్రత్యేక వారాంతపు ఏసీ రైలు ఈనెల ఏడు నుంచి ఫిబ్రవరి 25వ తేదీ వరకు ప్రతి ఆదివారం రాత్రి 10.30 గంటలకు తిరుపతిలో బయలుదేరి మర్నాడు ఉదయం 10.45 గంటలకు విశాఖ చేరుతుంది. 07488 నంబరు రైలు ఈనెల ఎనిమిది నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రతి సోమవారం రాత్రి 7.20 గంటలకు విశాఖలో బయలుదేరి మర్నాడు ఉదయం 7.45 గంటలకు తిరుపతి చేరుతుంది.

విశాఖ-తిరుపతి

07479 నంబరు వారాంతపు రైలు ఫిబ్రవరి ఏడు నుంచి 28 వరకు ప్రతి బుధవారం రాత్రి 7.05 గంటలకు విశాఖలో బయలుదేరి మర్నాడు ఉదయం 9.25 గంటలకు తిరుపతి చేరుతుంది.

కాచీగూడ-విశాఖ

07016 నంబరు వారాంతపు రైలు ఫిబ్రవరి ఆరు నుంచి 27 వరకు ప్రతి మంగళవారం సాయంత్రం 6.45 గంటలకు కాచీగూడలో బయలుదేరి మర్నాడు ఉదయం 7.50 గంటలకు విశాఖ చేరుతుంది.

చెన్నై-సంత్రాగచ్చి-చెన్నై (ప్రత్యేక చార్జీలు)

06058 నంబరు ప్రత్యేక చార్జీల ప్రత్యేక వారంతపు రైలు పది నుంచి మార్చి 28 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 3.15 గంటలకు చెన్నైలో బయలుదేరి మర్నాడు ఉదయం 5.10 గంటలకు విశాఖ చేరుతుంది.

నిమ్స్, ఎయిమ్స్ తరహాలో విమ్స్

- అత్యున్నతస్థాయి వైద్య కేంద్రంగా అభివృద్ధి ప్రణాళిక
- గవర్నింగ్ బాడీ సమావేశంలో పూనం మాలకొండయ్య

విశాఖపట్నం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(విమ్స్) అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలను చేపడుతోంది. రాష్ట్రంలోనే అత్యున్నత వైద్య కేంద్రంగా విమ్స్‌ని తీర్చిదిద్దేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తోంది. విమ్స్‌లో శుక్రవారం జరిగిన గవర్నింగ్ బాడీ సమావేశంలో వైద్య, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాలకొండయ్య కీలక వ్యాఖ్యలు చేయడంతోపాటు అధికారులకు ఆ దిశగా ఆదేశాలు చేసినట్టు తెలిసింది. దేశంలోనే ఉన్నత వైద్య సంస్థలైన నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్), ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) తరహాలో విమ్స్‌ను అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. అత్యంత నాణ్యమైన, అత్యాధునిక శస్త్ర చికిత్సలకు రాష్ట్రం నుంచి హైదరాబాద్, చెన్నై వంటి ప్రాంతాలకు తరలివెళుతున్న నేపథ్యంలో విమ్స్‌లోనే ఆ స్థాయి వైద్యమందించే సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించినట్టు తెలిసింది.

అందుకు అవసరమైన వైద్యులను బయటి నుంచి తీసుకోవాలని కూడా సూచించారు. ప్రధానంగా హార్ట్, లివర్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్స్‌తోపాటు అత్యాధునిక శస్త్ర చికిత్సలను నిర్వహించే స్థాయికి విమ్స్‌ను తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు.

విమ్స్ ప్రాంగణంలోనే..

విమ్స్‌కు వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులకు సూచించారు.

ముఖ్యంగా బ్లడ్ బ్యాంక్, అన్ని రకాల మందులు ఆసుపత్రి ప్రాంగణంలోనే అందించాలని సూచించారు. సమావేశంలో మెడ్‌టెక్ సీఈవో జితేంద్రశర్మ, ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ సీవీ రావు, డీఎంఈ ఎన్.సుబ్బారావు, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ సత్యవరప్రసాద్ పాల్గొన్నారు.

ఎంత పెద్ద పామో!

భారీ నల్లతాచు, నాగజెర్రిలను హతమార్చిన గిరిజనులు

విద్యార్థులకు తప్పిన ప్రమాదం



గిరిజనులు హతమార్చిన పాములు

చింతపాక (దేవరాపల్లి), జనవరి 5: విశాఖ జిల్లా అనంతగిరి మండలం చింతపాక గ్రామంలో గిరిజన యువకులు శుక్రవారం భారీ నల్లతాచు, నాగజెర్రిలను హతమార్చారు. దేవరాపల్లి సమీపంలో గల పినకోట పంచాయతీ చింతపాక ఎయిడెడ్ పాఠశాల వద్ద నల్లతాచు, నాగజెర్రిలను యువకులు గుర్తించారు. పదకొండు అడుగుల పొడవు గల నల్లతాచును, ఏడడుగులు వున్న నాగజెర్రిని హతమార్చారు. పాఠశాల సమీపంలో వున్న అంత పెద్ద పాముల వద్దకు పిల్లలు వెళ్లకపోవడంతో ప్రమాదం తప్పింది. ఉపాధ్యాయుడు వుండడం వల్ల పిల్లలు అటువైపు వెళ్లలేదని లేకుంటే అక్కడే ఆడుకుంటారని విద్యార్థుల తల్లిదండ్రులు విలేఖరులకు తెలిపారు.



జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభిస్తున్న ఆర్ఐఎన్ఎల్ సీఎండీ మధుసూదన్, పక్కన ఇతర అతిథులు



సీఎస్ఐ సావనీర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

ఇంపాక్ట్ సదస్సుతో ఐటీ హబ్‌గా విశాఖ

» ప్రారంభోత్సవ సభలో ఆర్ఐఎన్ఎల్ సీఎండీ పి.మధుసూదన్

విశాఖపట్నం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : సమాచార, సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులపై కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సీఎస్ఐ) విశాఖలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు (ఇంపాక్ట్-2018) చర్చలు, వాటి ఫలితాలతో విశాఖపట్నం ఐటీ హబ్‌గా మారుతుందని విశాఖ ఉక్కు కర్మాగారం సీఎండీ పి.మధుసూదన్ పేర్కొన్నారు. సీఎస్ఐ, ఆర్ఐఎన్ఎల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సదస్సును సీఎండీ మధుసూదన్ గేట్‌వే హోటల్‌లో శుక్రవారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, ప్రిడిక్టివ్ అనాలసిస్ వంటి ఐటీలో కొత్తగా వచ్చిన అంశాలని వివరించారు. వీటన్నింటిపై అవగాహన పెంచుకొని, అమలు చేసినపుడు ఏ సంస్థ అయినా మనుగడ సాధించగలుగుతుందన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన 250 మంది నిపుణులు ఈ సదస్సులో చర్చించే అంశాలు విశాఖపట్నం కేంద్రంగా ఐటీ అభివృద్ధి చెందడానికి ఉపకరిస్తాయన్నారు. ఈ సదస్సుపై సీఎస్ఐ రూపొందించిన సావనీర్‌ను ఆవిష్కరించారు.

మార్పు అందుకోవాలి

- జి.రామ్మూర్తి, మేనేజింగ్ వైస్ ప్రెసిడెంట్, గాట్నర్ ఇండియా



ఐటీ రంగంలో మార్పులు చాలా వేగంగా చోటు చేసుకుంటున్నాయి. ఒక దానిపై అవగాహన పెంచుకునే సరికి మరొకటి వస్తోంది. కొత్తగా వస్తున్న టెక్నాలజీని అమలు చేయని కంపెనీలకు గాని, వ్యాపార సంస్థలకు గానీ మనుగడ లేదు. రీటెయిల్ వ్యాపారులు సైతం ఐటీ వినియోగానికి ఆసక్తి చూపుతున్నారు. వ్యక్తిగత వినియోగమూ పెరిగిపోయింది. ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయి. ప్రపంచానికి ఐటీలో నిపుణులను భారతదేశమే అందిస్తోంది. అంతా మనవైపే చూస్తున్నారు. ఆ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి. అవగాహన పెంచుకోవాలి.

సైబోర్గ్‌లు రాబోతున్నాయి

- బీకే మూర్తి, సీనియర్ డైరెక్టర్, ఆర్ అండ్ డీ, కేంద్ర ఐటీ శాఖ



పదేళ్ల క్రితం ఐటీలో ఏదో ఒక రంగంలో నైపుణ్యం ఉంటే కంపెనీ ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేసేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. ఒక్క రంగంతో సరిపోదు. అనేక అంశాలపై నైపుణ్యం కలిగిన సిబ్బంది ఉంటే తప్ప ఇపుడు మనుగడ అసాధ్యం. కొన్నాళ్లకు సీ, సీ+, జావా వంటివి సాధారణ విషయాలుగా మారిపోతాయి. ఐటీ రంగంలో ఉద్యోగులు, కంపెనీలు ఐఓటీ, మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ తదితరాలపై నైపుణ్యం సాధించుకోవలసి ఉంది. ప్రపంచంలో భారతదేశమే ఐటీలో కీలక పాత్ర పోషిస్తున్నది. రీ ఇంజనీరింగ్, రీ గ్రూపింగ్ చేసుకునేవారే ముందుంటారు. రోబోలకు పోటీగా 'సైబోర్గ్'లు రాబోతున్నాయి. ఇవి రోబోల కంటే తెలివిగా పనిచేస్తాయి. మనుషుల శరీరంలో ఎలక్ట్రానిక్ పరికరాలు ఏర్పాటు చేసి, కీలకమైన పనులు చేయించుకునే రోజులు చాలా దగ్గర్లోనే ఉన్నాయి. ఈ టెక్నాలజీ దివ్యాంగులకు బాగా ఉపకరిస్తుంది. కంటి కనుపాపలతో కంప్యూటర్ కర్సర్‌ను కదిలించే టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నారు.

ఐదు అంశాలపై మేధోమదనం

- నాగరాజన్, వైస్ చైర్మన్, సీఎస్ఐ, వైజాగ్



విశాఖలో రెండు రోజులు నిర్వహిస్తున్న జాతీయ సదస్సులో ప్రధానంగా ఐదు అంశాలపై సాంకేతిక చర్చలు జరుగుతాయి. ఐఓటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, మెషిన్ లెర్నింగ్‌లపై పరిశోధకులు, నిపుణులు చర్చిస్తారు. నివేదికలు సమర్పిస్తారు. ఆయా రంగాల్లో పనిచేస్తున్న వాకికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి.

ఆలోచనలకు అందని మార్పులు

- రాయ్ చౌదరి, చైర్మన్, వైజాగ్ సీఎస్ఐ చాప్టర్



సమాచార సాంకేతిక రంగంలో ఆలోచనలకు కూడా అందని మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాటిని ఎప్పటికపుడు అందిపుచ్చుకుంటే తప్ప మార్కెట్‌లో పోటీని ఎదుర్కొనే పరిస్థితి లేదు. ఐఓటీ, మెషిన్ లెర్నింగ్ చాలా కీలకమైనవి. 2025 నాటికి ఐఓటీ ద్వారా 25 ట్రిలియన్ డాలర్ల వ్యాపారం జరుగుతుందని అంచనా. ఐఓటీ కేవలం ఐటీకే కాకుండా టెలికాం, పవర్, రవాణా వంటి ఇతర రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. ఎలక్ట్రానిక్ పరికరాల కంపెనీలకు భవిష్యత్తులో డిమాండ్ ఉంటుంది.

రోడ్డెక్కి వేషాలేస్తే భయపడను

» మత్స్యకార పెద్దలపై సీఎం ఆగ్రహం

ఆశీల్‌మెట్ట : 'ఏం వేషాలేస్తున్నారా.... రోడ్డెక్కితే భయపడతానని అనుకున్నారా...! మీకు చెప్పాను కదా.. అంతవరకూ ఆగలే రా!! ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేసే వారి తోలుతీస్తా.. ఖబడ్దార్..' అంటూ ముఖ్యమంత్రి నా చంద్రబాబునాయుడు మత్స్యకారులపై విరుచుకుపడ్డారు. జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న పలువురు మత్స్యకారులు శుక్రవారం మంత్రి గంటా శ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్‌కుమార్ వెంట వెళ్లి పోర్టు గెస్టుహౌస్‌లో ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 'మీ ఎమ్మెల్యేకు గట్టిగా చెప్పాను.. మీరు రోడ్డు ఎక్కితే నేను అసలు పట్టించుకోను' అన్నారు. మీ నిరసనలు ఆపండి, ఎప్పుడు ఎవరికి ఏం చేయాలో నాకు తెలుసు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ ఉన్న వారు ఏం మాట్లాడాలో తెలియక మిన్నకుండిపోయారు. సీఎంకు కలిసేందుకు వెళ్లిన వారిలో కంటుముచ్చ తాతారావు, మూగి శ్రీరామమూర్తి, టి.శంకర్, తెప్పల శాంతరావు, పీసీ అప్పారావు, నళ్ళ మురళీ, పైడిపిల్లి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన నిర్వహిస్తున్న మత్స్యకారులు

అనంతరం మత్స్యకార నేతలు జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ పులుసు జనార్ధనరావు మాట్లాడుతూ తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. అక్కడ వారు మత్స్యకారులకు ప్రభుత్వం తక్షణమే ఎస్టీ జాబితాలోకి చేర్చాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఖాదీ రాష్ట్ర చైర్మన్ చంద్రమౌళి వారికి సంఘీభావం తెలిపారు.ఆందోళన చేస్తున్న మత్స్యకారులను మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్, పేడాడ రమణికుమారి, భాస్కరరావు, మూగి శ్రీరామమూర్తి, మూగి సూర్యనారాయణ, మాజీ కార్పొరేటర్ పేర్ల విజయచంద్ర తదితరులు పరామర్శించారు.

ఏయూ ఉన్నతాధికారికి సీఎం మందలింపు

విశాఖపట్నం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : ఏయూ ఉన్నతాధికారికి ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు మందలించారు. శుక్రవారం ఉదయం పోర్టు గెస్ట్‌హౌస్‌లో వున్న చంద్రబాబు నుంచి సదరు అధికారికి కబురు అందగా, ఆయన కలిశారు. వర్సిటీలో పాలన, అభివృదిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం పద్ధతి మార్చుకోకుంటే బాధ్యతల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు.

సంక్షిప్తం

14 నుంచి సింహగిరిపై సంక్రాంతి వేడుకలు

» ఈవో రామచంద్రమోహన్

సింహాచలం, జనవరి 5 : ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 14న భోగి పండుగ రోజున సింహాచల దేవస్థానం ఆధ్వర్యంలో సింహగిరిపై సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించనున్నట్టు దేవస్థానం ఈవో కె.రామచంద్రమోహన్ తెలిపారు. దేవాలయ కల్యాణ మండపంలో శుక్రవారం ఆలయ వివిధ విభాగాల అధికారులతో ఆయన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ వాతావరణం సింహగిరిపై ప్రతిబింబించే విధంగా ఆహ్లాదకరంగా సంక్రాంతి సంబరాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సంక్రాంతి రోజున ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ నెల 16న కనుము పండుగను పురస్కరించుకుని నృసింహ వనంలో ఉదయం 8 గంటల నుంచి గోపూజ నిర్వహిస్తామన్నారు. అదేరోజు సాయింత్రం కొండదిగువ స్వామివారి పూదోటలో గజేంద్ర మోక్షోత్సవం, రాత్రి గజవాహనంపై గ్రామ తిరువీధి ఉంటాయన్నారు. ఈనెల 17వ తేదీ పుష్యబహుళ అమావాస్య సందర్భంగా కొండదిగువ స్వామివారి వరాహ పుష్కరిణిలో 'తెప్పోత్సవం' నిర్వహిస్తామన్నారు.


సిటీ డైరీ

city dary

- పౌరగ్రంథాలయంలో సాయంత్రం 6.15 గంటలకు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో న్యూటన్ హిందీ చిత్ర ప్రదర్శన
- సహస్ర హోటల్‌లో సాయంత్రం 4.45 గంటలకు నాన్ రెసిడెంట్ ఇండియన్ పేరెంట్స్ అసోసియేషన్ సమావేశం
- ద్వారకానగర్‌లో గల వి హోటల్‌లో ఉదయం 11.30 గంటలకు వాసవీ క్లబ్ వనితా కేసీజీఎఫ్ ఫెమినా కార్యక్రమం
- పౌర గ్రంథాలయంలో ఉదయం 9.30 గంటలకు మిద్దెతోటల పెంపకంపై పుస్తకావిష్కరణ
- రామ్‌నగర్‌లో గల శ్రీరాఘవేంద్ర స్వామి మఠంలో సాయంత్రం 5.30 గంటలకు అన్నమాచార్య సంకీర్తన
- సీ హార్స్ కూడలిలో ఉదయం 11 గంటలకు డీసీఐ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సభ
- సీఐటీయూ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సేవ్ పబ్లిక్ పుస్తకావిష్కరణ

- శరవేగంగా వర్సిటీ సొంత భవనాల నిర్మాణం
- ఇంటర్నల్ రోడ్లకు తుది మెరుగులు
- తుది దశలో ఉన్న పనులు
- ప్రస్తుతం సింధియాలోని తాత్కాలిక భవనాల్లో తరగతులు
- ఈ విద్యా సంవత్సరంలో నూతన భవనాల్లో నిర్వహణకు యోచన

వడివడిగా మారిటైం అడుగులు


ఇండియన్ మారిటైం వర్సిటీ ప్రధాన ద్వారం


ఐఎమ్‌యూ హాస్టల్ భవనం

ఇండియన్ మారిటైం యూనివర్సిటీ (ఐఎంయూ)... నవ్యాంధ్రకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ఈ వర్సిటీ ఏర్పాటు పనులు చురుకుగా సాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వంద శాతం సద్వినియోగం చేసుకుని మెరైన్ రంగంలో యువత ఉద్యోగావకాశాలు మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోంది. దాదాపు 109 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటవుతున్న యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు తుదిదశలో ఉండడంతో ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభించాలన్న ఆలోచనలో అధికారులు ఉన్నారు.

సబ్బవరం : సబ్బవరం మండలం వంగలి గ్రామం ప్రతి ష్టాత్మక విశ్వవిద్యాలయానికి కేంద్రం కాబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న 'ఇండియన్ మారిటైం యూనివర్సిటీ (ఐఎంయూ) త్వరలో ఇక్కడ ఏర్పాటుకానున్నది. ప్రస్తుతం తాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్న తరగతులను ఈ విద్యా సంవత్సరం నుంచి నూతన భవనాల్లో ప్రారంభించే యోచనలో అధికారులు ఉన్నారు. అధికారుల ఆలోచనలకు అనుగుణంగా నిర్మాణ పనులు వడివడిగా జరుగుతున్నాయి. ఇప్పటికే చాలా భవనాల నిర్మాణం పూర్తికాగా, ప్రస్తుతం ఫినిషింగ్ వర్క్ జరుగుతోంది. అంతర్గత రోడ్ల నిర్మాణం జోరుగా సాగుతోంది. వాస్తవానికి ఐఎంయూ నగరంలో ఇప్పటికే ఏర్పాటుకాగా గాజువాక సమీపంలోని సింధియా వద్ద ప్రస్తుతం తాత్కాలిక తరగతులు నిర్వహిస్తున్నారు. 240 మంది విద్యార్థులు ప్రవేశం పొందగా తాత్కాలిక భవనాల్లో వర్సిటీని కొనసాగిస్తున్నారు. గతంలో న్యాయవిశ్వవిద్యాలయం కూడా చాలా ఏళ్లపాటు ఎంవీపీ కాలనీలోని తాత్కాలిక భవనాల్లో కొనసాగగా ఈ ప్రాంతంలోనే శాశ్వత భవనాలు నిర్మించి వర్సిటీని తరలించారు. అలాగే, మారిటైం వర్సిటీకి కూడా రాష్ట్ర ప్రభుత్వం వంగలి గ్రామంలో 109 ఎకరాలు కేటాయించింది. ఇప్పటికే చాలా భూమి అప్పగించగా, మరో 4.5 ఎకరాలు మాత్రమే అప్పగించాల్సి ఉంది. రాష్ట్రం విడిపోయిన తర్వాత నవ్యాంధ్రలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని విద్యా సంస్థలేవీ లేని విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకువెళ్లింది. దీంతో కేంద్ర మానవ వనరుల శాఖ ఏపీలో మారిటైం యూనివర్సిటీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భవన నిర్మాణాల కోసం కేంద్ర ప్రభుత్వం రూ.66 కోట్లు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించాక ముందస్తుగా రూ.5 కోట్లు విడుదల చేయడంతో ప్రహరీ నిర్మాణాన్ని పూర్తి చేశారు. అనంతరం ప్రధాన భవనాల నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం ప్రధాన ద్వారంతోపాటు పరిపాలనా భవనం (అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్), విద్యార్థుల హాస్టల్ భవనం, మెస్ (క్యాంటిన్), విద్యుత్ సబ్‌స్టేషన్, వర్క్‌షాప్ నిర్మాణాలు దాదాపు పూర్తయ్యాయి. ఫ్లోరింగ్, వుడ్ వర్క్, ఇంటర్నెల్ రోడ్ల నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి.




మెస్ బ్లాక్


వర్క్ షాప్ షెడ్

వర్సిటీ వల్ల ప్రయోజనాలు

- 1991లో నేషనల్ షిప్ డిజైనింగ్, రీసెర్చి సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేశారు. 2008లో దీన్ని షిప్పింగ్ శాఖలో విలీనం చేసి 'మారిటైం వర్సిటీ' ఏర్పాటు చేశారు.
- దేశవ్యాప్తంగా ఐదు మారిటైం యూనివర్సిటీలు ఉన్నాయి. చెన్నై, ముంబయి, కొచ్చిన్, కోల్‌కతా వర్సిటీలు నాలుగు కాగా, విశాఖలోది ఐదవది. ఈ వర్సిటీలన్నీ చెన్నై కేంద్రంగా పనిచేస్తాయి.
- ఇక్కడ చదువుకునే విద్యార్థులకు మెరైన్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని అధికారులు చెబుతున్నారు.
- ఐఎంయూలో చేరేందుకు జాతీయ స్థాయిలో ఏటా ఏప్రిల్‌లో ప్రత్యేకంగా నిర్వహించే ఐఎంయూ-ఈ సెట్ పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఏటా వర్సిటీలో 120 మందికి ప్రవేశం కల్పిస్తారు.
- వర్సిటీలో గ్రాడ్యుయేట్ (బీటెక్), అండర్ గ్రాడ్యుయేట్ (ఎంటెక్) కోర్సులు అందుబాటులో ఉన్నాయి. బీటెక్‌లో నేషనల్ ఆర్కిటెక్చర్, ఎంటెక్‌లో ఓషన్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తారు. సొంత భవనాల్లోకి చేరిన తరువాత కొత్త కోర్సులు అందుబాటులోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు.


ఐఎమ్‌యూ పరిపాలన భవనం ముందు బాగం, వెనుక బాగం

స్ఫూర్తి నింపే షిప్‌యార్డ్ గేయం

- విశాఖ సంస్థల్లో ఇదో ప్రత్యేకం
- ప్రతి సోమవారం కార్మికులు ఆలపించాకే లోపలికి అనుమతి
- సంస్థ ప్రగతి భాగస్వాముల్లో చైతన్యం రగిల్చే ప్రయత్నం

బ్రిటీష్ కాలం నుంచి నౌకావాణిజ్యానికి పేరొందిన వైజాగ్‌పట్నం (విశాఖ పూర్వ నామం) ఇక్కడ షిప్‌యార్డు ఏర్పాటు తర్వాత అంతర్జాతీయ గుర్తింపు సొంతం చేసుకుంది. నవ్యాంధ్ర ఆర్థిక రాజధానిగా విశాఖ గుర్తింపు పొందేందుకు షిప్‌యార్డు వంటి ఎన్నో సంస్థలో దోహదపడుతున్నాయి. అటువంటి ప్రతిష్టాత్మక సంస్థ ప్రగతి, ఉద్యోగుల్లో చైతన్యం నింపేందుకు సొంత గేయాన్ని రూపొందించుకుంది. సంస్థ నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శరత్‌బాబు ఈ గేయం రూపకల్పనకు అంకురార్పణ చేశారు.



మల్కాపురం : విశాఖ తీరంలో 1941, జూన్ 21న షిప్‌యార్డు నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. ఒకప్పుడు మత్స్యసంపద వేట, వేరే ప్రాంతాలకు ఎగుమతికే పరిమితమైన విశాఖ షిప్‌యార్డు ఏర్పాటు తర్వాత సొంత అస్థిత్వాన్ని ఏర్పర్చుకునే దిశగా అడుగులు వేసింది. దేశంలోని ప్రతిష్టాత్మక సంస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందిన షిప్‌యార్డు కార్మికుల్లో స్ఫూర్తి రగిల్చేందుకు ప్రత్యేక గేయాన్ని రూపొందించారు. షిప్‌యార్డు చైర్మన్ శరత్‌బాబు చొరవతో గేయం రూపకల్పన జరిగింది. ఉద్యోగులే రాసుకుని, బాణీలు సమకూర్చుకోవడం దీని ప్రత్యేకత. ఇప్పుడీ గేయం కార్మికుల్లో స్ఫూర్తి నింపుతోంది. ప్రతీ సోమవారం కార్మికులు సంస్థలోకి ప్రవేశించే ముందు ఈ గేయాన్ని వారితో పాడించి అనంతరం లోపలికి అనుమతిస్తారు. షిప్‌యార్డుకు ప్రముఖులెవరు వచ్చినా, విలేకర్ల సమావేశం నిర్వహించినా తొలుత ఈ గేయం వినాల్సిందే. నగరంలోని ఏ సంస్థకు లేని ప్రత్యేకత ఈ గేయం ద్వారా షిప్‌యార్డు దక్కించుకుంది. ఈ గేయాన్ని షిప్‌యార్డులో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న ఎస్.రామకృష్ణ రచించగా, మరో సూపర్‌వైజర్ బి.అప్పారావు స్వరపర్చిన సంగీత బాణీల్లో సీనియర్ మాస్టర్ ట్రేడ్స్‌మన్ పి.పాపారావు పాడారు.




షిప్‌యార్డు నాటి కార్మికుల నమూనా విగ్రహాలు (ఇన్‌సెట్) గేయాన్ని ఆలపించిన కార్మికులు

కార్మికుల్లో స్ఫూర్తి రగిల్చేందుకు...



కార్మికుల్లో చైతన్యం రగిలించేందుకు ప్రత్యేకంగా ఈ పాట రాయించాను. ప్రతి పరిశ్రమకు ప్రత్యేక గేయం ఉండాలి. ఘన చరిత్ర కలిగిన షిప్‌యార్డుకి ఇది తప్పనిసరి. ఈ పాట వింటే ఎంతో స్ఫూర్తి కలుగుతుంది. క్రమం తప్పకుండా ఈ పాట వింటూ ఉంటాను.

- ఎల్.శరత్‌బాబు, షిప్‌యార్డు సీఎండీ

చాలా సంతోషంగా ఉంది



ప్రతిష్ఠాత్మక సంస్థలో పనిచేయడమేకాక, ఆ సంస్థ గేయం రాసినందుకు ఎంతో సంతోషంగా ఉంది. షిప్‌యార్డు చరిత్రతోపాటు షిప్‌యార్డును భావితరాలకు అందించాలన్న లక్ష్యంతో ఈ పాటను రాయాలనుకున్నాను. అలాగే వచ్చింది. ఇది నాకు తీపి గుర్తులాంటిది.

- ఎస్.రామకృష్ణ, పాట రచయిత

షిప్‌యార్డు గేయం ఇదీ

దేశంలో మొదటి నౌక నిర్మాణపు కేంద్రం..
రాష్ట్రంలో తీరప్రాంతం అభివృద్ధికి మూలం..
రక్షణ రంగపు అవసరాలు తీర్చును ఇది నిత్యం
నైపుణ్యతకు ఇదే సాటి సత్యం...ఇదే సాటి సత్యం...
దేశంలో మొదటి నౌక నిర్మాణపు కేంద్రం..
కార్గో, పాసింజర్‌లను, డ్రెజ్జర్‌లను నిర్మించాం...
శత్రుదుర్భేధ్యమైన సబ్‌మెరిన్‌లను కడతాం
శత్రువులను చెండాడే యుద్ధనౌకలను కట్టి...
భారత్ రక్షణ రంగపు అవసరాలను తీరుస్తాం
దేశీయ జలరవాణా అవసరాలకు అనుగుణంగా
జాతీయ సంపదను పెంచడమే మా పని
కులం, మతం, భాష, ప్రాంతం వలదని
నినదిస్తాం మనందరి ఉత్పత్తి లక్ష్యమని
దేశంలో మొదటి నిర్మాణపు కేంద్రం
వాల్‌చంద్ మహనీయుడు నిర్మించిన ఆలయం
అగ్రస్థానం నిలుపుట మనందరి ఆశయం
నాణ్యత, నైపుణ్యతకు ఆధునికత జోడించి
హిందుస్థాన్ షిప్‌యార్డును ముందుతరానికి అందిస్తాం
దేశంలో మొదటి నౌకానిర్మాణపు కేంద్రం
జయహో...జయహో...జయహో...
హిందుస్థాన్ షిప్‌యార్డు...హిందుస్థాన్ షిప్‌యార్డు

ధర్మసాగరంలో సంక్రాంతి


ధర్మసాగరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు


జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఆ మూడింటికి నిధులివ్వండి

సీఎంను కోరిన మంత్రి అయ్యన్న

ధర్మసాగరం(నర్సీపట్నం), జనవరి 5: గత ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీల్లో దాదాపు అన్నింటినీ అమలు చేశానని, అయితే మూడు మాత్రం మిగిలి వున్నాయని, వాటిని అమలు చేయడానికి సీఎం చంద్రబాబునాయుడు నిధులు మంజూరు చేయాలని ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు కోరారు. నర్సీపట్నం మెయిన్ రోడ్డు విస్తరణకు రూ.160 కోట్లు అవసరమన్నారు. పెదబొడ్డేపల్లి గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని, నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపాలిటీల శివారు ప్రాంతాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.


సభలో మాట్లాడుతున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

జిల్లాకు సీఎం చంద్రబాబు వరాలు

ధర్మసాగరం (నర్సీపట్నం), జనవరి 5: నర్సీపట్నం మండలం ధర్మసాగరంలో శుక్రవారం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు వరాలను ప్రకటించారు. మంత్రి అయ్యన్నపాత్రుడు దంపతులు, ఎంపీ ముత్తంశెట్టి, తదితరుల విజ్ఞప్తి మేరకు మల్కన్‌గిరి-సబ్బవరం జాతీయ రహదారి, తుని-కొత్తవలస రైల్వేలైన్‌లను మంజూరు చేయించడమే కాకుండా పనులను సత్వరం చేపట్టేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు. నర్సీపట్నం మెయిన్‌రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేస్తామని, పెదబొడ్డేపల్లి గురుకుల పాఠశాలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి గురుకుల జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేస్తామని, నర్సీపట్నం, ఎలమంచిలి మునిసిపాలిటీల శివారు ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. నర్సీపట్నంలో ఎస్‌ఈజడ్ ఏర్పాటు తనకు అంగీకారమేనని, అయితే ఇందుకు రెండు వేల ఎకరాలు అవసరమని, అంత భూమి అందుబాటులో లేకపోతే కనీసం వెయ్యి ఎకరాలు అయినా వుండేలా చూడాలన్నారు. ధర్మసాగరం గ్రామానికి మంచినీటి పథకం, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, శివారు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానన్నారు.


ధర్మసాగరంలో పిల్లలతో...


సంక్రాంతి సంబరాలను ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు



విద్యార్థినులతో సీఎం చంద్రబాబు, మంత్రులు అయ్యన్న, చినరాజప్ప


ధర్మసాగరంలో చిన్నారికి అన్నప్రాశన


సీఎంకు జ్ఞాపికను అందజేస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

మీ మాటలే మాకు ఆదర్శం


మంత్రి అయ్యన్న సతీమణి సిహెచ్.పద్మావతి



ధర్మసాగరం (నర్సీపట్నం), జనవరి 5: ధర్మసాగరం పంచాయతీని దత్తత తీసుకుని, పలు అభివృద్ధి పనులు చేయించిన మంత్రి అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి జన్మభూమి గ్రామసభలో చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. సభల్లో, సమావేశాల్లో పాల్గొనేందుకు పెద్దగా ఇష్టపడని ఆమె, ముఖ్యమంత్రి సభలో తొలిసారి పాల్గొని, ఎటువంటి బెరుకు లేకుండా మాట్లాడారు. దేశ భవిష్యత్తుకు గ్రామాల అభివృద్ధి ఎంతో కీలకమని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషిచేస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలే తనకు ఆదర్శమన్నారు. ఆయన స్ఫూర్తితోనే తన భర్త అయ్యన్న, తనయులు విజయ్, రాజేష్‌లతో మాట్లాడి, నలుగురం నాలుగు పంచాయతీను దత్తత తీసుకున్నామన్నారు. తన భర్త ఏ.ఎల్.పురాన్ని, తాను ధర్మసాగరాన్ని, విజయ్ భీమబోయినపాలేన్ని, రాజేష్ మర్రిపాలేన్ని దత్తత తీసుకుని వాటి అభివృద్ధికి కృషిచేస్తున్నామన్నారు. ధర్మసాగరం చేసిన అభివృద్ధిని ఆమె సోదాహరణంగా వివరించారు. ఇంకా చేయాల్సిన పనుల గురించి ప్రస్తావించి, వాటినికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. అనంతరం మాట్లాడిన సీఎం... ఆయా పనులను మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు.


విద్యార్థిని సబ్బవరపు పద్మను అభినందిస్తున్న సీఎం

సినిమా గైడ్



- **సారథి :** విమ్యాక్స్-3, మౌర్య (గోపాలపట్నం)
- **శ్రీ చిలుకూరి బాలాజి :** శ్రీలీలామహల్
- **అమెజాన్ అడ్వెంచర్ (తెలుగు) :** విమ్యాక్స్-2, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టూ కంట్రీస్ :** జోతి
- **ప్రోజెక్ట్ :** శ్రీలీలామహల్, పరమేశ్వరి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం)
- **ఒక్క క్షణం :** విమాక్స్-1, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సత్యం (గోపాలపట్నం)
- **హలో :** మెలోడి, సంగం, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం)
- **MCA :** జగదాంబ, కామేశ్వరి, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **ఖాకి :** వెంకటేశ్వర స్క్రీన్-2
- **టైగర్ జిందగీ హై (హిందీ) :** రమాదేవి
- **జవాన్ :** వి-మాక్స్-2
- **నీ ప్రేమే నా ప్రాణం :** గోకుల్

రైతు బజార్‌లో ధరలు

ధరలు (కిలో/ రూ.ల్లో)

అల్లం	36	గోరుచిక్కుడు	26
ఆగాకర	60	చేమదుంపలు	28
ఆగాకర(హైబ్రీడ్)	42	కంద	34
చిలకడదుంప	18	కాకరకాయలు	28
ఆనప	12	పచ్చి బఠాణి	48
అరటికాయ (పె)	5	పొటల్స్	54
అరటికాయ (చి)	4	పొట్లకాయ	12
బీరకాయలు	48	బంగాళాదుంపలు	8
బెండకాయలు	36	ఉల్లిపాయలు	40
బరబాటి	28	ఉల్లిపాయలు (కర్నూలు)	40
బీన్స్	36	టమాటా	10
బీన్స్‌పిక్కలు	60	టమాటా(హైబ్రీడ్)	10
బీట్‌రూట్	20	మునగకాయలు (కిలో)	70
వంకాయలు (తెలుపు)	26	కర్రపెండలం	18
వంకాయలు (నలుపు)	22	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	30	చిక్కుడు	52
క్యారట్	36	దేవుడు చిక్కుడు	32
క్యాబేజీ	15	పచ్చిబఠాని	46
క్యాబేజీ (అరకు)	16	వెల్లుల్లి	42
కాప్సికమ్	30	కాలీఫ్లవర్	12
దొండకాయలు	26	మిర్చి (నలుపు)	28
దోసకాయలు	18	మిర్చి (తెలుపు)	22
కీరదోస	16	మిర్చి (బజ్జీ)	34
		ముల్లంగి	16

చికెన్ ధరలు

	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	104.00	90.00
విత్ స్కిన్	151.00	140.00
స్కిన్ లెస్	172.00	150.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	400
విజయనగరం	404
శ్రీకాకుళం	404

రైల్వే సమాచారం

రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

రౌడీషీటర్ హత్య కేసులో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు

క్షణికావేశంతో జీవితాలు నాశనం



విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సౌత్ ఏసీపీ రామమోహనరావు

గాజువాక/గాజువాక టౌన్, జనవరి 5: క్షణికావేశం ఉన్నత చదువులు చదువుకున్న కొందరి జీవితాలను నాశనం చేసింది. ఒక రౌడీ షీటర్ హత్య కేసులో నిందితులుగా మార్చింది. విశాఖ నగర పరిధిలోని అక్కిరెడ్డిపాలెంలో గత వారం జరిగిన రౌడీషీటర్ షేక్ కుమార్ హత్య కేసులో ఏడుగురిని గాజువాక పోలీసులు అరెస్టు చేశారు. స్టేషన్‌లో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో సౌత్ ఏసీపీ రామ మోహనరావు హత్యకు సంబంధించి వివరాలను వెల్లడించారు. డిసెంబర్ 31న అర్ధరాత్రి పెదఅక్కిరెడ్డిపాలెం మల్లమ్మ పేరంటాలు మండపం వద్ద రౌడీషీటర్ షేక్‌కుమార్ తన స్నేహితులతో కలిసి మద్యం తాగాడు. అనంతరం తన వాహనాన్ని ఇచ్చి మిత్రుడు ఉదయ్‌ను ఇంటి వద్ద దింపి రమ్మని మణికంఠను పంపాడు. బైక్‌పై వేగంగా వెళుతుండడంతో అక్కిరెడ్డిపాలెం రామాలయం వద్ద కొంతమంది యువకులు అంత వేగం సరికాదని వారించారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ మొదలైంది. ఈక్రమంలో బైక్‌పై వున్నవారు షేక్‌కుమార్ పేరు చెప్పడంతో...యువకులు అతను వున్న మండపం ప్రాంతానికి వెళ్లారు. అక్కడ ఇరువర్గాలు కొట్లాటకు దిగాయి. ఈ క్రమంలో షేక్ కుమార్‌ను తీవ్రంగా కొట్టి, ఆపై తోసేయడంతో మొనదేలిన రాయి అతని తలకు తగిలింది. తీవ్రరక్తస్రావం కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి తల్లి షేక్ గోవిందమ్మ ఫిర్యాదు మేరకు గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి అక్కిరెడ్డిపాలెం ప్రాంతానికి చెందిన కె.సురేష్, వై.సునీల్‌కుమార్ (బీటెక్), వై.రాజ్‌కుమార్ (బీటెక్), కె.హరినాథ్, బి.ప్రదీప్, బి.శ్రీకాంత్, కె.నూకరాజులను అరెస్ట్ చేశారు. సీఐ ఇమ్మాన్యుయేల్‌రాజు పర్యవేక్షణలో ఎస్సైలు అప్పలరాజు, శ్రీనివాసరావు, భాస్కరరావు కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించారు.

రాజస్థాన్‌లో నగర పోలీసులకు బెయిల్

రెండు నెలలపాటు జైల్లోనే గడిపిన పోలీసులు

విశాఖపట్నం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): నగరంలో జరిగిన ఒక దోపిడీ కేసులో నిందితులను అరెస్టు చేసేందుకు రాజస్థాన్ వెళ్లి అక్కడ ఏసీబీ అధికారులకు పట్టుబడి జైలుకు వెళ్లిన నగర పోలీసులకు ఎట్టకేలకు శుక్రవారం బెయిల్ మంజూరైంది. దీంతో రెండు నెలల నిరీక్షణకు తెరపడినట్టయింది. విడుదలైన వారంతా శనివారం అక్కడి నుంచి నగరానికి బయలుదేరనున్నారు. పీఎంపాలెం క్రికెట్ స్టేడియం సమీపంలోని ఒక అపార్ట్‌మెంట్‌లో గత ఏడాది ఆగస్టు 28న దోపిడీ జరిగింది. రాజస్థాన్‌కు చెందిన రాకేష్‌కుమార్ అనే నగల వ్యాపారి తనకు నగలుకావాలంటూ గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన బళ్ల వెంకటరమణ అనే వ్యాపారిని అక్కడి పిలిచి, అతన్ని తాళ్లతో కట్టేసి సుమారు మూడు కిలోల నగలతో పరారైపోయాడు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీఎంపాలెం క్రైమ్ పోలీసులు కేసు నమోదుచేశారు. కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడు రాజస్థాన్‌లో వున్నట్టు తెలియడంతో నార్త్ సబ్‌డివిజన్ క్రైమ్ సీఐ ఆర్‌వీఆర్‌కే చౌదరి, మహరాణిపేట పోలీస్‌స్టేషన్ క్రైమ్ ఎస్‌ఐ గోపాలరావు, పరవాడ క్రైమ్ ఎస్‌ఐ షరీఫ్, వన్‌టౌన్ క్రైమ్ విభాగం కానిస్టేబుల్ హరి కలిసి రాజస్థాన్ వెళ్లారు. అక్కడ నిందితులను అదుపులోకి తీసుకోవడంతోపాటు సుమారు కిలోన్నర బంగారం రికవరీ చేశారు. ఈ క్రమంలో పోలీసులు తమను కేసు నుంచి తప్పించాలంటే లంచం డిమాండ్ చేస్తున్నారంటూ అక్కడి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అక్కడి ఏసీబీ అధికారులు గత ఏడాది నవంబర్ ఆరున నగర పోలీసుల బృందాన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అయితే ఈ కథనంపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. రాజస్తాన్ పోలీసులు కావాలనే నిందితులతో కలిసి పక్కాగా వ్యూహం రచించి నగర పోలీసులను అరెస్టు చేశారనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దీనిపై రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారుల స్థాయిలో రాజస్తాన్ పోలీసులతో సంప్రదింపులు జరిపారు. సీపీ యోగానంద్ స్వయంగా చొరవతీసుకుని క్రైమ్ డీసీపీ షిమోషిబాజ్‌పేయిని అక్కడికి పంపించి దీనిపై విచారణ జరిపించారు. ఒక ఎస్‌ఐ చేసిన నిర్వాకం వల్లే మిగిలినవారంతా ఇబ్బంది పడాల్సి వచ్చిందని తేల్చారు. అరెస్టు అయిన వారికి బెయిల్ కోసం పలుమార్లు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఎట్టకేలకు శుక్రవారం జోద్‌పూర్ హైకోర్టు నగర పోలీసులకు బెయిల్‌మంజూరు చేసింది.

ప్రేమించి ముఖం చాటేసిన ప్రియుడు

స్టీల్‌ప్లాంట్ పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలి ఫిర్యాదు

ఉక్కుటౌన్‌షిప్/ పెదగంట్యాడ, జనవరి 5: ఏడాదిపాటు ప్రేమించి, నాలుగు నెలలు తనతో వుండి ఇప్పుడు మొఖం చాటేస్తున్నాడంటూ ఓయువతి ప్రియుడిపై స్టీల్‌ప్లాంట్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేసింది. వివరాలిలా ఉన్నాయి. ఢిల్లీ ద్వారకా ప్రాంతానికి చెందిన కిరణ్‌సింగ్ (25)కు గత ఏడాది జనవరి నెలలో రాజస్థాన్‌కు చెందిన కిషన్‌పాల్ సింగ్ అనే యువకుడితో ఫేస్‌బుక్‌లో పరిచయం ఏర్పడింది. ఇది కాస్త ప్రేమకు దారితీసింది. కిషన్‌పాల్ సింగ్ స్టీల్‌ప్లాంట్‌లో జూనియర్ మేనేజ్‌మెంట్ ట్రైనీ (జెఎంటీ)గా శిక్షణ పొందుతున్నాడు. స్టీల్‌ప్లాంట్‌లో సెక్టర్- 6, బి క్వార్టర్స్ నివాసముంటున్నాడు. వీరిద్దరు నిత్యం ఫోన్‌లో మాట్లాడుకోవడం, చాటింగ్‌లు చేసుకునే వాళ్లమని బాధిత యువతి తెలిపింది. గత ఏడాది సెప్టెంబర్‌లో ఆ యువతి వచ్చి కిషన్ పాల్ సింగ్‌తోపాటు రూమ్‌లో వుంటోంది. తామిద్దరూ నాలుగు నెలలపాటు కిషన్‌సింగ్ రూమ్‌లో వున్నామని ఆమె పేర్కొంది. గత ఏడాది డిసెంబర్ 27న కిరణ్‌సింగ్‌ను, కిషన్ పాల్ తీసుకువెళ్లి ఢిల్లీలో రైల్వే స్టేషన్‌లో వదిలి వెళ్లిపోయాడని తెలిపింది. కొద్దిరోజులు స్నేహితుల వద్ద గడిపి శుక్రవారం స్టీల్‌ప్లాంట్ లో కిషన్‌పాల్‌సింగ్ వుంటున్న రూమ్‌కు చేరుకుంది. రూమ్ వద్ద ఎవరు లేకపోవడంతో ఆరా తీసేసరికి ట్రైనింగ్ పూర్తయ్యి వెళ్లిపోయాడని తెలియడంతో స్టీల్‌ప్లాంట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీఐ మల్లా శేషు, ఎస్‌ఐ రాధాకృష్ణ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేనెవరికీ భయపడేది లేదు

అధినేత జైలు కెళ్లిన పార్టీ వైసీపీ

పెందుర్తి ఎమ్మెల్యే బండారు

పురుషోత్తపురం జన్మభూమి సభలో టీడీపీ వైసీపీ మధ్య వాగ్వాదం

పెందుర్తి, జనవరి 5: నగర పరిధి 70వ వార్డుకు సంబంధించి పురుషోత్తపురం హైఫీల్డ్స్ స్కూల్‌లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో రాజకీయ రగడ రాజుకుంది. సభలో వార్డు వైసీపీ నేతలు, కార్యకర్తల తీరు పై ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. జన్మభూమిలో రాజకీయం చేస్తే సహించను నేనెవరికి భయపడేది లేదు. జైలు కెళ్లిన జగన్ పార్టీ సుద్దులు చెప్పడమా? అంటూ మండిపడ్డారు. తొలుత జన్మభూమి సభలో ఎమ్మెల్యే బండారు ప్రసంగిస్తున్నప్పుడు వైసీపీ వార్డు అధ్యక్షుడు ముమ్మన వెంకటరమణ ఆధ్వర్యంలో కార్యకర్తలు వేదిక వద్దకు వచ్చి సింహాచలం దేవస్థాన భూసమస్యను తక్షణం పరిష్కరించాలని నినాదాలు చేశారు. దీనిపై ఎమ్మెల్యే బండారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరా నాకు సుద్దులు చెప్పేది అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జన్మభూమిలో రాద్దాంతం చేసేందుకు వచ్చారా? ఇటువంటి వాటికి నేను భయపడేదిలేదన్నారు. దీంతో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకుని వైసీపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని వేదిక నుంచి తీసుకెళ్లడంతో వివాదం సద్దుమణిగింది.



వైసీపీ నేతలనే అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

సంక్షిప్తం



జెర్రిపోతులపాలెంలో బాధితురాలిని పరామర్శిస్తోన్న నన్నపనేని

బాధిత దళిత మహిళకు ప్రభుత్వం అండ: నన్నపనేని

పెందుర్తి, జనవరి 5: రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నన్నపనేని రాజకుమారి శుక్రవారం పెందుర్తి మండలం జెర్రిపోతులపాలెం సందర్శించారు. టీడీపీ నేతల దాడిలో బాధితురాలైన దుర్గమ్మను ఆమె పరామర్శించారు. ఈ ఘటనపై ఆరా తీసి అందిన సహాయంపై బాధితురాలితో సమీక్షించారు. ఘటన అనంతరం అధికారులు స్పందించి ఇళ్ల పట్టా, ఆర్థిక సాయం, దాడికి పాల్పడిన నిందుతులను అరెస్టులు చేశారని బాధిత మహిళ నన్నపనేనికి వివరించారు. నన్నసనేని మాట్లాడుతూ బాధిత మహిళకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.

భూ వివాదంలో కొట్లాట

తమ పరిధి కాదంటూ కేసు నమోదు చేయని పోలీసులు

అగనంపూడి, జనవరి 5: భూవివాదంలో రెండు వర్గాల మధ్య జరిగిన కొట్లాటలో ఇద్దరు గాయపడ్డారు. వివరాలిలావున్నాయి. ఈ-మర్రిపాలెం గ్రామానికి చెందిన అమరపన్ని రాము, అగనంపూడి కొండయ్యవలసకు చెందిన కోనేటి నాగమ్మ కుటుంబాలకు అగనంపూడి రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి విషయమై కొన్నేళ్లుగా వివాదం జరుగుతోంది. రెండు వర్గాలు ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు వున్నాయంటూ చెబుతున్నారు. ప్రస్తుతం ఆ భూముల్లో వున్న నీలగిరి చెట్టు నరికే విషమయై ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకొంది. ఘర్షణలో రాముకు ముఖం పైన, నాగమ్మకు చేతిపైన గాయాలయ్యాయి. ఇరువురు అగనంపూడి ఆస్పత్రిలో చికిత్స పొంది దువ్వాడ, పరవాడ పోలీసులును ఆశ్రయించారు. కాగా రెండు పోలీస్ స్టేషన్‌ల పరిధి మధ్య వివాదం చోటుచేసుకోవడంతో పోలీసులు తమ పరిధి కాదంటే తమది కాదని వారిని పంపేశారు.

మతిస్థిమితం లేని యువకుడి ఆత్మహత్యా యత్నం

అక్కిరెడ్డిపాలెం: జనవరి 5: మతిస్థిమితంలేక ఓ యువకుడు మెడపై గాయపరుచుకొని అపస్మారక స్థితికి చేరుకున్నాడు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఈ సంఘటన నాతయ్యపాలెంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. గొన్నాబత్తుల సాయికుమార్(24) తన తాత జీ దేముడుతో నాతయ్యపాలెంలో నివసిస్తుండగా తల్లి హైదరాబాద్‌లో వుంటోంది. స్థానికంగా ఎలక్ట్రికల్ పనులు చేసుకొనే సాయికుమార్ మతిస్థిమితం సరిగా లేకపోవడంతోపాటు మద్యానికి అలవాటు పడ్డాడు. శుక్రవారం రాత్రి మద్యం తాగి వచ్చిన కుమార్ గొంతుపై గాయం చేసుకుని ఇంటిలో అపస్మారక స్థితిలో వున్నాడు. ఇది గమనించిన అతని తాత దేముడు స్థానికులకు తెలియజే యడంతో తీవ్ర రక్తస్రావమవుతున్న సాయికుమార్‌ను స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

హౌసింగ్ కార్పొరేషన్‌లో ప్రాజెక్టు డివిజన్ పునరావాస కేంద్రంగా మారింది. కొందరు అధికారులు, సిబ్బంది ఏళ్ల తరబడి ఇక్కడే తిష్టవేశారు. పని లేకపోయినా ఎక్కువ మంది డివిజన్‌లో ఉండిపోతున్నారు. పోనీ...ఇంతమంది పని చేసినా డివిజన్‌లో ఏ కాలనీ సకాలంలో పూర్తయిందా అంటే అదీ లేదు. పెండింగ్ ప్రాజెక్టుగా ఉన్నతాధికారులు ఎప్పుడో ముద్ర వేసేశారు. ఈ నేపథ్యంలో 2018 మార్చి నెలాఖరుకల్లా ప్రాజెక్టు డివిజన్ ఎత్తివేయాలని కార్పొరేషన్ నిర్ణయించినా... ఇక్కడ అధికారులు మాత్రం వున్న కొద్దిపాటి పనులను సాగదీస్తూ మరికొంత కాలం విశాఖలోనే వుండాలని భావిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

పునరావాస కేంద్రంగా ప్రాజెక్టు డివిజన్


అసంపూర్తిగా నిలిచిన హుద్‌హుద్ పునరావాస ఇళ్ల నిర్మాణం

- మార్చిలోగా ఎత్తివేత సాధ్యకాదేమో?
- పనిభారం తగ్గినా కదలని అధికారులు
- రద్దయిన కాంట్రాక్టర్‌కు మళ్లీ పనులా...!
- హౌసింగ్‌లో ఇష్టారాజ్యం

(ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం)

విశాఖ నగరంలో గూడులేని నిరుపేదలకు ఇళ్లు అందించడానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలుచేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన పథకాలు మేరకు నగరంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. ఇందుకోసం రమారమి పదిహేనేళ్ల క్రితం ప్రత్యేకంగా ఈఈ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ప్రాజెక్టు డివిజన్‌ను జిల్లా గృహనిర్మాణ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. అయితే రెగ్యులర్ గృహనిర్మాణ పథకాలకు భిన్నంగా నగరంలో పథకాలకు నిధులు పుష్కలంగా వచ్చిపడుతుండేవి. దీంతో అధికారులు ఈ డివిజన్‌లో పని చేయడానికి పోటీ పడేవారు. కొందరు పైరవీ చేసుకుని రాగా, మరికొందరు భారీగా ముడుపులు సమర్పించి వచ్చిన వారున్నారు. కొందరు ఏళ్లతరబడి ఇక్కడే తిష్టవేశారు. విచిత్రమేమిటంటే...నిధులు కొరత లేకపోయినా ప్రాజెక్టులో ఏ పథకం సకాలంలో పూర్తి కాలేదు. నిర్మాణ విలువ పెంచడం ఈ డివిజన్ అధికారులకు వెన్నతో పెట్టిన విద్య. పథకం పూర్తి కాలేదంటూ ప్రభుత్వం నుంచి కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరు చీవాట్లు పెట్టినా పనితీరులో మార్పు లేదు. అందుకు హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణమే తార్కాణం. 2015లో ప్రారంభించిన ఇళ్లు ఎట్టి పరిస్థితుల్లోనైనా 2018 మార్చి నెలాఖరుకు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

మార్చికి హుద్‌హుద్ ఇళ్లు పూర్తయ్యేనా?

హుద్‌హుద్ తుఫాన్ బాధితుల కోసం విశాఖ జిల్లాలో 5500 ఇళ్లు నిర్మించాలని 2015లో ప్రతిపాదించారు. నగరం, నగర పరిసరాలు, మైదానం, ఏజెన్సీలో పలు చోట్ల రెండున్నరేళ్ల క్రితం ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు. వీటిలో 2300 ఇళ్లు ప్రీఫ్యాబ్రికేటెడ్ టెక్నాలజీతో నిర్మించడానికి అప్పట్లో ప్రతిపాదించారు. మిగిలినవి సంప్రదాయ విధానంలో చేపట్టారు. ఆరు నెలల్లో పూర్తి చేయాలని 2015, జూన్‌లో చేపట్టిన ప్రీఫ్రాబ్రికేటెడ్ ఇళ్లు నిర్మాణం ఇంకా 'సాగు'తూనే వున్నది. ప్రీఫ్యాబ్రికేటెడ్ ఇళ్లలో అగనంపూడి, మధురవాడలో సర్వే నంబరు 413, 55, కొమ్మాదిలో సర్వే నంబరు 119, పెందుర్తి దరి రాతిచెరువు, ఎంవీపీ కాలనీలో ఇళ్లు పూర్తి చేశారు.చినముషిడివాడలో పనులు చివరి దశకు వచ్చాయి. కొమ్మాది సర్వే 83, పరదేశిపాలెంలో సర్వే నంబరు 25లో ఇళ్లు నిర్మాణం మార్చి నాటికి పూర్తి చేయాలి. కానీ ఈ రెండుచోట్ల మొత్తం 800 ఇళ్లకు 100లోపే పూర్తి చేశారు. కొమ్మాది సర్వే నంబరు 83లో 608 ఇళ్లు కాలనీ నిర్మాణాలకు ప్రీఫ్యాబ్రికేటెడ్ టెక్నాలజీతో ఇనుము పైపులు ఫిట్‌చేసి విడిచి పెట్టేశారు. ఇక్కడ కేవలం 100 ఇళ్లు వరకు పూర్తి చేశారు. మిగిలినవి పూర్తిచేసేందుకు అనువుగా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.

విచిత్రమేమిటంటే... కొమ్మాదిలో పనులు చేపట్టే పాంథే సంస్థను తొలగిస్తూ ఐదారు నెలల క్రితం అప్పటి ఈఈ రవిశంకర్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో అక్కడ పనులు చేపట్టడానికి ఇప్పటి వరకు ఎటువంటి టెండర్లు ఆహ్వానించలేదు... సరికదా తొలగించిన పాంథేకు తిరిగి పనులు అప్పగించే యోచనలో అధికారులు వున్నారు. దీనిపై డివిజన్‌లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ పాత కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించినా మూడు నెలల్లో మొత్తం పూర్తిచేయడం సాధ్యం కాని పరిస్థితి ఉంది. గతంలో సదరు సంస్థ సకాలంలో పూర్తి చేయలేదనే కారణంగా తొలగించారు. ఈ నేపథ్యంలో డివిజన్ మార్చి నెలాఖరులోగా ఎత్తివేయడం కుదరదనే వాదన వినిపిస్తోంది. డివిజన్‌ను మరికొంత కాలం కొనసాగించడానికే అధికారులు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలున్నాయి.


పునాదులతో ఆగిన ఇళ్ల నిర్మాణం

కాగా, డివిజన్‌లో మొత్తం 5500 ఇళ్లకు రమారమి నాలుగువేల ఇళ్లు పూర్తి చేశారు. ఇంకా కొమ్మాది, పరదేశిపాలెం, చినముషిడివాడ, దోమలజోరు, శంకరిమెట్ట, మునియగల్లు, ముడసర్లోవ, కేసింగి డుంబ్రిగుడ తదితర చోట్ల కాలనీలు వివిధ దశల్లో వున్నాయి. అంటే.. ప్రాజెక్టుల్లో రెండొంతుల ఇళ్లు పూర్తి చేశారు.

అయితే ప్రస్తుతం ప్రాజెక్టులో ఏడుగురు డీఈలు, పది మంది వరకు ఏఈలు, మరో పదిమంది వర్క్ ఇన్‌స్పెకర్లు ఉన్నారు. వాస్తవానికి.. రెండొంతుల పనులు పూర్తయిన నేపథ్యంలో ప్రస్తుతం వున్న అధికారులు, సిబ్బంది అందరు అవసరం లేదు. సగం మంది డీఈలు, ఏఈలను డివిజన్ నుంచి రెగ్యులర్ పనులకు బదిలీ చేయవచ్చు. కానీ, ఇక్కడ నుంచి బయటకు వెళ్లడానికి అందరూ ససేమిరా అంటున్నారు. అందుకు బీఆర్‌వీ ప్రసాద్ అనే డీఈ ఉదాహరణ. 2017, సాధారణ బదిలీల్లో పాయకరావుపేట డీఈగా బదిలీ అయిన ఆయన, డివిజన్ నుంచి కదలడానికి ఇష్టంలేక ఇక్కడే వుండిపోయారు. పని ఒత్తిడి వుందంటూ ఇప్పటికి రెండు పర్యాయాలు డెప్యుటేషన్ ఉత్తర్వులు తెచ్చుకున్నారు. 2017, డిసెంబర్ 31తో రెండోసారి డెప్యుటేషన్ గడువు ముగిసింది. అయినా ప్రాజెక్ట్సు డివిజన్‌లో కొనసాగించేందుకు మరోసారి డెప్యూటేషన్ కోసం అధికారులు ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. పనిభారం రెండొంతలు తగ్గినా ఇంకా పనిభారమేమిటనే సందేహం కలుగుతుంది.

ఉన్నతాధికారి కర్రపెత్తనం

అమరావతిలో ప్రధాన కార్యాలయంలో పని చేసే ఉన్నతాధికారి విశాఖ ప్రాజెక్టు డివిజన్‌పై కర్రపెత్తనం చెలాయించడంతో ఇక్కడ కొంత మంది అధికారులు మాట చెల్లుబాటవుతుందనే విమర్శలు వస్తున్నాయి. ఈ డివిజన్ నుంచి గతంలో భారీగా ప్రయోజనం పొందిన అధికారి 'బంగారు బాతుగుడ్డు' వంటి ప్రాజెక్టుపై పట్టు వదలడం లేదని ఆరోపణలున్నాయి. కాగా, ఒక పక్క ఎన్టీఆర్ ఇళ్ల పథకం పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వం పదే పదే ఆదేశాలు ఇస్తున్నది. మూడేళ్లకు సంబంధించిన ఇళ్లు ఒకేసారి మంజూరు చేయడంతో వాటిని పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది నానా హైరానా పడుతున్నారు. ప్రస్తుతం వుండే వర్క్‌లోడ్‌కు మరికొంత మంది సిబ్బంది అవసరమని ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు. ప్రాజెక్టు డివిజన్‌లో రెండొంతుల పనిభారం తగ్గిన నేపథ్యంలో ఆ మేరకు సిబ్బందిని రెగ్యులర్ విధులకు పంపేందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు. మార్చినెలాఖరులోగా డివిజన్ ఎత్తివేసే ఆలోచన వున్న ఉన్నతాధికారులు కొంతమందిని ఇకనైనా బయటకు సాగనంపే ప్రయత్నం చేయాలనే వాదన వినిపిస్తోంది.

సంక్షిప్తం

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ చాంపియన్ విశాఖ

- రన్నరప్‌గా శ్రీకాకుళం


విశాఖ జట్టుకు బహుమతి అందజేస్తున్న రైల్వే జీఎం ముకుల్ శరణ్ మధుర్

విశాఖపట్నం (స్పోర్ట్సు) : ఏపీ రాష్ట్ర అంతర్ జిల్లా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ టోర్నీలో ఆతిధ్య విశాఖ జట్టు చాంపియన్‌గా నిలిచింది. శుక్రవారం పోలీసు బ్యారక్ గ్రౌండ్‌లో శ్రీకాకుళంతో జరిగిన ఫైనల్స్‌లో 1-0 గోల్ తేడాతో విజయం సాధించి చాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకున్నది. హోరాహోరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఇరుజట్లు పోటాపోటీగా తలపడ్డాయి. దీంతో తొలి భాగం డ్రాగా ముగియగా రెండో భాగంలో విశాఖ స్ట్రైకర్ ప్రవీణ్ గోల్ చేసి జట్టుకు ఆధిక్యాన్ని తెచ్చాడు. మ్యాచ్ చివరి నిమషంలో శ్రీకాకుళం స్కోరు సమం చేసేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించక పోవడంతో రన్నరప్ స్థానంతో సరిపెట్టుకున్నది. కడప, ప్రకాశం జట్లు మూడు, నాలుగు స్థానాలను దక్కించుకున్నాయి. టోర్నీ ముగింపు కార్యక్రమానికి వాల్తేరు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ ముకుల్ శరణ్ మధుర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేసారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు కొసరాజు గోపాలకృష్ణ, శాప్ కోచ్ సుబ్బారావు, పోర్టు స్పోర్ట్సు ఆఫీసర్ ఎంవీ.మాణిక్యాలు, జిల్లా ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి అత్తిలి జగన్నాధరావు, వివిధ జిల్లా ఫుట్‌బాల్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రసవత్తరంగా సౌత్‌జోన్ అంతర్ వర్సిటీల క్రికెట్ టోర్నీ

విశాఖపట్నం (స్పోర్ట్సు) : ఆంధ్ర విశ్వ విద్యాలయం నేతృత్వంలో రఘు ఇంజనీరింగ్ కాలేజి నిర్వహిస్తున్న సౌత్‌జోన్ అంతర్ వర్సిటీల క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. శుక్రవారం జరిగిన మ్యాచ్‌ల ఫలితాలు:

గీతం మెడికల్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటక ఏడు వికెట్ల తేడాతో కేరళ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్‌పై విజయం సాధించింది. తొలి బ్యాటింగ్ చేసిన కేరళ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ నిర్ణీత ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 91 పరుగుల స్కోరు చేయగా...సాధారణ లక్ష్యాన్ని సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటక కేవలం మూడు వికెట్లు కోల్పోయి చేధించింది.

ఎంవీజీఆర్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో యూనివర్సిటీ ఆఫ్ మైసూరు ఏడు వికెట్ల తేడాతో పాండిచ్చేరి యూనివర్సిటీపై గెలుపొందింది.

తొలి బ్యాటింగ్ చేసిన పాండిచ్చేరి యూనివర్సిటీ కేవలం 66 పరుగులకు కుప్పకూలగా...స్వల్ప విజయలక్ష్యాన్ని యూనివర్సిటీ ఆఫ్ మైసూరు మూడు వికెట్లు నష్టపోయి సునాయాస విజయాన్ని సాధించింది.

జాతీయ పవర్ లిఫ్టింగ్ టోర్నీకి నగర క్రీడాకారులు

విశాఖపట్నం (స్పోర్ట్సు) : కోయంబత్తూర్‌లో జరిగే జాతీయ జూనియర్, మాస్టర్స్ పురుషుల, మహిళల పవర్ లిఫ్టింగ్ టోర్నీలో పాల్గొనే ఆంధ్ర జట్టుకు నగర క్రీడాకారులు ఎంపికయ్యారు. జూనియర్ పురుషుల విభాగంలో కె.యశ్వత్ (59 కిలోలు), కె.సాయిచరణ్ (74 కిలోలు), ఆర్.అరుణ్ సాయికుమార్ (93 కిలోలు); మహిళల కేటగిరిలో కే.హిమబిందు (47 కిలోలు), ఆర్.పూమ (52 కిలోలు), సీహెచ్.నిరుపమ (84కిలోలు); మాస్టర్స్ విభాగంలో సీహెచ్.శేషుబాబు, వి.అప్పారావు, ఎం.భాస్కరరావు, ఇ.సన్యాసిరావు ప్రాతినిధ్యం వహించనున్నారని జిల్లా పవర్ లిఫ్టింగ్ సంఘం కార్యదర్శి ఎం.ప్రభాకర్ తెలిపారు. జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఏపీ పవర్ లిఫ్టింగ్ సంఘం కార్యదర్శి ఎస్.కోటేశ్వరరావు, ఏపీ వెయిట్ లిఫ్టింగ్ సంఘం అధ్యక్షుడు కంచరాన సూర్యానారాయణ, పి.శంకరరావు, ఏ.రామారావు, కే.గురునాధరావు, జి.నూకరాజు, కోచ్ సంజీవ్, వై.శ్రీనిసరావు అభినందించారు.

ముగిసిన ఆలిండియా మేజర్ పోర్ట్సు చెస్, క్యారమ్, టేబుల్ టెన్నిస్ టోర్నీ

- టీం చాంపియన్లుగా విశాఖ, చెన్నై, కోల్‌కతా

విశాఖపట్నం (స్పోర్ట్సు) : విశాఖపట్నం పోర్టు స్పోర్ట్సు కౌన్సిల్ నిర్వహించిన అఖిల భారత మేజర్ పోర్ట్సు చెస్, క్యారమ్, టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. టీం ఈవెంట్లలో ఆతిధ్య విశాఖ పోర్టు చెస్ టోర్నీలో చాంపియన్ కాగా... క్యారమ్‌లో చెన్నై పోర్టు, టేబుల్ టెన్నిస్‌లో కోల్‌కతా పోర్టు ట్రస్టు చాంపియన్‌గా నిలిచాయి. వ్యక్తిగత చెస్ ఈవెంట్‌లో లహుచంద్ కృష్ణ ఠాకూర్ (జవహర్‌లాల్ నెహ్రూ పోర్టు), వసేవ్ గోవర్ధన్ (జవహర్‌లాల్ నెహ్రూ పోర్టు), కె.వెంకటేశ్వరరావు (విశాఖ పోర్టు); క్యారమ్సులో ఎస్.రాజ్‌కుమార్ (చెన్నై పోర్టు), ఎస్.రాజ సీలన్ (చెన్నై పోర్టు), ప్రితమ్ తంబి (ముంబాయి పోర్టు); టేబుల్ టెన్నిస్‌లో సౌమిక్ డి సర్కార్ (కోల్‌కతా పోర్టు), జీవీఎస్.రామారావు (విశాఖ పోర్టు), సునీల్ కల్కేకర్ (ముంబాయి పోర్టు) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. శుక్రవారం పోర్టు రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన టోర్నీ ముగింపు కార్యక్రమానికి పోర్టు చైర్మన్ ఎంటీ.కృష్ణబాబు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోర్టు ఉన్నతాధికారులు సి.హరిచంద్రన్, ఏకే.మెహరా, పీవీవీపీ హరిహరరావు, క్యారమ్ సంఘం ప్రతినిధి నీరజ్ సంపతీ, జిల్లా టేబుల్ టెన్నిస్ కార్యదర్శి డీవీఎస్‌వై.శర్మ, జిల్లా చెస్ సంఘం కార్యదర్శి చీలా రమేష్, పోర్టు స్పోర్ట్సు ఆఫీసర్ ఒలింపియన్ ఎంవీ.మాణిక్యాలు తదితరులు పాల్గొన్నారు.


చదరంగంలో ప్రథమ విజేతగా నిలిచిన విశాఖ జట్టుకు బహుమతి అందిస్తున్న కృష్ణబాబు

సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ హిస్టరీ



ఎస్.రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

ప్రాచీన భారతదేశ చరిత్ర

1. **ఆర్యులు భారతదేశంలో స్థిరపడిన సంవత్సరం?**
ఎ) క్రీ.పూ.2000 బి) క్రీ.పూ.1750
సి) క్రీ.పూ.1500 డి) క్రీ.పూ.1000

2. **ఆర్యులు భారతదేశంలో నివసించిన తొలి ప్రాంతానికి గల పేరు?**
ఎ) గంగా యమున అంతర్వేది బి) ఎగువ సింధు
సి) హిమాలయాలు డి) సప్తసింధు

3. **ఆర్యులు స్థానికంగా నివాసం ఏర్పర్చుకొన్న సింధు ప్రజలను ఏ పేరుతో వ్యవహరించేవారు?**
ఎ) ద్రవిడులు బి) దస్యులు
సి) పాణీలు డి) దేశీయులు

4. **ఆర్యులు ఆగమనం, వారి స్వస్థలాలకు సంబంధించి, రచయితల అభిప్రాయంలో సరైనది?**
ఎ) ఆర్యులు జన్మస్థలం యురేషియా - మాక్స్‌ముల్లర్
బి) ఆర్యుల తొలి నివాసం పర్షియా - రోడ్స్
సి) ఆర్యులు టిబెట్ ప్రాంతవాసులు - దయానంద సరస్వతి డి) పైవన్నీ

5. **ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వలసవచ్చారని పేర్కొంటూ 'ద ఆర్కిటిక్ హోమ్ ఆఫ్ ఆర్యన్స్' గ్రంథాన్ని రచించింది?**
ఎ) లాసెన్ బి) బాలగంగాధర్ తిలక్
సి) రాజారామ్మోహన్‌రాయ్ డి) ఎవరూ కాదు

6. **ఆర్యుల గురించి, వారి ఇష్ట దైవాల గురించి తెలిపే భోగజ్‌కోయి శాసనాన్ని ఎక్కడ కనుగొన్నారు?**
ఎ) టర్కీ బి) ఇరాన్ సి) ఇండోనేషియా డి) చైనా

7. **ఆర్య సంస్కృతికి ప్రతీకమైన వేదాలను 'అపౌరుషేయాలు' అనడానికి కారణం?**
ఎ) ప్రపంచంలో తొలి మత గ్రంథాలు కావడం
బి) వీటిని మానవులు సృష్టించలేదు
సి) ప్రాచీన కాలానికి చెంది ఉండటం డి) పైవన్నీ

8. **కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలను గురించిన చర్చలు ఉన్న వేద భాగం?**
ఎ) అరణ్యకాలు బి) బ్రాహ్మణాలు
సి) ఉపనిషత్తులు డి) ఏవీకావు

9. **భారత ఆధ్యాత్మిక చింతనకు మూలాధారాలు?**
ఎ) ఉపనిషత్తులు బి) అరణ్యకాలు
సి) ఉపవేదాలు డి) బ్రాహ్మణాలు

10. **ప్రపంచంలో అతి ప్రాచీన గ్రంథం?**
ఎ) రుగ్వేదం బి) జెండ్ అవెస్తా
సి) ఓల్డ్ టెస్ట్‌మెంట్ డి) పంచ్‌జంగ్

11. **రుగ్వేదానికి సంబంధించి కింది వాటిలో వాస్తవాన్ని గుర్తించండి?**
ఎ) రుగ్వేదంలో మండలాలు 10
బి) రుగ్వేదంలో శ్లోకాలు 1028
సి) రుగ్వేదంలో 1028 సార్లు ప్రయోగించిన పదం 'ఓం'
డి) పైవన్నీ

12. **పురుష సూక్తంలో చాతుర్వర్ణ వ్యవస్థను ప్రస్తావించిన వేదం?**
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

13. **రుగ్వేదంలో ప్రస్తావించిన జంతువు, ముఖ్యనదిని పేర్కొనండి?**
ఎ) ఆవు - గంగానది బి) ఏనుగు - సింధునది
సి) పులి - గంగానది డి) సింహం - సరస్వతి

14. **ఆంధ్రుల ప్రస్తావన ఉన్న ఐతరేయ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?**
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

15. **సామవేదంలో 'సామ' అనే పదానికి సరైన అర్థం?**
ఎ) సంగీతం బి) మధురం సి) గీతం డి) శ్రావ్యం

16. **బ్రాహ్మణాల్లో పెద్దదైన శతపథ బ్రాహ్మణం ఏ వేదంలో ఉంది?**
ఎ) రుగ్వేదం బి) యజుర్వేదం
సి) సామవేదం డి) అధర్వణవేదం

17. **'సత్యమేవ జయతే' అనే వాక్యం ఉన్న మండోక ఉపనిషత్తు ఏ వేదంలో ఉంది?**
ఎ) రుగ్వేదం బి) సామవేదం
సి) యజుర్వేదం డి) అధర్వణవేదం

18. **కింది వాటిలో అధర్వణవేదానికి సంబంధించి వాస్తవం ఏది?**
ఎ) ఆయుర్వేద వైద్యానికి నిలయం
బి) మంత్రాలు, వశీకరణ శక్తులకు నిలయం
సి) గణిత శాస్త్రానికి నిలయం డి) పైవన్నీ

19. **కింది వాటిలో వేదాంగాలు, వాటి అంశాల సరిజత క్రమం.**
1. కల్ప ఎ. సక్రమ ఉచ్చారణ
2. శిక్ష బి. సూత్రాలు
3. నిరుక్త సి. స్వర ఉచ్ఛారణ
4. చందస్సు డి. భాషోత్పత్తి
5. జ్యోతిష్యం ఇ. భవిష్యత్ తరం
ఎ) ఎ, బి, సి, డి, ఇ బి) ఇ, డి, సి, బి, ఎ
సి) బి, ఎ, డి, సి, ఇ డి) ఎ, డి, సి, ఇ, బి

20. **కింది వాటిలో ప్రాచీన కాలం నాటి నదులను నూతన పేర్లతో జతపరచండి.**
ఎ) అస్కిణి - చీనాబ్ బి) సురౌపి - సరస్వతి
సి) సుతుద్రి - సట్లెజ్ డి) పైవన్నీ

21. **ఆర్యుల రాజ్యాలకు గల పేరు?**
ఎ) నగర రాజ్యాలు బి) తెగల రాజ్యాలు
సి) ఉన్నత రాజ్యాలు డి) వలస రాజ్యాలు

22. **ఆర్య తెగల మధ్య జరిగిన చారిత్రక యుద్ధం?**
ఎ) దశరాజగణ యుద్ధం బి) తెగ రాజుల యుద్ధం
సి) కురుక్షేత్ర యుద్ధం డి) ఏదీకాదు

23. **దశరాజగణ యుద్ధంలో విజయం సాధించిన భరత తెగ పాలకుడు?**
ఎ) సుధాముడు బి) శత్రుఙ్ఞుడు సి) తక్షుడు
డి) భరతుడు

24. **ఆర్యుల పరిపాలనలో వివిధ స్థాయిలను తెలిపే పాలన క్రమం.**
ఎ) గ్రామ - విష్ - కుల - జన
బి) కుల - గ్రామ - విస్ - జన
సి) జన - కుల - విష్ - గ్రామ
డి) విస్ - గ్రామ - కుల - జన

25. **ఆర్యుల కాలంలో సభ, సమితుల కర్తవ్యం?**
ఎ) పన్నుల వసూళ్లు బి) సలహా సంస్థలు
సి) శాసన సంస్థలు
డి) గ్రామ పాలన సంస్థలు

26. **రుగ్వేదం కాలంలో అత్యంత ప్రాముఖ్యం పొందిన ప్రభుత్వ ఉద్యోగి?**
ఎ) సేనాని బి) యువరాజు
సి) పురోహితుడు డి) గ్రామణి

27. **ఆర్యుల కాలంలో ప్రజాస్వామ్య విధానానికి నిదర్శనంగా నిలిచే లక్షణం?**
ఎ) గ్రామ పాలన బి) రాజును ఎన్నుకోవడం
సి) స్త్రీలకు ఉన్నత అవకాశాలు ఇవ్వడం
డి) కుల వ్యవస్థ లేకపోవడం

28. **తెగలోని ప్రజలందరికీ సభ్యత్వం కలిగి, రాజన్‌ను ఎన్నుకొనే సంస్థ?**
ఎ) సభ బి) సమితి
సి) విధాత డి) గణ

29. **రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి?**
ఎ) వడ్రంగం బి) వ్యవసాయం
సి) పశుపోషణ డి) వాణిజ్యం

30. **పశువుల మందల కోసం ఆర్య తెగల మధ్య జరిగే యుద్ధాలు?**
ఎ) పాణీలు బి) గోవిష్టులు సి) గవిష్టి డి) గణాలు

31. **ఆర్యులకాలంలో పరిపాలన అధికారులు, విధులకు సంబంధించి సరైనది?**
ఎ) గూఢచారి - స్పాస బి) రక్షక భటుడు - జీవగృభ
సి) పచ్చిక మైదానాల పర్యవేక్షకుడు - వ్రజపతి
డి) పైవన్నీ

32. **ఆర్యుల కాలంలో సోమ, సుర అనేవి?**
ఎ) గ్రామసభలు బి) రెవెన్యూ డివిజన్లు
సి) మత్తు పానీయాలు డి) న్యాయస్థానాలు

33. **రుగ్వేద ప్రజలు తమ రక్షణ కోసం రాజుకు చెల్లించే పన్ను?**
ఎ) బలి బి) భాగ సి) సుల్క డి) పైవన్నీ

34. **రుగ్వేద కాల యుద్ధాల్లో తరచూ వాడే పదం 'పురు చరిస్ను' అంటే?**
ఎ) పదాతి దళాలు బి) రథాల వరుసలు
సి) అశ్విక దళాలు డి) కదిలే కోటలు

35. **ఆర్యుల కాలంలో విశ్వపర, లోపాముద్ర, గార్గి, ఘోష్ అనేవారు?**
ఎ) వేద పండితులు బి) మహిళా విద్వాంసులు
సి) మహిళా పాలకులు డి) రాజు బంధువులు

36. **ఆర్యులు ఎక్కువగా ధరించే వస్త్రాలు?**
ఎ) పట్టు వస్త్రాలు బి) నూలు వస్త్రాలు
సి) ఉన్ని వస్త్రాలు డి) పైవన్నీ

37. **ఆర్యుల ఆభరణంగా, ప్రామాణిక ద్రవ్యంగా చెలామణి అయినది?**
ఎ) నిష్కం బి) శతమానం సి) కర్షాపణం డి) సువర్ణం

38. **ఆర్యులు గుర్రాలను ఎక్కువగా ఏ కార్యక్రమాలకు ఉపయోగించారు?**
ఎ) వ్యవసాయం బి) యుద్ధాలు
సి) రథ పందేలు డి) రవాణా

39. **ఆర్యులకు సంబంధించి వస, అభివసు, నివి అనేవి దేనికి సంబంధించినవి?**
ఎ) వస్త్రాలు బి) ఆహార పదార్థాలు
సి) పన్నులు డి) నాణేలు

40. **ఆర్యుల ప్రధాన ఆరాధ్య దైవం?**
ఎ) ఇంద్రుడు బి) బ్రహ్మ
సి) మహేశ్వరుడు డి) శ్రీరాముడు

41. **రుగ్వేద ఆర్యులు ఇంద్రుడిని ఏ పేరుతో పూజించేవారు?**
ఎ) విజయుడు బి) పురంధరుడు
సి) వజ్రాయుధుడు డి) సురరాజు

42. **సర్వాంతర్యామిగా, నీతి పాలకుడిగా ఆర్యులు ఏ దేవుడ్ని ఆరాధించారు?**
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు
సి) ఆశ్విని దేవతలు డి) అగ్ని

43. **ఆర్యులు మధ్యవర్తి, పథకృతి అనే పేర్లతో ఆరాధించే దైవం?**
ఎ) ఇంద్రుడు బి) వరుణుడు సి) అగ్ని డి) సోముడు

44. **నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు అనుసరించిన మతాన్ని 'హెనోథియిజం' అంటారు. దాని అర్థం?**
ఎ) ప్రకృతి ఆరాధన బి) దేవుడు సర్వాంతర్యామి
సి) అన్ని మతాలు ఒక్కటే
సి) దేవుడు ఒక్కడే,
రూపాలు వేరు

45. **రాజకీయ అంశాల్లో రుగ్వేద, మలివేద కాలాల మధ్య తేడాల్లో సరైనది.**
ఎ) రాజన్ విరాట్, సామ్రాట్ బిరుదులు ధరించారు
బి) సభ, సమితులు ప్రాధాన్యం కోల్పోయాయి
సి) మహిళల స్వేచ్ఛ అడుగంటింది డి) పైవన్నీ

46. **పురోహితుడికి వధువును కానుకగా ఇవ్వడాన్ని ఏ వివాహంగా పరిగణిస్తారు?**
ఎ) ఆర్ష వివాహం
బి) దైవ వివాహం
సి) బ్రహ్మ వివాహం
డి) ప్రజాపత్య వివాహం

47. **వరకట్నం, కన్యాశుల్కం లేకుండా జరిగే వివాహాలను ఆర్యుల కాలంలో ఏమని పిలిచారు?**
ఎ) ఆర్ష వివాహం
బి) అసుర వివాహం
సి) ప్రజాపత్య వివాహం
డి) బ్రహ్మ వివాహం

48. **భారతదేశంలో క్రీ.పూ. 1000లో ఇనుమును కనుగొన్న ప్రాంతం?**
ఎ) గాంధార బి) తక్షశిల సి) వారణాసి డి) గిరివ్రజం

49. **మలివేద కాలంలో విధులు నిర్వహించే ఉద్యోగుల్లో సరైనది.**
ఎ) సంగ్రాహిత - కోశాధికారి
బి) బాగదఘ - పన్నుల వసూళ్లు
సి) అక్షవహ - జూదగృహ పర్యవేక్షణ డి) పైవన్నీ

50. **భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే గ్రంథాలు వాటి సంఖ్యను తెలిపే సరైన క్రమం?**
ఎ) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 108, పురాణాలు 18
బి) వేదాలు 4, ఉపవేదాలు 5, ఉపనిషత్తులు 100, పురాణాలు 3
సి) వేదాలు 4, ఉపవేదాలు 4, ఉపనిషత్తులు 100, పురాణాలు 21
డి) వేదాలు 4, ఉపవేదాలు 6, ఉపనిషత్తులు 108, పురాణాలు 18

51. **పంచమవేదం, జయసంహితగా పేరుపొందిన భారత ఇతిహాస గ్రంథం?**
ఎ) రామాయణం బి) మహాభారతం
సి) భాగవతం డి) ఏదీకాదు

52. **కురుక్షేత్రంలో కౌరవ పాండవుల మధ్య చారిత్రక యుద్ధం జరిగిన సంవత్సరం?**
ఎ) క్రీ.పూ.800 బి) క్రీ.పూ.750
సి) క్రీ.పూ.700 డి) క్రీ.పూ.620

సమాధానాలు

1) సి	12) ఎ	23) ఎ	34) డి	45) డి
2) డి	13) డి	24) బి	35) బి	46) బి
3) బి	14) ఎ	25) సి	36) సి	47) సి
4) డి	15) డి	26) సి	37) ఎ	48) ఎ
5) బి	16) బి	27) బి	38) ఎ	49) డి
6) బి	17) డి	28) బి	39) ఎ	50) ఎ
7) బి	18) డి	29) సి	40) ఎ	51) బి
8) సి	19) సి	30) సి	41) బి	52) బి
9) ఎ	20) డి	31) డి	42) బి	
10) ఎ	21) బి	32) సి	43) సి	
11) డి	22) ఎ	33) ఎ	44) డి	

అడ్మిషన్స్

ఏపీ ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 164 ఆదర్శ పాఠశాలల్లో 2018-19 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: సంబంధిత జిల్లాలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు అర్హులు. ఆయా పాఠశాలల్లో 2016-17, 2017-18 సంవత్సరాల్లో నిరవధికంగా చదివి ఉండాలి.

వయసు: 01-09-2016 నుంచి 31-08-2008 మధ్య జన్మించివారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ: 2018 ఏప్రిల్ 8
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ప్రారంభం: 2018 జనవరి 16
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 16
వెబ్‌సైట్: http://cse.ap.gov.in/DSE/

మ్యాట్ - ఫిబ్రవరి 2018

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మేనేజ్‌మెంట్ సంస్థలోని ఎంబిఏ, పిజిడిఎం కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ఎఐఎంఏ) దరఖాస్తులు కోరుతోంది.

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా అర్హులే.

ఎంపిక: మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) ద్వారా
ప్రవేశ పరీక్ష తేదీ:
2018 ఫిబ్రవరి 4 (పేపర్ బేస్డ్ టెస్ట్), 2018 ఫిబ్రవరి 10 (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 26
వెబ్‌సైట్: http://apps.aima.in/matfeb18/

What is myopia?

N. Sunilkumar
Senior Faculty



Sr. Inter PHYSICS

RAY OPTICS

VERY SHORT ANSWER QUESTIONS

1. **Define focal length and radius of curvature of a concave lens.**

Ans: Focal length of a concave lens is the distance between optical centre and principal focus of the lens.
Radius of curvature of a concave lens is the radius of the sphere from which the lens is cut.

2. **What are the laws of reflection through curved mirrors?**

Ans: **Laws of reflection:**
1. The angle of reflection is equal to the angle of incidence.
2. The incident ray, reflected ray and the normal to the reflecting surface at the point of incidence lie in the same plane.

3. **Define 'power' of a convex lens. What is its unit?**

Ans: The power of a convex lens is defined as the tangent of the angle by which a lens converges a beam of light falling at unit distance from the optical centre. It is reciprocal of focal length $P = \frac{1}{f}$

SI unit of power of lens is dioptre (D).

4. **What is dispersion? Which composite colour gets relatively more dispersed?**

Ans: The phenomenon of splitting of white light into its constituent colours is known as dispersion.
Violet colour is relatively more dispersed.

5. **What is myopia? How can it be corrected?**

Ans: When the light from a distant object get converged at a point infront of retina then the distant object is not clearly visible. This defect is called myopia or short-sightedness.
Myopia is corrected by using spectacles having divergent lens (concave lens)
(or)
If the image of a distant object is focussed before the retina then it can not be seen clearly. This defect of eye is called myopia.

6. **What is hypermetropia? How can it be corrected?**


Ans: When the image of near object is formed behind the retina then near objects are not clearly visible. This defect of eye is called hypermetropia.
Hypermetropia can be corrected by using spectacles having convergent lens.

SHORT ANSWER QUESTIONS

7. **Define critical angle. Explain total internal reflection using a neat diagram.**

Ans: The angle of incidence corresponding to an angle of refraction of 90^0 is called critical angle. i.e for a given pair of media.

When light travelling from denser medium towards rarer medium is incident on the interface of two media at an angle greater than critical angle it is totally reflected back into denser medium. This phenomenon is called total internal reflection.



Explanation:

When light ray enters from denser medium to a rarer medium it bends away from normal as shown by the ray AO_1B.

The incident ray AO_1 is partially reflected (O_1C) and partially refracted (O_1B). Here angle of refraction 'r' is greater than angle of incidence (i).


As the angle of incidence increases the angle of refraction also increases and finally bacomes $\frac{\pi}{2}$ as shown for ray AO_3. Here refracted ray AO_3D grazes the interface.

Now, if the angle of incidence is further increased as shown for ray AO_4 the refraction is not possible and the incident ray is totally reflected back into denser medium which is called total internal reflection.


8. **With a neat labelled diagram explain the formation of image in a simple microscope.**

Ans: A simple microscope is a converging lens of small focal length.

In a simple microscope object is to be kept at a distance less than or equal to focal length of lens and eye is very close to lens. This forms an erect, magnified and virtual image between object and infinity.



When the object is at distance equal to focal length of the lens, the rays from the object after passing through the lens are parallel to each other. Hence image is formed at infinity as shown in figure (a)



When the object is at a distance less than focal length f of the lens, the rays after passing through the lens diverge away. When these diverging rays are produced back they meet between object and infinity i.e. image is formed between object and infinity (generally at near point) as shown in figure (b).


LONG ANSWER QUESTIONS

9. **(a) Define snell's law. Using a neat labelled diagram derive an expression for the refractive index of the material of an equilateral prism.**
(b) A ray of light, after passing through a medium, meets the surface separating the medium from air at an angle of 45^0 and is just not refracted. What is the refractive index of the medium?

Ans: **Snell's law:** The ratio of sine of angle of incidence (i) to the sine of angle of refraction (r) is a constant. This is called Snell's law.

$$\frac{\sin i}{\sin r} = \text{constant} \quad \text{or} \quad \frac{\sin i}{\sin r} = \mu_{21}$$

Here, n_{21} is refractive index of second medium with respect to first medium which is a constant for a given pair of media and for a given wave length of light.



Expression for refractive index of material of prism:
Consider a triangle prism ABC
Let the angle of incidence and angle of refraction of first face AB are i and r_1
The angle of incidence at second face AC be r_2 and angle of refraction or angle of emergence be e.
Here, The angle between emergent ray RS and direction of incident ray PQ is called angle of deviation δ.
From quadrilateral AQNR

$\angle A + \angle QNR = 180^0$ ...(i) ($\because$ angles at vetices Q and R are right angles)

From triangle QNR, $r_1 + r_2 + \angle QNR = 180^0$ ...(ii)

from Eq. (i) and (ii), $r_1 + r_2 = A$ ...(iii)

As total deviation δ is external angle in triangle QMR

$\delta = (i - r_1) + (e - r_2)$

$\delta = i + e - A$ ...(iv)

From Eq.(iv) it is clear that angle of deviation depends upon angle of incidence.
From the graph between angle of incidence (i) and angle of deviation (δ) as shown in figure except for $i = e$ the ray will have same deviation for two values of i and e

At minimum deviation D_m the refracted ray inside the prism is parallel to base BC.

When $\delta = D_m$ we have $i = e$ and $r_1 = r_2$

$\therefore$ from Eq. (iii) $2r = A$ or $r = \frac{A}{2}$

from Eq. (iv) $D_m = 2i - A$ or $i = \frac{A + D_m}{2}$

The refractive index of prism material with respect to surroundings is

$$\mu_{21} = \frac{\mu_2}{\mu_1} = \frac{\sin i}{\sin r} = \frac{\sin\left(\frac{A + D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$

$$\therefore \mu_{21} = \frac{\sin\left(\frac{A + D_m}{2}\right)}{\sin\left(\frac{A}{2}\right)}$$


(b) Angle of incidence $i = 45^0$
angle of refraction $r = 90^0$
refractive index $n = ?$
As the ray of light is travelling from denser towards rarer (air) medium

$$\mu = \frac{\sin r}{\sin i} = \frac{\sin 90^0}{\sin 45^0} = \frac{1}{\left(\frac{1}{\sqrt{2}}\right)} = \sqrt{2} = 1.414$$

10. **(a) Using a neat labelled diagram derive the mirror equation. Define linear magnification.**
(b) An object is placd at 5cm from a convex lens of focal length 15cm. What is the position and nature of the image?

Ans. Mirror equation is the relation between object distance (u) image distance (v) and focal length (f)

$$\frac{1}{v} + \frac{1}{u} = \frac{1}{f}$$



Derivation: Consider a concave mirror MPN of focal length f
Let an object AB is kept on the principal axis at a distance 'u' from the pole 'P' of the mirror. Consider three rays from A as shown in figure.
The ray AM parallel to principal axis after reflection passes through focus F.
The ray ACN passing through centre of curvature retraces its path after reflection.
The ray AP incident at pole 'P' is reflected back following the laws of reflection.
Now the point A' where all these rays meet is in the image of point 'A'. In the same way the image of point B is at B'.
Here for the object AB image $A'B'$ is formed at a distance v from the pole.
For paraxial rays MP is almost a straight line perpendicular to CP.
From similar triangles $A'B'F$ and MPF

$$\frac{B'A'}{PM} = \frac{B'F}{FP} \quad \text{or} \quad \frac{B'A'}{BA} = \frac{B'F}{FP} \quad (\because PM = AB) \quad ...(i)$$

Also as $\angle APB = \angle A'PB'$ the triangles $A'B'P$ and ABP are also similar.

$$\therefore \frac{B'A'}{BA} = \frac{B'P}{BP} \quad ....(ii)$$

From Eq.(i) and (ii)

$$\frac{B'F}{FP} = \frac{B'P}{BP} \quad ....(iii)$$

But $B'F = B'P - FP$

$\therefore$ Eq. (iii) becomes. $\frac{B'P - FP}{FP} = \frac{B'P}{BP}$

Now taking the cartesian sign convention

$B'P = -v, FP = -f$ and $BP = -u$

$$\frac{-v - (-f)}{-f} = \frac{-v}{-u} \quad \text{or} \quad \frac{v}{f} - 1 = \frac{v}{u}$$

$$\frac{v}{f} = 1 + \frac{v}{u} \qquad \therefore \frac{1}{f} = \frac{1}{v} + \frac{1}{u}$$

This relation is mirror equation.

Linear magnification: Linear magnification is defined as the ratio of height of the image to height of the object.

$$m = \frac{h'}{h} = -\frac{v}{u}$$

(b) Object distance $u = -5cm$
focal length $f = 15cm$
image distance $v = ?$

from lens formula, $\frac{1}{v} - \frac{1}{u} = \frac{1}{f}$

$$\frac{1}{v} + \frac{1}{5} = \frac{1}{15}$$

$$\frac{1}{v} = \frac{1}{15} - \frac{1}{5} = \frac{1-3}{15} = \frac{-2}{15} \qquad \therefore v = -7.5cm$$

Image is virtual.


రాజేష్‌రెడ్డి, సౌమ్య (ఫైల్ ఫొటో)

మానసిక ఒత్తిడితోనే భార్యాభర్తల ఆత్మహత్య?

- ఒకవైపు ఆర్థిక ఇబ్బందులు... మరో వైపు అవమాన భారం
- ఆస్తిలో వాటా ఇచ్చేందుకు రాజేష్‌రెడ్డి కుటుంబీకుల నిరాకరణ
- కిడ్నాప్ కేసు ఉపసంహరణకు సోదరుడి ససేమిరా
- నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిన దంపతులు
- బంధువులు దూరం పెట్టడంతో తీవ్ర క్షోభ
- మానసిక వైద్యుడి వద్ద చికిత్స
- భర్త జైలుకు వెళ్లిన సమయంలో లైంగిక వేధింపులు ఎదుర్కొన్న సౌమ్య?
- సూసైడ్‌నోట్‌లో ప్రస్తావన?
- భార్యభర్తల మధ్య ఎలాంటి విభేదాలు లేవంటున్న సౌమ్య కుటుంబసభ్యులు

(ఆంధ్రజ్యోతి-విశాఖపట్నం/మహారాణిపేట) వ్యక్తిగత సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, అవమాన భారం, మానసిక ఒత్తిడి తదితర కారణాలతోనే పిల్లలను చంపి తాము ఆత్మహత్యకు పాల్పడి వుంటారనే అభిప్రాయాన్ని సౌమ్య కుటుంబ సభ్యులు వ్యక్తంచేశారు. ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన రాజేష్‌రెడ్డి, అతని భార్య దేవిరెడ్డి గురుబాల అలియాస్ సౌమ్యలు గురువారం పిల్లలకు విషమిచ్చి తాము ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించగా సౌమ్య తల్లిదండ్రులు, ఆమె మేనమామ, సోదరి ఇతర బంధువులు శుక్రవారం మార్చురీ వద్దకు వచ్చారు. రాజేష్, సౌమ్య మరణానికి గల కారణాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సౌమ్య తల్లిదండ్రులు గురుస్వామి, భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బుధవారం రాత్రి రాజేష్‌రెడ్డి ఫోన్‌లో అతని తల్లితో మాట్లాడాడని, తర్వాత మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్టు భావిస్తున్నామన్నారు. గురువారం తెల్లవారుజామున సౌమ్య 'వుయ్ ఆర్ కమిటెడ్ సూసైడ్..గుడ్‌బై' అంటూ తన సోదరి గురుప్రియకు వాట్సాప్‌లో మెసేజ్ పంపిందన్నారు. గురుప్రియ గురువారం సాయంత్రం సౌమ్య పంపిన మెసేజ్ చూసిందన్నారు. దీంతో కంగారుపడి వెంటనే ఆరిలోవ పోలీసులకు విషయాన్ని ఫోన్ ద్వారా తెలియజేసిందన్నారు. భార్యాభర్తలిద్దరూ అన్యోన్యంగానే వుండేవారని, ఎలాంటి విభేదాలు లేవన్నారు. వ్యక్తిగత, ఆర్థిక సమస్యలతోనే అఘాయిత్యానికి పాల్పడివుంటారని భావిస్తున్నామన్నారు. సౌమ్య మేనమామ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాజేష్‌రెడ్డి పెళ్లైనప్పటి నుంచి అద్దెకు ఇల్లు తీసుకుని వుండేవాడన్నారు. అతని అన్న శ్రీనివాస్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం చేస్తున్నాడని, అయితే రాజేష్‌కు ఆస్తి ఇచ్చేందుకు నిరాకరించినట్టు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో వున్నప్పుడు ఆస్తి ఇవ్వకపోగా సహాయం చేయాలని కోరినా నిరాకరించడంతో 2016 మార్చి 31న అతని కుమార్తెను కిడ్నాప్ చేశాడన్నారు. దీనిపై పోలీసులు కేసు పెట్టడంతో రాజేష్ రెండు నెలలపాటు జైలు శిక్ష అనుభవించాడన్నారు. బెయిల్‌పై బయటకువచ్చిన తర్వాత కిడ్నాప్ కేసు ఉపసంహరించుకోవాలని సోదరుడిని ఎన్నోసార్లు వేడుకున్నా ఫలితం లేకపోయిందన్నారు. ఆ కేసు త్వరలోనే విచారణకు వస్తుండడంతో శిక్ష పడితే తిరిగి జైలుకు వెళ్లాల్సి వుంటుందనే ఆందోళన రాజేష్‌రెడ్డిలో పెరిగిపోయిందన్నారు. దీనికితోడు కుటుంబసభ్యుల ఆదరణ కూడా లేకపోవడంతో కొద్దినెలల కిందట విశాఖ వచ్చి ఎలక్ట్రీషియన్‌గా జీవనం సాగిస్తున్నాడన్నారు. ఇప్పటికే తీవ్ర అవమానంతో సమాజంలో తలెత్తుకోలేకపోతున్న రాజేష్ తిరిగి జైలుకు వెళ్లాల్సి వస్తుందనే మానసిక ఒత్తిడికి గురవుతున్నాడని తెలిపారు. ఈ విషయమై ఒకసారి మానసిక వైద్యుడిని కలిసి చికిత్స కూడా పొందినట్టు తెలిపారు. గత నెల 29న తమ సొంత ఊళ్లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరయ్యాడన్నారు. ఆ సమయంలో తాము కలిసినా ఎలాంటి సమస్యలు చెప్పలేదన్నారు. ఆత్మహత్యకు పాల్పడడానికి ముందురోజు బుధవారం రాత్రి రాజేష్‌రెడ్డి అతని తల్లితో మాట్లాడిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకుని వుంటాడని అనుమానం వ్యక్తంచేశారు. అంతేకానీ భార్యాభర్తల మధ్య ఎలాంటి విభేదాలు లేవని రాజేష్ తన భార్య పిల్లలను బాగానే చూసుకునేవాడని తెలిపారు. కేవలం అతని తల్లిదండ్రులతో పాటు అన్న వేధింపుల కారణంగానే కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుందని, దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కిడ్నాప్ కేసుతో ఒత్తిడిలో ఉన్నారు

- గురుప్రియ, సౌమ్య సోదరి



అక్క ఎక్కువగా నాతోనే తన సమస్యలను చెప్పేది. నేను మెసేజ్‌ను సాయంత్రం చూసుకున్నా. బావగారు మా అక్కను బాగానే చూసుకునేవారు. ఈ కిడ్నాప్ కేసుతో తీవ్ర ఒత్తిడిలో వుండేవారు. ఒకసారి మానసిక వైద్యుని వద్ద చికిత్స కూడా తీసుకున్నారు.

సౌమ్య లైంగిక వేధింపులు ఎదుర్కొందా?

రాజేష్‌రెడ్డి భార్య సౌమ్య గతంలో లైంగిక వేధింపులు ఎదుర్కొందని, వాటిని తలచుకునే జీవితంపై విరక్తితో తనువు చాలించాలనే నిర్ణయానికి వచ్చిందనే అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. సౌమ్య రాసిన సూసైడ్ నోట్‌లో రాజేష్ జైలుకు వెళ్లినప్పుడు తనను ఎంతోమంది కామాంధులు లైంగికంగా వేధించారని రాసినట్టు ప్రచారం జరుగుతోంది. దీనివల్ల సౌమ్యను ఆమె తల్లిదండ్రులు కూడా అపార్థం చేసుకున్నారని, ఆమెను దూరంపెట్టారని దీనివల్ల ఆమె మానసికంగా కుంగిపోయినట్టు చెబుతున్నారు. రాజేష్‌పై పెట్టిన కిడ్నాప్ కేసు విచారణకు వస్తుండడం, కేసు ఉపసంహరణకు రాజేష్ సోదరుడు నిరాకరిస్తుండడంతో శిక్ష ఖరారైతే భర్త తిరిగి జైలుకు వెళ్లాల్సి వుంటుందని, అదే జరిగితే తిరిగి లైంగిక వేధింపులతోపాటు ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం వుందనే భయంతోనే రాజేష్, సౌమ్య కలిసి ఈ నిర్ణయం తీసుకుని వుంటారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పిల్లలను బాగానే చూసుకునేవాడు



మా అల్లుడు మా కుమార్తెను, పిల్లలను బాగానే చూసుకునేవారు. అల్లుడు తన కుటుంబం ఆస్తి గొడవలతో పాటు కేసు వేధింపుల కారణంగానే ఇంతటి ఘోరానికి పాల్పడి ఉంటారని భావిస్తున్నాను. ఈ ఆత్మహత్యలకు వారే బాధ్యత వహించాలి.

- భాగ్యలక్ష్మి (సౌమ్య తల్లి)

ఆత్మహత్యలకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి



నా అల్లుడు ఎప్పుడూ ఈ కేసు విషయంపైనే బాధపడుతుండేవాడు. ఆస్తి తగాదాలో అతని అన్న శ్రీనివాస్ మోసం చేయడంతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. వేధింపులకు గురిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

- గురుస్వామి, సౌమ్య తండ్రి

... మొదటి పేజీ తరువాయి

చదివేచప్పుడు లేకుండా అయిపోయింది. ప్రస్తుతం బిజినెస్‌మన్‌గా సరికొత్త అవతారమెత్తాడు. నగరంలో జెండా పాతడమే టార్గెట్ అంటూ ముందుకు అడుగేస్తున్నాడు. మహేష్‌బాబు బిజినెస్‌మన్ నమూనాను మక్కీకి మక్కీ అమలు చేయడానికి యత్నిస్తున్న ఆ మాజీ పోలీస్ అధికారి ఇప్పుడు పోలీస్ ఉన్నతాధికారుల దృష్టిలోకి వెళ్లాడు. స్మార్ట్ సిటీ..ఫ్రెండ్లీ సిటీ..పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన విశాఖ ప్రశాంతతకు మారుపేరు. రాష్ట్ర విభజన అనంతరం విశాఖ ప్రాధాన్యం మరింతగా పెరిగింది. పెరుగుతున్న నగరంతో పాటే భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. విద్య, వ్యాపార, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతుండడంతో అందరి దృష్టి ఇప్పుడు స్మార్ట్‌సిటీపైనే. భలే మంచి సమయం...మించిన రాదులే అనుకున్నాడో ఏమో కానీ, ఆ విశ్రాంత పోలీస్ అధికారి తన ఆలోచనలకు పదునుపెట్టాడు. ఉద్యోగంలో వుండగానే భారీగా వెనకేసుకున్న సదరు అధికారి తన సామ్రాజ్యాన్ని మరింత విస్తరించాలని ప్లాన్ వేశాడు. పైసా ఖర్చు పెట్టకుండా నగరంలో ఖరీదైన భూములను, ఇళ్లను చేజిక్కించుకోవాలన్న పన్నాగంతో ముందుకు కదిలాడు.

ఈ బిజినెస్‌మన్ యాక్షన్ ప్లాన్ తెలుసుకోవాలంటే ముందుగా సిట్ విచారణ గురించి కొంచెం తెలుసుకోవాలి. విశాఖలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములు, భూ రికార్డుల తారుమారు వ్యవహారాలపై

ఖాకీ మార్కు బిజినెస్!

విచారణ చేస్తున్న సిట్ అధికారులు మాన్సాస్ ట్రస్టు భూములు అన్యాక్రాంతమయ్యాయన్న సమాచారం మేరకు ఎలమంచిలి వెళ్లారు. అయితే రికార్డుల్లో పేరు నమోదైన వ్యక్తికి అసలు మాన్సాస్ అంటే కూడా తెలియదని నిర్ధారణ కావడంతో వెనుతిరిగారు. సిట్ బృందం వెనక్కు మళ్లిన కొద్దిగంటలకే సదరు విశ్రాంత సీఐ, ఓ రౌడీషీటరుతో కలిసి సిట్ విచారించిన వ్యక్తి వద్దకు వెళ్లాడు. తాము పోలీసులమని, విచారణలో బాగాగా కొన్ని సంతకాలు కావాలని చెప్పి సదరు వ్యక్తి వద్ద సంతకాలు తీసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సిట్ వెంటనే కదిలింది. ఉన్నతాధికారుల సూచన మేరకు బాధితుడిని తీసుకుని వెళ్లి ఎలమంచిలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించింది. అయితే సదరు స్టేషన్ ఎస్‌ఐ కేసు నమోదు చేయడానికి నిరాకరించినట్టు తెలిసింది. అయితే జిల్లా పోలీస్ ఉన్నతాధికారితో నగర పోలీస్ ఉన్నతాధికారి మాట్లాడిన తరువాత తప్పనిసరి పరిస్థితులలో సదరు ఎస్‌ఐ కేసు నమోదుచేశారని విశ్వసనీయ వర్గాల కథనం.

ఇదిలావుండగా విశాఖ నగరంలో రౌడీలు రెండు ముఠాలుగా చీలిపోయి వున్నారు. ఈ రెండు ముఠాలకూ మధ్య ఎంతోకాలంగా ఆధిపత్య పోరు నడుస్తోంది. ఒకటి అల్లిపురం బ్యాచ్‌గానూ, మరొకటి కైలాసపురం బ్యాచ్‌గానూ చీకటి సామ్రాజ్యంలో పేరుపొందాయి. ప్రస్తుతం ఒక వర్గానికి చెందిన ఇద్దరు రౌడీషీటర్లు పీడీ యాక్టు కింద కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నారు. మరో వర్గంలోని గ్యాంగ్ లీడర్ అనదగ్గ వ్యక్తి ఏడాది క్రితం జైలులోనే ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. అదే వర్గంలో తరువాత నాయకత్వ స్థానంలో వున్న వ్యక్తితో సదరు విశ్రాంత సీఐ రహస్యంగా సమావేశమయ్యాడు. పగలు, ప్రతీకారాలు పెట్టుకుని ఏం సాధిస్తారు? నా వెంట ఉండి, నేను చెప్పినట్టు చేస్తే...మీ జీవితాలు ఆనందమయమవుతాయంటూ చెప్పాడు. పోలీస్ అధికారిగా పనిచేసిన వ్యక్తి తోడుంటే కొండంత అండ అనుకున్న సదరు రౌడీషీటర్ వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. ఒక గ్రూపు సరేనంది. మరో గ్రూపును కూడా దారిలోకి తెచ్చుకుంటే డాన్ అవచ్చుననుకున్నాడో ఏమో వెంటనే సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిస్తున్న రౌడీషీటర్లను కలిసి మాట్లాడినట్టు తెలిసింది. ఎంతోకాలంగా కారాలూ, మిరియాలూ నూరుకుంటున్న రెండు గ్యాంగ్‌లనూ ఏకం చేసే ప్రయత్నాలు దాదాపుగా ఫలించాయని సమాచారం. 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ఒక ఉన్నతాధికారి వద్ద ఇదే విషయాన్ని ప్రస్తావించింది. ఆయన పరోక్షంగా మొత్తం విషయాన్ని నిర్ధారించారు. నగర పౌరులు బాధ్యతాయుతంగా అవసరమైతే ఫిర్యాదు చేసి బరిలో నిలబడాలన్న విజ్ఞప్తిని 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ఇవ్వడమే కాకుండా సామాజిక బాధ్యతగా భావించింది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6,8,9


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పై అధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు, వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పొదుపు పథకాలు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.


మిథునరాశి: (మే21-జూన్21): సమీక్షలకు అనుకూలం. గృహవసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. శుభవార్త అందుకుంటారు. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. జన సంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): అదనపు ఆదాయం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం.


కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సంతతి విషయాల్లో శుభప్రదం. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు. దూరంలోఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృంద కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీ రంగాల వారు కీలక పదవులు అందుకుంటారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): కొత్త స్నేహాలు చిగురిస్తాయి బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది. ప్రమోషన్లకు అనుకూలం.


మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): బృంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ





లైట్ అప్ 2018

ప్రపంచంలోనే అతి ఎత్తయిన బిల్డింగ్ బుర్జ్‌ఖలీఫా.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. 2018 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతూనే గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది.

- బుర్జ్‌ఖలీఫా వేదికగా జరిగిన కొత్త సంవత్సరం వేడుకల్లో 'లైట్ అండ్ సౌండ్ షో' పర్యాటకులకు వినోదం పంచింది.
- కొత్త సంవత్సరం అనగానే ఏ దేశంలో అయినా సాధారణంగా బాణాసంచా కాల్చి వేడుకలు జరుపుతారు. దానికి భిన్నంగా యూఏఈ మాత్రం దుబాయ్‌లో అదిరిపోయే లైటింగ్‌షోను ఏర్పాటు చేసింది.
- కొత్త సంవత్సరం వేడుకల కోసం దుబాయ్‌లోని బుర్జ్‌ఖలీఫా వద్ద యూఏఈ ఏర్పాటు చేసిన లైటింగ్ అండ్ సౌండ్‌షోకు అనేక ప్రత్యేకతలున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)స్థాపకులు షేక్ జాయేద్ బిన్‌కు నివాళిగా ఈ లైట్ అండ్ సౌండ్ షోను ఏర్పాటు చేశారు. 2018 సంవత్సరాన్ని 'ఇయర్ ఆఫ్ జాయెద్'గా యూఏఈ ప్రకటించింది.
- ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లైట్ అండ్ సౌండ్ షోగా గిన్నిస్ రికార్డులకెక్కింది.

ఈ షోకు 'లైట్అప్ 2018' అని పేరు పెట్టారు. ఈ షోను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ఐదు నెలల ముందు నుంచే సన్నాహాలు ప్రారంభించారు. మొత్తం 300 మంది నిపుణులు అన్ని రోజుల పాటు పరిశ్రమించి అద్భుతమైన లైటింగ్ దృశ్యాలను ఆవిష్కరించారు.

- ✧ లైట్అప్‌షోకు అవసరమైన వస్తువులను వివిధ దేశాల నుంచి తెప్పించారు.
- ✧ 7 కి. మీ. పొడవైన విద్యుత్ వైర్లను, 25 కి. మీ. పొడవైన తాళ్లను వాడారు.
- ✧ నేపథ్య సంగీతాన్ని దుబాయ్, కైరోల్లోని స్టూడియోల్లో రికార్డు చేశారు.
- ✧ 80 మంది సంగీత కళాకారులు పాల్గొన్నారు.

- బుర్జ్ ఖలీఫా బిల్డింగ్ మొత్తానికి లైట్‌షోతో ఏర్పాటు చేశారు.
- ఇది విస్తీర్ణంలో 20 ఫుట్‌బాల్ మైదానాలంత (సుమారు 27 ఎకరాలు) ఉంటుంది.
- ఇంతకు ముందు ఈ రికార్డు చైనాలోని ఐసీసీ బిల్డింగ్ పేరు మీద ఉంది.

నోరు తిరుగుతోందా?

How much wood, would a woodchuck chuck if a woodchuk, could chuck wood?




పొడుపు కథ

కాళ్లు లేవు గానీ నడుస్తుంది. కళ్లు లేవు గానీ ఏడుస్తుంది. ఏమిటది?



పజిల్ పూరించండి



పద్యం

నిండునదులు పారు నిలిచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : సెలయేరు వేగంగా ప్రవహించి అన్నింటినీ ధ్వంసం చేసినట్టే జ్ఞానం లేని వాడు ఆవేశంతో అన్ని పనులూ చెడగొడతాడు. వివేకవంతుడు నిండు నది వలె పనులు సక్రమంగా పూర్తి చేస్తాడు.

జంతర్ మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ణపయంరి ▶..............
2. భవంవై ▶..............
3. శ్చితార్నిథం ▶..............
4. ధుబంత్రులుమి ▶..............
5. కరాపోలుక ▶..............

ఆణిముత్యం

ఒర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తియ్యగా ఉంటుంది.



జతపరచండి

ఈ ప్రముఖులనూ, వారి స్మారక స్థలాలనూ జతపరచండి

1. మహాత్మాగాంధీ	ఎ. శక్తిస్థల్
2. జవహర్‌లాల్‌నెహ్రూ	బి. విజయ్‌ఘాట్
3. లాల్‌బహదూర్ శాస్త్రి	సి. రాజ్‌ఘాట్
4. ఇందిరాగాంధీ	డి. శాంతివనం
5. బాబూ జగ్జీవన్‌రామ్	ఇ. చైత్రభూమి
6. బి.ఆర్. అంబేద్కర్	ఎఫ్. సమతాస్థల్

పదాలు కనుక్కోండి

shoe
duck
doll
globe
block
green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d



జంబ్లింగ్ వర్డ్స్

1. LICPOE ____
2. IRF ____
3. RICME ____
4. MMCOISIONRE ____
5. SPINEORCT ____


దారి కనుక్కోండి




ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1. కుక్క
2. DOG
3. कुत्ता



నీడలు గుర్తించండి



జవాబులు

పజిల్ పూరించండి : 17 (కనుక్కోవాల్సిన సంఖ్య ఎదురుగా ఉన్న రెండు అంకెలను కూడాలి 9+8=17), **జతపరచండి:** 1 సి, 2 డి, 3 బి, 4 ఎ, 5 ఎఫ్, 6 ఇ. **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. POLICE, 2. FIR, 3. CRIME, 4. COMMISSIONER , 5. INSPECTOR, **పొడుపు కథ :** మేఘం, **జంతర్‌మంతర్ :** 1. పరిణయం, 2. వైభవం, 3. నిశ్చితార్థం, 4. బంధుమిత్రులు, 5. రాకపోకలు



తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: మార్చి 1 నుంచి 31 వరకు ఉన్నాయి
రూ.100: మార్చి 1 నుంచి 31 వరకు ఉన్నాయి
శ్రీనివాసమ్: మార్చి 1 నుంచి 31 వరకు ఉన్నాయి
రూ.300 దర్శనం: మార్చి 1 నుంచి 31 వరకు ఉన్నాయి
ఆర్జిత సేవలు: మార్చి 7వ తేదీన ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: జనవరి 24 వరకు ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ



సిటీ వెదర్ ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేరు	28.2	19.2
విమానాశ్రయం	28.6	15.0

శనివారం ఆకాశం నిర్మలంగా ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ శుక్రవారం ఉదయం 7.30కు వాల్తేరులో 71, ఎయిర్ పోర్టులో 81, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 55, ఎయిర్ పోర్టులో 60 శాతంగా నమోదైంది.

త్యాగరాజ కీర్తనలు ఎంతో మధురం

» నాదనిధి డాక్టర్ అన్నవరపు రామస్వామి

విశాఖ కల్చరల్, జనవరి 5: త్యాగరాజ కీర్తనలు మధురమని, వేలాది మంది కళాకారులు దేశవిదేశాల్లో త్యాగయ్య కీర్తనలు ఆలపించి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందారని ప్రముఖ సంగీత విద్వాంసులు, నాదనిధి డాక్టర్ అన్నవరపు రామస్వామి అన్నారు. శ్రీత్యాగరాజ స్వామి జయంతి సందర్భంగా శుక్రవారం కళా భారతి ఆడిటోరియంలోని త్యాగరాజ స్వామి మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని రామలక్ష్మణ,సీత విగ్రహాలకు పూల మాలవేసి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే తెలుగు భాష ఎంతో గొప్పదన్నారు. కళాభారతి అధ్యక్షులు, త్యాగరాజ ఆరాధన ట్రస్టు అధ్యక్షులు సీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ త్యాగరాజ ఆరాధనోత్సవాలు గత 25 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామన్నారు. అనేక మంది కళాకారులను ఈ వేదిక ద్వారా సంగీత లోకానికి పరిచయం చేశామన్నారు. కార్యదర్శి ఐవీఎల్ శాస్త్రి, ట్రస్టీ జీఆర్కే ప్రసాద్, సూరపనేని విజయ్‌కుమార్, గొల్లపూడి మారుతీరావు, పైడా కృష్ణప్రసాద్, డాక్టర్ పేరాల బాలమురళీకృష్ణ, వందలాది మంది కళాకారులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సంగీత కార్యక్రమంలో సద్గురు శ్రీత్యాగరాజ స్వామి విరచిత 'శ్రీరామ వైభవం' సప్త వీణా నాదసంగమంలో వీణ విద్వాంసులు ఎం.జోగులాంబ, ఎన్.కృష్ణవేణి, టి.పద్మిని, పి.పద్మరవిశంకర్, ఆర్.మాధురీదేవి, బీకేడీ ప్రసాద్, సాయం శ్రీలతల కచేరీలో పలు కృతులు అందర్నీ అలరించాయి. డాక్టర్ మండపాక నాగలక్ష్మి మృదంగం, ఘటంపై కేవీ రామకృష్ణ, తాళంలో సాయి ప్రశాంతి, సాయి సంతోషి వాద్య సహకారం అందించారు.



రామస్వామిని సత్కరిస్తున్న దృశ్యం

నేవల్ స్టాఫ్ వైస్ చీఫ్ విశాఖ సందర్శన



అధికారులతో సమీక్ష జరుపుతున్న నేవల్ స్టాఫ్ వైస్ చీఫ్ వైస్ అడ్మిరల్ అజిత్‌కుమార్

విశాఖపట్నం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రక్షణ శాఖకు చెందిన నేవీ హెడ్ క్వార్టర్స్ నుంచి నేవల్ స్టాఫ్ వైస్ చీఫ్ వైస్ అడ్మిరల్ అజిత్ కుమార్ రెండు రోజుల పర్యటనకు శుక్రవారం విశాఖపట్నం వచ్చారు. ఆయన తూర్పు నౌకాదళం ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ కరంబీర్ సింగ్‌ను కలిసి పలు అంశాలపై చర్చించారు. ఇతర ఉన్నతాధికారులతోను సమావేశమయ్యారు. హిందూస్థాన్ షిప్‌యార్డును శనివారం సందర్శించనున్నారు.

విద్యతోనే వ్యక్తి వికాసం

సింధియా, జనవరి 5: విద్యతోనే వ్యక్తి వికాసం సాధ్యమని జీవీఎంసీ వర్క్స్ ఇన్‌స్పెక్టర్ ఉషారాణి పేర్కొన్నారు. కాకరలోవ, మల్కాపురంలలో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వం చేసదుతున్న అభివృద్ధి పనులు జీవీఎంసీ అధికారులు వివరించారు.



టీడీపీ హయాంలోనే పేదల సంక్షేమం

» జన్మభూమి సమావేశంలో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

ఆర్పీపేట, జనవరి 5: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు టీడీపీతోనే సమర్ధ వంతమైన సంక్షేమ పథకాలు అందించబడతాయని ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు పేర్కొన్నారు. జీవీఎంసీ 41వ వార్డు పరిధి ఐటీఐ జంక్షన్ వద్ద శుక్రవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో గణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. లోటు బడ్జెట్ ఉన్న కష్ట కాలంలో కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆదర్శ ఆంధ్రప్రదేశ్‌గా అన్నింటా ముందు నిలబెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నగరంలో ప్రభుత్వ స్థలాలు, కొండలపై నివాసం ఉంటున్న పేదలందరికీ ఉచితంగా పట్టాలను పంపిణీ చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పించన్లు, నిత్యావసర వస్తువుల పంపిణీలో పారదర్శకత, రైతుల రుణాల మాఫీ తదితర అభివృద్ధి కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిగా పాల్గొన్న వుడా వీసీ బసంత్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సహకారంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. స్మార్ట్ సిటీ నేపథ్యంలో నగరాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. .అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. నూతనంగా విడుదలైప రేషన్ కార్డులు, పింఛన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. వార్డు పరిధి ఆశవానిపాలెం, సిద్దార్ధనగర్, తుమ్మడిపాలెం, సుభాష్‌నగర్ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు, వృద్ధులు హాజరు కావడంతో జన్మభూమి వేదిక కిక్కిరిసింది. వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులు చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పెంటకోట త్రినాధరావు, పోతల నాయుడు, కుట్టా కార్తీక్, పెంటకోట అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణబాబు


ఫ్లైఓవర్ నిర్మాణం కోసం మార్కింగ్ చేస్తున్న దృశ్యం

ఎన్ఏడీ ఫ్లైఓవర్ నిర్మాణానికి మార్కింగ్

ఎన్ఏడీ జంక్షన్, జనవరి 5: ఎన్ఏడీ జంక్షన్‌లో నిర్మించనున్న ఫ్లైఓవర్ నిర్మాణం కోసం మార్కింగ్ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి.ఫ్లైఓవర్ నిర్మాణం కోసం మూడు నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. కాగా ప్రస్తుతం ఫ్లైఓవర్ నిర్మాణం కోసం మార్కింగ్ పనులు చేపడుతున్నారు.

త్వరలో ఫ్లైఓవర్ నిర్మాణం పనులు ప్రారంభం కానున్నాయి.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి


ప్రతిజ్ఞ చేస్తున్న టీడీపీ నాయకులు

శ్రీహరిపురం, జనవరి 5: రాష్ట్రప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలే ధ్యేయంగా పనిచేస్తున్నదని మాజీ కార్పొరేటర్ శీరం పైడిరాజు అన్నారు. 46వ వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత జన్మభూమిలో ప్రజల వద్ద నుంచి స్వీకరించిన వినతిపత్రాలకు న్యాయం జరిగిందని అన్నారు. ప్రజలందరూ రాష్ట్రప్రభుత్వం అమలుచేసే ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అనేక మంది ప్రజలు ఈ జన్మభూమి కార్యక్రమాలలో పాల్గొని పలు వినతిపత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో 46వ వార్డు టీడీపీ అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు, బర్రె సూర్య ప్రకాశ్, ఆంజనేయస్వామి ఆలయం ట్రస్టీ చైర్మన్ కొత్తపల్లి ప్రభావతి పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ జలసిరిపై సమీక్ష

విశాఖపట్నం, జనవరి 5: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్‌టీఆర్ జలసిరి పథకంలో భాగంగా రైతులకు రాయితీపై ఇస్తున్న సోలార్ పంప్‌సెట్లపై శుక్రవారం ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. నెడ్‌క్యాప్ (ఎన్ఆర్ఈడిసిఏపి) వైస్ చైర్మన్ ఎండీ ఎం.కమలాకర బాబు, ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ఎంఎం నాయక్, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ హెచ్.వై.దొర ఆధ్వర్యంలో జరిగిన సమీక్షలో ఛానల్ పార్టనర్స్ మరియు సప్లయర్స్ పాల్గొన్నారు. హెచ్.వై.దొర మాట్లాడుతూ ఏపీఈపీడీసీఎల్ పరిధిలో ఇప్పటి వరకూ 4,100 మంది రైతులు సోలార్ పంప్‌సెట్లకు చెల్లింపులు జరిపారని, ఇప్పటివరకూ 2,721 సోలార్ పంప్‌సెట్లు అమర్చామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 31 తేదీలోపు పూర్తి చేయాలని సోలార్ ఛానల్ పార్టనర్స్‌ను నెడ్‌క్యాప్ ఎండి ఎం.కమలాకరబాబు ఆదేశించారు. ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ మాట్లాడుతూ త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన సహకారాన్ని సోలార్ ఛానల్ పార్టనర్స్‌కి అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్లు బొడ్డు శేష కుమార్, టీవీఎస్ చంద్రశేఖర్, సోలార్ అండ్ కమర్షియల్ జనరల్ మేనేజర్ డి.సుమన్ కళ్యాణి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏపీఈపీడీసీఎల్ సీఎండి హెచ్.వై.దొర.

ఫిబ్రవరి 16 నుంచి కరాటే పోటీలు

విశాఖపట్నం, జనవరి 5 : విశాఖ బుడోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెల 16 నుంచి 16వ ఆలి ఒడియా బుడోకాన్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ సుమన్ కప్-2018 పోటీలను నిర్వహిస్తున్నట్టు వెల్ఫేర్ గ్రూప్స్ అధినేత మళ్ల విజయ్‌ప్రసాద్ తెలిపారు. ద్వారకానగర్‌లో గల ఓ హోటల్‌లో శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మళ్ల విజయప్రసాద్, ఆర్గనైజేషన్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ బి.రఘు మాట్లాడుతూ స్వర్ణభారతి స్టేడియంలో ఫిబ్రవరి 16 నుంచి 18వ తేదీ వరకు పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పోటీలను ప్రముఖ సినీనటుడు, బీకేఐ చైర్మన్ సుమన్ ప్రారంభిస్తారన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

» డెబ్రిస్‌తో పూడుకుపోయిన డ్రైనేజీలు

ఎన్ఏడీ కొత్తరోడ్డు దరి బుచ్చిరాజుపాలెం ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న డ్రైనేజీలు జామ్ అయ్యాయి. రోడ్డుకు ఇరువైపులా భవనాలు నిర్మించే వారు. పాత భవనాలను తొలగించేవారు డెబ్రిస్‌ను డ్రైనేజీల్లో పడేయడంతో ఇవి జామ్ అయ్యాయి. దీంతో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన మురుగు, వ్యర్థాలు దిగువకు పోయేందుకు వీలులేకుండా ఉంది. నెలరోజులుగా ఇదే పరిస్థితి. నిల్వఉన్న మురుగు నుంచి విపరీతమైన దుర్వాసన వెలువడుతున్నది. దోమలు వృద్ధి చెంది స్థానికులను బాధిస్తున్నాయి. దీనిపై చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అధికారులకు రెండు మార్లు విజ్ఞప్తి చేశాం. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

-చిన్నారెడ్డి, బుచ్చిరాజుపాలెం

» డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి

గోపాలపట్నం దరి శ్రీరామ్ నగర్ 1,2 బ్లాకులకు సిమెంట్ కాంక్రీట్ డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి. గోతులుగా ఉన్న కాల్వల్లో ఎక్కడికక్కడే మురుగు నిలిచిపోయి ఉండటం వల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. శ్రీరామ్‌నగర్‌కు ఆరు బ్లాకులు ఉండగా అందులో నాలుగు బ్లాకులకు క్రమ పద్ధతిలో డ్రైనేజీలు ఏర్పాటు చేశారు. ఒకటి, రెండు బ్లాకులకు మాత్రం వీటిని ఏర్పాటు చేయలేదు. ఈ బ్లాకుల మధ్య మురుగు నిల్వ ఉండిపోయి దుర్వాసన వెలువడుతున్నది. దోమలు వృద్ధి చెంది స్థానికులను ఇబ్బంది పెడుతున్నాయి. జీవీఎంసీ అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

-శ్రీను, శ్రీరామ్‌నగర్

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

నేడు వెంకటాపురంలో జన్మభూమి

గోపాలపట్నం, జనవరి 5: నగర పరిధి 66వ వార్డు వెంకటాపురం గ్రామంలో మూడుగుళ్ల కూడలి వద్ద శనివారం మధ్యాహ్నం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరగనుంది. కార్యక్రమానికి పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు హాజరుకానున్నారు.

గాజువాక
నియోజకవర్గం

గాజువాక - కూర్మన్నపాలెం - అక్కిరెడ్డిపాలెం - ఉక్కుటౌన్‌షిప్
ఉక్కునగరం - పెదగంట్యాడ

సంక్రాంతి సంబరాలు



పెదగంట్యాడ, జనవరి 5: వర్తకసంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక వర్తకసంఘం అధ్యక్షుడు తిప్పల చినఅప్పారావు విచ్చేసి కళాశీలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంగరాజు, ఆనందరావు, వెంకటేష్, నాగేశ్వరరావు, సూర్య, చిన్నారావు పాల్గొన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

నీటి సరఫరా సామర్థ్య పెంచాలి

జీవీఎంసీ 52వ వార్డు పరిధి బాలచెరువు గ్రామానికి కొళాయిల ద్వారా నీటి సరఫరా సామర్థ్యాన్ని పెంచాలి. కొళాయిల నుంచి తక్కువ ప్రెజర్‌తో అరగంటపాటు మాత్రమే నీరు వస్తున్నది. ఇది స్థానికుల నీటి అవసరాలకు సరిపోవడం లేదు. నెల రోజులుగా ఇదే పరిస్థితి. బాలచెరువు నిర్వాసిత కాలనీలోని అన్ని వీధులకు ఇదే పరిస్థితి. ఇంట్లో మున్సిపల్ కొళాయి ఉన్నా వీధిలో ఉన్న గొట్టపుబావుల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకోవలసిన పరిస్థితి వచ్చింది. జీవీఎంసీ తాగునీటి సరఫరా విభాగం అధికారులకు పిర్యాదు చేశాం. సంబంధిత అధికారులు దీనిపై సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

పాలిశెట్టి మాధవి, బాలచెరువు

రోడ్డుకప్పేసిన పిచ్చిమొక్కలు

గంగవరం నుంచి యారాడ వెళ్లే ఘాట్ రోడ్డులో ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు రోడ్డు కప్పేశాయి. అనేక మలుపులో ఉన్న ఈ రోడ్డులో మలుపుల వద్ద మరీ ఎక్కువగా పెరిగి పోయాయి. అధికారులు చర్యలు తీసుకోవాలి

బడి సురేష్‌బాబు, గంగవరం

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413

సినిమా గైడ్

కన్య : ఎంసీఏ
శ్రీకన్య: టూ కంట్రీస్
హెవెన్: రాజా ది గ్రేట్
విశేష్: ప్రోజెక్ట్ జెడ్;
లక్ష్మి: జుమాంజీ (వెల్‌కం టూది జంగిల్)
లక్ష్మీకాంత్: ప్రాజెక్ట్ జెడ్
మోహిని(70ఎంఎం): టైగర్ జిందాహై
మోహిని (35 ఎంఎం): హలో
మోహిని (మినీ): జుమాంజీ
అరుణ(పెదగంట్యాడ): హలో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): ఎంసీఏ
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): ఎంసీఏ
ఎస్‌టీబీఎల్ స్క్రీన్1: హలో
స్క్రీన్2: ఎంసీఏ
స్క్రీన్3: హలో

టీడీపీ పాలనలోనే రాష్ట్రాభివృద్ధి

జన్మభూమి సభలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

పెదగంట్యాడ, జనవరి 5: టీడీపీ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం 51, 52వవార్డుల జన్మభూమి- మాఊరు కార్యక్రమం నెల్లిముక్కు రామాలయం వద్ద నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరేందుకే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. చంద్రన్న బీమా, హౌసింగ్ స్కీమ్‌లను ప్రజలకు వివరించారు. కొత్తగా మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులు ప్రజలకు అందజేశారు. రెండు వార్డులలో ఇప్పటివరకు సుమారు 200మందికి చంద్రన్నబీమా అందజేశామన్నారు. ప్రభుత్వ స్థలంలో వంద గజాల లోపు ఇళ్లు నిర్మించుకున్న వారికి 296జీవోతో 2,351 పట్టాలు ఇచ్చామని, మిగిలినవి సర్వేని ర్వహించి త్వరలోనే అందజేస్తామన్నారు. కొత్తగా 624 రేషన్‌కార్డులు అందజేశామని పేర్కొన్నారు. షీలానగర్‌లో ఈఎస్‌ఐ ఆస్పత్రి నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆఫ్ లేబర్ డిపార్ట్‌మెంట్ నీరద్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులందరూ ఈఎస్‌ఐ, ఈపీఎఫ్ కలిగి వుండాలని కార్మికులకు సూచించారు. జోనల్‌కమిషనర్ సోమన్నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీకార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, పప్పు రాజారావు, పులి వెంకటరమణారెడ్డి, ఏఎంహెచ్‌వో జయరామ్, తహసీల్దారు పార్వతీశ్వరరావు, ఏఎస్‌వో భీమశంకరరావు, నేతలు కోన చినఅప్పారావు, గోలీ శంకరరావు, బీ అప్పారావు, దొమ్మేటి అప్పారావు, జిత్తిక రాజు, పెరుమాళ్ళు, పెద్దాడ సోమునాయుడు, నమ్మి అప్పారావు, మొల్లి పెంటిరాజు, ఉగ్రం, సూరిబాబు, అరుణకుమారి, అన్ని విభాగాల అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.





జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, సభలో పాల్గొన్న ప్రజలు

వినతుల వెల్లువ

గంగవరం పోర్టు రోడ్డులో వున్న డంపింగ్ యార్డును తరలించాలని, 52వవార్డులో వున్న ప్రధాన గెడ్డను, శ్మశానవాటికను అభివృద్ధి చేయాలని కోరుతూ కాంగ్రెస్‌పార్టీ నియోజక వర్గ నేతలు మంత్రి శంకరనారాయణ, జెర్రిపోతుల ముత్యాలు, మూర్తి, రమణ, పోలారావు, సతీష్ విన్నవించారు. హెచ్‌బీ కాలనీలో వున్న పార్కును అభివృద్ధి చేయాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. దళితుల ఏబీసీడీ వర్గీకరణను చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని సంఘం సభ్యులు మార్టుపూడి పరదేశి, కాకినాడ పెంటారావు, కనకరాజు వినతిపత్రం అందజేశారు. హెచ్‌బీ కాలనీలో కమ్యూనిటీహాల్ నిర్మించాలంటూ కాలనీసంఘం సభ్యులు కణితి అప్పలరాజు, ఆచారి, రేవతి, ఈశ్వరరావు కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.

నేడు అగనంపూడిలో జన్మభూమి...

అగనంపూడి: జీవీఎంసీ 56, 57వార్డులకు సంబంధించి శనివారం పెదమడకలోని మినీ కల్యాణమండపం వద్ద జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు టీడీపీ నాయకులు బలిరెడ్డి నాగేశ్వరరావు, చిత్తా కనకరాజు తెలిపారు.

కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జెడ్సీ సోమన్నారాయణ, అన్ని శాఖల అధికారులు హాజరవుతున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి రెండు వార్డుల ప్రజల హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకురావాలని వారు విజ్ఞప్తి చేశారు.

సర్కిల్-3కి 2600 కొత్త రేషన్‌కార్డులు మంజూరు

జన్మభూమి సభల్లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ

అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం

గాజువాకటౌన్, జనవరి 5: జీవీఎంసీ సర్కిల్-3 పరిధికి 2600 కొత్తరేషన్ కార్డులు మంజూరయ్యాయి. వీటిలో ఒక్క గాజువాక నియోజకవర్గానికి 1800 రేషన్ కార్డులు మంజూరు కాగా మిగతా 800 రేషన్ కార్డులు పశ్చిమ, పెందుర్తి నియోజకవర్గాలకు మంజూరయ్యాయి. మూడురోజులుగా జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నారు. కాగా కొత్త రేషన్‌కార్డుల కోసం గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు వార్డుల్లో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో కార్డులు పొందవచ్చని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు.

అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

ఎక్కడా రేషన్ కార్డు లేని అల్పాదాయ వర్గానికి చెందిన వారు జన్మభూమి కార్యక్రమంలో రేషన్ కార్డుకోసం దరఖాస్తు చేసుకోవచ్చని సర్కిల్-3 ఏఎస్‌వో భీమశంకర్ పేర్కొన్నారు. సొంతగ్రామాల్లో రేషన్ కార్డు ఉన్నప్పటికీ మరో రేషన్ కార్డుకోసం కొత్తగా దరఖాస్తుచేసుకుంటున్నారని అటువంటి దరఖాస్తులు రద్దవుతాయని తెలిపారు. రేషన్‌కార్డుదరఖాస్తుతో బాటు ఆధార్‌కార్డు జెరాక్స్ జతచేయాలని స్పష్టంచేశారు. కొత్తరేషన్ కార్డులకోసం దరఖాస్తులు స్వీకరించేందుకు జన్మభూమి కార్యక్రమంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటుచేస్తున్నట్టు తెలిపారు.



వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీల

అగనంపూడి, జనవరి4: జీవీఎంసీ 56వార్డు పరిధి అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీ పెదమడకలో జీవీఎంసీ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న జన్మభూమి- మాఊరు కార్యక్రమంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా పినమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను ఏర్పాటు చేశారు. అలాగే బహిరంగ మల మూత్ర విసర్జనపై వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలిపొందిన విజేతకుల బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఏఈ మీనా మాట్లాడుతూ జన్మభూమి- మాఊరు కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గూర్చి వివరించారు. శానటరీ ఇన్‌స్పెక్టర్ బీవీ. రామారావు, ఎం.వెంకటరావు, కొండబాబు, ఈశ్వరరావు, ఎస్‌వీఎస్ రాజు, స్థానిన నాయకులు బలిరెడ్డి నాగేశ్వరావు, గంతకోరు అప్పారావు, అండిబోయిన మంగరాజు, జీవీఎంసీ బృందం సభ్యులు వెంకటరావు, సురేశ్, అప్పారావు, వీరుబాబు, నర్సింగరావు, కృష్ణ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్‌లో యువతరంగ్ వేడుకలకు ఏర్పాట్లు

అగనంపూడి, జనవరి 5: దువ్వాడ విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నుంచి రెండు రోజులపాటు యువతరంగ్ 2 కే-18 నిర్వహించనున్నట్టు సంస్థ ఛైర్మన్ లావు రత్తయ్య తెలిపారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను, వెలికతీయడం, కమ్యూనికేషన్, మార్కెటింగ్ స్కిల్స్‌తో పాటు న్యాయకత్వ లక్షణాలు పెంపొందించాలన్న ఉద్ధేశంతో యవతరంగ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆయన తెలిపారు. ఈసందర్భంగా 15 రోజులుగా విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహిస్తున్నారు. పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50 ఇంజనీరింగ్ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పోటీలను నిర్వహిస్తున్నారు. పోటీల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబర్చారు. పోటీల్లో విజేతలకు సుమారు రూ. 5 లక్షల విలువచేసే బహుమతులను అందిచనున్నట్టు ఆయన పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగే వేడుకులకు రాష్ట్ర వ్యాప్తంగా గల వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి సుమారు 15 వేల మంది విద్యార్థులు హజరయ్యే అవకాశం వుందన్నారు. యువతరంగ్ కార్యక్రమంలో భాగంగా రెండో రోజూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి అవార్డులను అందించనుమన్నారు.



ముగ్గుల పోటీల్లో విద్యార్థులు.

వేడుకలకు ప్రముఖుల హాజరు..

యువతరంగ్ పురస్కరించుకొని రెండు రోజుల పాటు జరిగే వేడుకులకు ప్రముఖులు హజరు కానున్నారు. స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ వేణుగోపాలరావు, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ సత్యవరప్రసాద్, హజరై విద్యార్థులను ఉద్ధేశించి మాట్లాడనున్నారు. అలాగే సినిమా హీరో సందీప్ కిషన్, నటుడు హర్షవర్ధన్ (అమృతంఫేం) డైరెక్టర్ అనీల్ రావిపూడి, ఐఎన్‌ఎస్ కర్ణ కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ వరుణ్‌సింగ్, పారా అథ్లెటిక్స్ కోచ్ సత్యనారాయణ, రియో పారాలింపిక్స్ మెడల్ విజేతవరుణ్‌భాటీ, సినీ గాయకుడు ధనంజయ్, గాయని గీతామాధురి పాల్గొననున్నట్లు యవతరంగ్ కన్వీనర్ డాక్టర్ మధుసూధన్ రావు తెలిపారు.

సేవ్ డెమొక్రసీ సదస్సు రేపు

ఆశీల్‌మెట్ట, జనవరి 5: పట్టుదల ఉంటే ఆర్థిక పరిస్థితులు మనిషి అభ్యున్నతికి అడ్డు కావని పుంజల శివశంకర్ నిరూపించారని కాంగ్రెస్ నాయకుడు బొలిశెట్టి సత్యన్నారాయణ అన్నారు. శుక్రవారం హోటల్ మేఘాలయలో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 7న ఉడా చిల్డ్రన్స్ థియేటర్‌లో శివశంకర మెమోరియల్ కమిటీ ఆధ్వర్యంలో 'సేవ్ కాన్‌స్టిట్యూషన్ సేవ్ డెమొక్రసీ'పై కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ఎం.శరత్‌యాదవ్, శివశంకర్ సతీమణి లక్ష్మీబాయి కూడా హాజరవుతున్నట్లు తెలిపారు.

ఏయూలో ఎస్సీ, ఎస్టీ ఆచార్యుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీచేయాలి

ఎంవీపీ కాలనీ: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ ఆచార్యుల బ్యాక్‌లాగ్ పోస్టులను తొలుత భర్తీ చేయాలని, తర్వాతే జనరల్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏయూ ఎస్సీ, ఎస్టీ, బీసీ నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్‌అధ్యక్షుడు డాక్టర్ టి.షారోన్‌రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయనో ప్రకటన విడుదల చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ విధానాలను తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు. 2014లో జరిగిన అక్రమ నియామకాల వల్ల రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ విధానాలకు తూట్లు పొడిచారని, ఈసారి అటువంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా చూడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, ఏయూ అధికారులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కొత్త రేషన్ కార్డుల్లో అడ్రస్ లేక తిప్పలు

ఆరిలోవ: ప్రభుత్వం కొత్త లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరు చేయడంతో అంతా సంతోషించారు. చాలామందికి ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి సభల్లో వాటిని అందజేస్తుండంతో ఆనందిస్తున్నారు. అంతాబాగానే ఉన్నా కొన్ని కార్డులపై పేరు తప్ప అడ్రస్, ఫోన్ నంబర్ లేకపోవడంతో అవి ఎవరికి ఇవ్వాలో అర్థంకాక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఉదాహరణకు గ్రేటర్ మూడో వార్డులోని లబ్ధిదారులకు 350 కార్డులు మంజూరయ్యాయి. వీటిని ఈనెల 7వ తేదీన ఆదివారం జరగనున్న సభలో పంపిణీ చేయాల్సిఉంది. కానీ కార్డులపై లబ్ధిదారుని పేరు తప్ప అడ్రస్, ఇతర వివరాలు ఏవీ లేవు. దీంతో కేవలం పేరుతో లబ్ధిదారుల్ని ఎలా గుర్తించాలో అర్థంకాక అధికారులు సతమతమవుతున్నారు. ఆదివారం హనుమంతవాక సమీపం సంజయ్ గాంధీ కాలనీలోని సామాజిక భవనంలో జన్మభూమి సభ జరగనుందని, వార్డు నుంచి దరఖాస్తు చేసుకున్న వారు ముందుగానే వచ్చి తమ కార్డును గుర్తించాలని సూచిస్తున్నారు.

మతిస్థిమితం లేనివ్యక్తి హల్‌చల్

ఆరిలోవ: మతిస్థిమితం లేని ఓ వ్యక్తి హనుమంతవాక జంక్షన్‌లో శుక్రవారం హల్‌చల్ చేశాడు. ఇష్టానుసారం ప్రవర్తించడమేకాక పాదచారులపై రాళ్లు రువ్వాడు. దీంతో స్థానికులు అతన్ని పట్టుకుని ఆరిలోవ పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి అతన్ని స్వాధీనంలోకి తీసుకున్నారు. సదరు వ్యక్తి మద్యం మత్తులో ఉండడంతో స్టేషన్‌కి తరలించారు. మద్యం మత్తులో ఉండడంతో ఇతని వివరాలు తెలియలేదు.

'కంబాలకొండ' నివాసితులకు పట్టాలు

జన్మభూమి సభలో ఎమ్మెల్యే వెలగపూడి ప్రకటన

ఆరిలోవ: కంబాలకొండ వాలు ప్రాంతాన్ని ఆక్రమించి ఇళ్లుకట్టుకున్న వారికి త్వరలో పట్టాలు ఇచ్చే ప్రయత్నం జరుగుతోందని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం 338 జీవో జారీ చేసిందని, ఈ జీఓ మేరకు అటవీ భూమిలో ఇళ్లపై సర్వే జరగనుందని చెప్పారు. గ్రేటర్ రెండో వార్డు దుర్గాలమ్మ గుడి వద్ద కల్యాణ మండపంలో మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'జన్మభూమి-మావూరు' సభలో ఆయన ప్రసంగించారు. నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా ప్రభుత్వ భూముల్లో నివాసితుల ఇళ్ల క్రమబద్ధీకరణ అని చెప్పారు. కంబాలకొండ అటవీ ప్రాంతంలోనూ పలువురు నివాసితులు ఉన్నారని గుర్తించి ప్రభుత్వం జీవో జారీచేసిందన్నారు. అయితే కొత్తగా ఎవరు నిర్మాణాలు చేయరాదని, అటువంటి వాటిని అనుమతించమని చెప్పారు.



డ్వాక్రా మహిళలకు సమాధానం చెబుతున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

వంద గజాల వరకు స్థలం క్రమబద్ధీకరణ ఉంటుందన్నారు. వార్డులో ప్రస్తుతం 504 పింఛన్లు ఉన్నాయని, కొత్తగా 677 మందికి పింఛన్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అనంతరం చంద్రన్న కానుకలను అందించారు. సభలో కొందరు డ్వాక్రా మహిళలు తమ అకౌంట్లలో డబ్బులు పడలేదని అనగా అందరి అకౌంట్లలో డబ్బులు పడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో చినగదిలి తహసీల్దార్ భాస్కరరెడ్డి జెడ్పీ సత్యవేణి, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి చోడే వెంకటపట్టాభిరామ్, మాజీ డిప్యూటీ మేయర్ మళ్ల అప్పలరాజు, బొట్టా వెంకటరమణ, గాడి సత్యం తదితరులు పాల్గొన్నారు.



ప్రజాబ్యాలెట్ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

డీసీఐ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా బ్యాలెట్

మద్దిలపాలెం/ఆరిలోవ/విశాలాక్షినగర్: డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు, అనుబంధ సంఘాలు శుక్రవారం నియోజకవర్గంలోని పలుప్రాంతాల్లో ప్రజాబ్యాలెట్ నిర్వహించాయి. మద్దిలపాలెం బస్టాండ్ వద్ద ఉదయం నుంచి సాయంత్రం జరిగిన ప్రజాబ్యాలెట్‌లో దాదాపు 20 వేలమంది ప్రైవేటీకరణను వ్యతిరేకించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు వంశీకృష్ణశ్రీనివాస్, తైనాల విజయకుమార్, మళ్ల విజయప్రసాద్, కంపాహానోక్ తదితరులు సంఘీభావం తెలిపారు. సీపీఐ నగర కార్యదర్శి గంగారావు తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. ఆచార్యులు చలం, నిర్మల, సీపీఎం, సీపీఐ నాయకులు పాల్గొన్నారు. గ్రేటర్ 1, 2, 3, 6వ వార్డుల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రజాబ్యాలెట్ జరిగింది. మొత్తం 13 ప్రాంతాల్లో ప్రజల నుంచి ప్రభుత్వ నిర్ణయంపై అభిప్రాయాన్ని కోరారు. ఆరిలోవలో ఐద్వా నాయకురాలు రంగమ్మ, సీఐటీయూ నాయకులు శంకర్, కుమార్, నాయుడు పాల్గొన్నారు. విశాలాక్షినగర్‌లో సీఐటీయూ స్టీల్ ప్లాంట్ నాయకులువానపల్లి రవికుమార్, జింక్ నాయకుడు పిట్ట నారాయణమూర్తి, బీఎస్ఎన్ఎల్ నాయకులు జి.ఎస్.ఎన్.రాజు పాల్గొన్నారు.

మాక్స్ షోరూమ్ ప్రారంభం

ఆశీల్‌మెట్ట, జనవరి 5: వస్త్ర ప్రియుల కోసం విశాఖ నగరంలో మూడో షోరూమ్‌ను ఏర్పాటు చేశామని మాక్స్ ఏరియా మేనేజర్ అశ్వనీకుమార్ అన్నారు. శుక్రవారం వీఐపీ రోడ్డులో మాక్స్ షోరూమ్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విశాఖనగరంలో దేశంలో 200 వరకూ షోరూమ్‌లు ఉన్నాయన్నారు. ప్రత్యేక యూనిక్ దుస్తులతోపాటు మహిళలకు, పురుషులకు అవసరమైన అన్ని రకాల దుస్తులు పిల్లలకు రెడీమేడ్ దుస్తులు తమ షోరూమ్‌లు ఉన్నాయన్నారు. అతితక్కువ ధరనుంచి ప్రారంభమతున్నాయని వివరించారు. కార్యక్రమంలో వివేక్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంవీపీ రైతుబజార్‌లో నిర్వాహకులకు స్టాల్స్ కేటాయింపు

ఎంవీపీ కాలనీ: ఎంవీపీ కాలనీలోని రైతుబజార్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్న రైతులకు శుక్రవారం స్టాల్స్ కేటాయించారు. నియమిత కాలంలో నిర్వహించే ఈవిధానంలో డ్రా తీసి ఆ మేరకు స్టాల్స్ రైతులు, వ్యాపారులకు అప్పగించారు. మార్కెటింగ్ డీడీ సుధాకర్ రైతుల కార్డులను డ్రాతీసి వారికి స్టాల్స్ అప్పగించారు. ఎస్టేట్ అధికారి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వార్తలు



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

శ్రీచైతన్య విద్యార్థుల ర్యాలీ

సిరిపురం, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'జన్మభూమి-మావూరు' కార్యక్రమంలో భాగంగా శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు శుక్రవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. నగరంలోని ఆశీల్‌మెట్ట నుంచి ఎన్ఏడీ కూడలి, గాజువాక, అనకాపల్లి, మధురవాడ పరిసర ప్రాంతాల్లో ర్యాలీ చేపట్టి జన్మభూమి- మా ఊరుపై ప్రజలకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.



సంబరాల్లో పాల్గొన్న చిన్నారులు

లిటిల్ డక్‌లింగ్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

సిరిపురం, జనవరి 5 : సిరిపురంలోని లిటిల్ డక్‌లింగ్స్ ప్రీ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సంప్రదాయబద్ధంగా ముగ్గులువేసి గొబ్బెమ్మలు పెట్టారు. చిన్నారులంతా సంప్రదాయ వస్త్రధారణలో ఆకట్టుకున్నారు. భోగి పళ్లతో చిన్నారులను తల్లిదండ్రులు దీవించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మల్లిక మాట్లాడుతూ బాల్యం నుంచి సంస్కృతి, సంప్రదాయాలపై చిన్నారులకు అవగాహన కల్పించడం వల్ల వారిలో ప్రేమానురాగాలు పెరుగుతాయని చెప్పారు. సంక్రాంతి పండుగను పల్లెవాతావరణాన్ని తలపించేరీతిలో చేపట్టమన్నారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు.

హస్త కళలను ప్రోత్సహించాలి : మంత్రి కామినేని శ్రీనివాస్

ఎంవీపీ కాలనీ: దేశీయ సంప్రదాయమైన హస్త కళాకారుల ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా మేటి కళాత్మక వస్తువుల తయారీకి వారిని ప్రోత్సహించినవారం అవుతామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సీబీఎండీ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను శుక్రవారం రాత్రి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హస్తకళల ఉత్పత్తుల్లో నాణ్యత, నైపుణ్యం నిండుగా కనిపిస్తున్నాయన్నారు. ఎంపీ డాక్టర్ కంభంపాటి హరిబాబు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్, సోము వీర్రాజు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. క్రాఫ్ట్ బజార్‌లో కొలువుదీరిన గ్రామీణ, చిన్న తరహా ఉత్పత్తిదారుల వస్తువులు, బెంగాలీ జూట్ వస్తువులు, ఖాదీ వస్త్రాలు, గిరిజన తేనె పరిశీలించారు. క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ కన్వీనర్ ఎం.ఎం.ఎస్.పరశురామరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్‌ను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి కామినేని

విశాఖ దక్షిణం
నియోజకవర్గం

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేకం



వన్‌టౌన్, జనవరి 5: శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక క్షీరాభిషేకాన్ని నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు ఈ ప్రత్యేక పాలాభిషేకాన్ని ఉభయదాతలతో జరిపారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో అమ్మవారికి పంచామృతాభిషేకాలు చేశారు.

నత్తనడకన పనులు
నిత్యం ట్రాఫిక్ చిక్కులు

- అల్లిపురం సౌత్ జైలు రోడ్డులో రాకపోకలకు అంతరాయం
- డ్రైనేజీలు పనులు పూర్తికాక ఇక్కట్టు



పనులతో కుంచించుకుపోయిన రోడ్డు

అల్లిపురం, జనవరి 5: అల్లిపురం సౌత్‌జైలు రోడ్డు (వీఐపీ రోడ్డు)లో జీవీఎంసీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో ఈ రోడ్డు మీదుగా రాకపోకలు సాగిస్తున్న పలు వాహనాలు సకాలంలో గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నాయి. నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుండడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు.

డ్రైనేజీ పనులు అస్తవ్యస్తం

అల్లిపురం వీఐపీ రోడ్డులో నిర్వహిస్తున్న డ్రైనేజీ పనులు అస్తవ్యస్తంగా కొనసాగుతున్నాయి. నెల రోజుల క్రితం ఇక్కడున్న వివేకానంద విగ్రహం నుంచి రైల్వే రిజర్వేషన్ కాంప్లెక్సు వరకు గల ఈ రోడ్డులో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టారు. అయితే ఇప్పటి వరకు ఆ పనులు కొలిక్కిరాలేదు. ఈ పనులకు సంబంధించి ఇసుక, పిక్క రోడ్డుమీదే వదిలేయడంతో ద్విచక్ర వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు.



రోడ్డుపై ఉన్న నిర్మాణ సామగ్రి

రాత్రి వేళ ప్రమాదాల బారిన పడుతున్నారు. మరో వైపు ఈ రోడ్డు ఆక్రమణలతో కుంచించుకుపోయింది. పలు ఆటోలు ఈ రోడ్డులో నిలిపి ఉంటాయి. ఆటోలకు



రోడ్డు పక్కన సిమెంట్ పలకల తయారీ

వీఐపీ రోడ్డు ఇలా ఉంటే ఎలా?..



వీఐపీ రోడ్డు ఇలా ఉంటే సాధారణ రోడ్ల పరిస్థితి ఏమిటి?. నెల రోజులు దాటినా పనులు పూర్తికాక పోవడం దారుణం. ప్రస్తుతం సీఎం విశాఖ పర్యటన సందర్భంగా ఈ రోడ్డులో వాహనాల రాకపోకలు పెరిగాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని వెంటనే పనులు పూర్తి చేయాలి.

- ఎన్.విజయానందరెడ్డి, బీజేపీ నేత, 28వ వార్డు

దోమలు, ఈగలతో ఇబ్బంది



ప్రస్తుతం ఈ రోడ్డులో డ్రైనేజీ పనుల నిమిత్తం గోతులు తీశారు. వీటిలో మురుగు నీరు నిల్వ ఉండడంతో దోమలు, ఈగలు వృద్ధి చెందడంతో పలువురు అనారోగ్యానికి గురవుతున్నారు. అధికారులు స్పందించి డ్రైనేజీ పనులు పూర్తయ్యేలోగా పారిశుధ్య సమస్య లేకుండా చూడాలి.

- సీరం జ్ఞానప్రకాశ్, అల్లిపురం

మరమ్మతులు కూడా రోడ్డు మీదే చేస్తుంటారు. రైల్వే స్టేషన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్సుకు వెళ్లే సిటీ బస్సులన్నీ ఈ రోడ్డు మీదుగానే ప్రయాణిస్తుంటాయి. వీఐపీ రోడ్డు కావడంతో సర్క్యూట్ హౌస్‌కు ఇటుగానే ప్రముఖుల వాహనాలు వెళుతుంటాయి. దీంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ రద్దీని దృష్టిలో పెట్టుకుని చేపడుతున్న డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.



మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న పోర్టు ట్రస్టు చైర్మన్ ఎంటీ కృష్ణబాబు

కాలుష్య నివారణకు చర్యలు

- పోర్టు ట్రస్టు చైర్మన్ కృష్ణబాబు

మహారాణిపేట: జనవరి 5 : పోర్టు ఏరియాలో కాలుష్య నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని, పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్నామని పోర్టుట్రస్టు చైర్మన్ ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా సెయింట్ అలోసిస్ స్కూల్‌లో రూ.14.62 లక్షల పోర్టు ట్రస్టు సీఎస్‌ఆర్ నిధులతో పునర్నిర్మించిన మరుగుదొడ్లను శుక్రవారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చెర్మన్ పీఎల్ హరనాథ్, స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

'డీసీఐ ప్రైవేటీకరణ తగదు'

అల్లిపురం, జనవరి 5: డీసీఐ ప్రైవేటీకరణ తగదని ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్లు, వర్కర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు అన్నారు. శుక్రవారం అల్లిపురం కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వామనమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు.

ఏవీఎన్ ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల చురుకైన పాత్ర

పూర్ణామార్కెట్, జనవరి 5: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఏవీఎన్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు చురుగ్గా పాల్గొంటున్నారని కళాశాల ప్రిన్సిపాల్ ఇ.అన్నపూర్ణ అన్నారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు శుక్రవారం వ్యాస రచన, వక్తృత్వం, క్విజ్, ముగ్గులు, సాంస్కృతిక కార్యక్రమాలపై వివిధ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు ఆమె బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మభూమి- మా ఊరు కార్యక్రమం ప్రారంభం నుంచి ఏవీఎన్ ఎన్‌ఎస్‌ఎస్ కో- ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా ఈ నెల 2, 3 తేదీల్లో సంక్షేమం- సంతృప్తి, ఆరోగ్యం,- అనందం కార్యక్రమాలను వన్‌టౌన్‌లోని ప్రజలతో మమేకమై నిర్వహించారన్నారు. ఈ నెల నాలుగున స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు నిర్వహించినట్టు చెప్పారు. ఈ నెల 11వ తేదీ వరకు ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ద్వారా కార్యక్రమాలు యథావిధిగా జరుగుతాయని కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ కో- ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు.



విద్యార్థినికి సర్టిఫికెట్ అందజేస్తున్న దృశ్యం

'విద్యా పథకాలను వినియోగించుకోవాలి'

జ్ఞానాపురం, జనవరి 5: ప్రభుత్వ విద్యా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జీవీఎంసీ నాలుగో జోన్ ఏఎంఓహెచ్ డాక్టర్ మురళీమోహన్ సూచించారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా విద్యావికాసం అనే అంశంపై శుక్రవారం జ్ఞానాపురం బిషప్ మరియదాసు సామాజిక భవనంలో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ప్రతిభ గల విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న తీరును వివరించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు అమోఘమన్నారు. సెయింట్‌జోసెఫ్ మహిళా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కంభం మాణిక్యకుమారి మాట్లాడుతూ ప్రస్తుతం బాలికలకు విద్య ఎంతో అవసరమన్నారు. ఉన్నత విద్యనభ్యసిస్తున్న వారిని ప్రభుత్వం వివిధ రీతుల్లో ప్రోత్సహిస్తుందన్నారు. 44వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.శివకుమార్, యూసీడీ సీవో గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



కనకదుర్గకు ప్రత్యేక పూజలు

జ్ఞానాపురం, జనవరి 5: స్థానిక రైల్వే రిజర్వేషన్ కార్యాలయ సమీపాన ఉన్న కనకదుర్గ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అర్చనలు, అభిషేకాలు జరిపారు. అలాగే జెండాచెట్టువీధి, లక్ష్మీదేవిపేట, పోలీస్ బేరెక్సు తదితర ప్రాంతాల్లోని అమ్మవార్లకు ఇదే రీతిలో పూజలు, అభిషేకాలు జరిపారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న పూనం మాలకొండయ్య

అమ్మవారి సన్నిధిలో పూనం మాలకొండయ్య

వన్‌టౌన్, జనవరి 5: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారిని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పూనం మాలకొండయ్య శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారిని ఆమె దర్శించుకుని పంచామృతాభిషేకం చేశారు. పూజ అనంతరం వేద పండితులతో ఆమెకు ఆశీర్వచనం చేసి దేవస్థాన అధికారులు అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.

భక్తిశ్రద్ధలతో ఉపవాస ప్రార్థనలు

జ్ఞానాపురం, జనవరి 5: స్థానిక రక్షణగిరిపై శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ ఫాదర్ సీహెచ్ రాజకుమార్ భక్తులనుద్దేశించి ప్రసంగించారు. ఏసు అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఆకాంక్షించారు.

అయ్యప్ప జన్మ నక్షత్ర పూజలు రేపు

అల్లిపురం, జనవరి 5: అల్లిపురం సమీపాన ఉన్న వైర్‌లెస్‌కాలనీ శ్రీకోదండ రామాలయంలో ఆదివారం స్వామి అయ్యప్ప ఉత్తర జన్మనక్షత్ర పూజలు నిర్వహించనున్నట్టు పి.ఆదిమోహనరెడ్డి తెలిపారు.

పని చేయని బోర్‌వెల్



తాటిచెట్లపాలెం, జనవరి 5 : నగర పరిధి 33వ వార్డు తాటిచెట్లపాలెంలో ఓ బోర్‌వెల్ నుంచి బురదనీరు వస్తుండడంతో ఇబ్బందిగా ఉందంటూ స్థానిక మహిళలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొద్దిరోజులుగా ఇదే పరిస్థితి ఉందని అంటున్నారు.

పించను కోసం పడిగాపులు

- సమయానికి చేరుకోని యూసీడీ సిబ్బంది
- పని చేయని బయోమెట్రిక్ యంత్రాలు
- ప్రతి నెలా ఇదే అవస్థలు
- విసిగిపోతున్న పించనుదారులు



ఫించన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు.

కంచరపాలెం, జనవరి 4 : జీవీఎంసీ 36వ వార్డులో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ తీరు వృద్ధులకు ఇక్కట్లకు గురి చేస్తున్నదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పింఛన్లు అందజేస్తున్న కేంద్రాలకు సిబ్బంది సకాలంలో రాకపోవడంతో పాటు ఐరిస్ యంత్రాలు సరిగా పని చేయకపోవడంతో ఫించన్ల కోసం వచ్చే వృద్ధులు, వికలాంగులు, వితంతువులు అవస్థలు పడుతున్నారు. ఈ వార్డు పరిధి జాషువానగర్‌లో పింఛన్ల పంపిణీలో మరీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

సిబ్బంది సకాలంలో రావడం లేదని పలువురు వృద్ధులు వాపోతున్నారు.గత నెలలో బయోమెట్రిక్ యంత్రాలు పని చేయకపోవడంతో పలుమార్లు తిరగాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్త చేస్తున్నారు. అదే పరిస్థితి ఈ నెల కూడా ఉందని, రెండు మూడు రోజులుగా యంత్రాలు పని చేయకున్నా సంబంధింత సిబ్బంది పట్టించుకోవడం లేదని పింఛనుదారులు వాపోతున్నారు.

దీంతో తెల్లవారి వచ్చి గంటల తరబడి వేచి చూడాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అలాగే గురువారం ఉదయం నుంచి వేసి ఉన్న లబ్ధిదారులకు యంత్రాలు పనిచేయడం లేదనే నెపంతో పింఛన్లు ఇవ్వకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి వార్డులో పింఛన్ల పంపిణీ చేపడుతున్న గొల్ల కంచరపాలెం, దుర్గానగర్, గోకుల్ నగర్ తదితర ప్రాంతాల్లో ఉన్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండడంతో పింఛనుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి పింఛన్ల పంపిణీ లో జాప్యం నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సంక్రాంతి కానుకల పంపిణీకి ఈ-పోస్ గండం

- సిగ్నల్స్ అందక ఇబ్బందులు



ఐదో నెంబర్ డిపో వద్ద గూమిగూడిన జనం

సీతపేట, జనవరి 5 : నగర పరిధి 13వ వార్డులో సంక్రాంతి కానుకల కోసం రేషన్ డిపోల వద్ద ప్రజలు గుమిగూడుతున్నారు. సీతంపేటలోని 5వ నెంబర్ రేషన్ డిపో వద్ద ఈ-పోస్ మిషన్ సరిగా పని చేయకపోవడంతో డిపో వద్దకు వచ్చిన మహిళలు గంటల తరబడి వేచి ఉండాల్సి రావడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒక దశలో సహనం కోల్పోయిన వారు కానుకలు ఎందుకు ఇవ్వరంటూ నిలదీశారు. దీంతో డిపో నిర్వాహకురాలు ఉదయం 7.30 గంటల నుంచి సరుకులు ఇవ్వడానికి సిద్ధం చేసుకున్నామని, అయితే ఈ-పోస్ యంత్రం మొరాయిస్తుండడంతో పంపిణీ నెమ్మదిగా సాగుతున్నదన్నారు. రాత్రి వరకూ సరుకులు పంపిణీ చేపడతామని చెప్పడంతో మహిళలు శాంతించారు.

39వ వార్డులో ఫించన్లు పంపిణీ

మురళీనగర్ : జీవీఎంసీ 39వ వార్డు మాధవదార ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పింఛన్లు పంపిణీ చేశారు. వార్డుకు సంబంధించి ఇప్పటి వరకు 600 వితంతు, వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లు పంపిణీ చేసినట్టు తెలుగు యువత నగర ఉపాధ్యక్షుడు నసపల వరప్రసాద్ తెలిపారు. అలాగే 9వ తేదిన మాధవదార వుడా కాలనీలో జరిగే జన్మభూమి కార్యక్రమానికి 38, 39 వార్డుల వారు తమ అభ్యర్ధనలను తెలుపుకోవచ్చన్నారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16 నుంచి ఆలిండియా బుడోకాన్ కరాటే పోటీలు

సీతంపేట, జనవరి 5 : విశాఖ బుడోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెల 16 నుంచి 16వ ఆలి ండియా బుడోకాన్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ సుమన్ కప్-2018 పోటీలను నిర్వహిస్తున్నట్టు వెల్ఫేర్ గ్రూప్స్ అధినేత మళ్ల విజయ్‌ప్రసాద్ తెలిపారు. ద్వారకానగర్‌లో గల ఓ హోటల్‌లో శుక్రవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మళ్ల విజయప్రసాద్, ఆర్గనైజేషన్ కమిటీ వైస్ ఛైర్మన్ డాక్టర్ బి.రఘు మాట్లాడుతూ స్వర్ణభారతి స్టేడియంలో ఫిబ్రవరి 16 నుంచి 18వ తేదీ వరకు పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పోటీలను ప్రముఖ సినీనటుడు, బీకేఐ ఛైర్మన్ సుమన్ ప్రారంభిస్తారన్నారు. ఈ పోటీల్లో 18 రాష్ట్రాలకు చెందిన సుమారు వెయిమంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు.



బ్రోచర ఆవిష్కరిస్తున్న డాక్టర్ రఘు

ఐదేళ్ల నుంచి 40 ఏళ్ల క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొంటారని తెలిపారు. కటా, కుమిటీ, టీం కాటా, టీ కుమిటీ పలు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్కే కనస్ట్రక్షన్ ఎండీ శివరామకృష్ణ, వెంకటరమణ ఆస్పత్రి జనరల్ మేనేజర్ పి.వనజ, ప్రిన్సిపాల్ భాస్కర్, నిర్వాహకులు ఎస్పీఎం నాయుడు, కె.చిన్నారావు, యు.నూకరాజు, ఎం.సుందరం తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ జలసిరిపై సమీక్ష

సీతమ్మధార, జనవరి 5: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్‌టిఆర్ జలసిరి పథకంలో భాగంగా రైతులకు రాయితీపై ఇస్తున్న సోలార్ పంప్‌సెట్లపై శుక్రవారం ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. నెడ్‌క్యాప్ (ఎన్ఆర్ఈడిసిఎపి) వైస్ చైర్మన్ ఎండీ ఎం.కమలాకర బాబు, ఏపీఎస్‌పీడీసిఎల్ సీఎండీ ఎంఎం నాయక్, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై.దొర ఆధ్వర్యంలో జరిగిన సమీక్షలో ఛానల్ పార్టనర్స్ మరియు సప్లయర్స్ పాల్గొన్నారు. హెచ్.వై.దొర మాట్లాడుతూ ఏపీఈపీడీసీఎల్ పరిధిలో ఇప్పటి వరకూ 4,100 మంది రైతులు సోలార్ పంప్‌సెట్లకు చెల్లింపులు జరిపారని, ఇప్పటివరకూ 2,721 సోలార్ పంప్‌సెట్లు అమర్చామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 31



మాట్లాడుతున్న ఏపీఈపీడీసీఎల్ సీఎండి హెచ్.వై.దొర.

తేదీలోపు పూర్తి చేయాలని సోలార్ ఛానల్ పార్టనర్స్‌ను నెడ్‌క్యాప్ ఎండి ఎం.కమలాకరబాబు ఆదేశించారు. ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ మాట్లాడుతూ త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన సహకారాన్ని సోలార్ ఛానల్ పార్టనర్స్‌కి అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్లు బొడ్డు శేషకుమార్, టివీఎస్ చంద్రశేఖర్, సోలార్ అండ్ కమర్షియల్ జనరల్ మేనేజర్ డి.సుమన్ కళ్యాణి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

కట్నం వేధింపులపై ఫిర్యాదు

తాటిచెట్లపాలెం, జనవరి 5 : మద్యానికి బానిసైన తన భర్త అదనపు కట్నం తెమ్మంటూ వేధిస్తున్నాడంటూ ఓ మహిళ ఎయిర్‌పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంబేడ్కర్ కాలనీకి చెందిన ఎన్.సరస్వతికి ఐదేళ్ల క్రితం వెంకట సత్యనారాయణ తో ప్రేమవివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న తన భర్త మద్యానికి బానిసై కన్నవారింటి నుంచి కట్నం తెమ్మంటూ తనను వేధిస్తున్నాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేశారు.

30 శాతం రాయితీతో చేనేత వస్త్రాల అమ్మకాలు



పద్మశాలి భవన్‌లో నిర్వహిస్తున్న చేనేత వస్త్ర ప్రదర్శన

సీతంపేట, జనవరి 5 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గుర్తింపు కలిగిన చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో శంకరమఠం ఎదురుగా గల పద్మశాలిభవన్‌లో నిర్వహిస్తున్న వస్త్ర ప్రదర్శనలో 30 శాతం రాయితీకి అమ్మకాలు సాగిస్తున్నట్టు నిర్వాహకులు బంగారురాజు తెలిపారు. ఈ నెల 16వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వస్త్ర ప్రదర్శన ఉంటుందన్నారు. సంక్రాంతి నేపథ్యంలో 30 శాతం రాయితీ ఇస్తున్నట్టు చెప్పారు. మంగళగిరి డ్రెస్‌మెటీరియల్స్, పోచంపల్లి ప్యూర్‌స్కిల్ శారీస్, పోచంపల్లి డ్రెస్ మెటీరియల్స్, కలంకారి ప్యూర్ శిల్క్ ప్రింట్ శారీస్, బెడ్‌షీట్స్, దివాన్ కాట్స్ మొదలగు వస్త్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

దాడిపై ఫిర్యాదు

తాటిచెట్లపాలెం, జనవరి 5 : ఫోన్ నెంబర్ కోసం ఇంటికి వెళితే ఇద్దరు వ్యకులు కలిసి ఇనుపరాడ్డుతో గాయపరిచారంటూ ఓ వ్యక్తి శుక్రవారం కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. విజయనగరం జిల్లా పార్వతీపురానికి చెందిన దేవపల్లి చినబాబు కంచరపాలెంలో వుంటున్నాడు. రెడ్డి కంచరపాలెంలో వుంటున్న తనకు తెలిసిన వారింటికి వెళితే బొమ్మాళి రవి, కిషోర్ కలిసి తనపై దాడి చేసి గాయపరిచారని చినబాబు ఫిర్యాదులో పేర్కొన్నాడు.గాయపడిన యువకుడిని పోలీసులు చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

ఇదిలావుండగా కిషోర్ భార్యతో మాట్లాడుతున్నాడనే అనుమానంతో చినబాబుపై దాడికి పాల్పడి వుండవచ్చని కేసు దర్యాప్తు చేస్తున్న కంచరపాలెం ఏఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

పెందుర్తి నియోజకవర్గం

చంద్రన్న 'సంక్రాంతి కానుక' పంపిణీ



పరవాడ, జనవరి 5: తాడి గ్రామంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను మాజీ ఎంపీపీ మాదంశెట్టి నీలబాబు శుక్రవారం పంపిణీ చేశారు. అర్హులైన లబ్ధిదారులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడ్డపల్లి అప్పారావు, స్థానిక నాయకులు దానబోయిన నీలకంఠరావు, కోరుకొండ పైడిరాజు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

▸ 'జన్మభూమి-మా ఊరు'లో

ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

పరవాడ, జనవరి 5: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. కలపాకలో శుక్రవారం ఏర్పాటు చేసిన జన్మభూమి మాఊరు గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గూర్చి తెలియజేసేందుకు సాధికార మిత్రలను నియమించామన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సూచించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి సాధిస్తున్నాయని పేర్కొన్నారు. జెడ్‌పీటీసీ పైలా జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాదంశెట్టి నీలబాబు, పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతకాయల ముత్యాలు, సర్పంచ్ ఇందల రామారావు, ఎంపీటీసీ ఇందల నూకరత్నం, స్థానిక నాయకులు ఇందల రామారావు, నగిరెడ్డి చిన్నారావు, గొర్లె శ్రీనివాస్, పైలా రథాల సన్యాసిరావు, మండల ప్రత్యేకాధికారి విజయప్రసాద్, తహశీల్దార్ మల్లేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ, పలు శాఖాధికారులు పాల్గొన్నారు.

గోపాలమిత్ర భవనం ప్రారంభోత్సవం....

కలపాక పంచాయతీ కార్యాలయం పక్కనే నిర్మించిన గోపాలమిత్ర భవనాన్ని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి శుక్రవారం ప్రారంభించారు. రూ.7.5 లక్షల వ్యయంతో భవనాన్ని నిర్మించారు. నిర్మాణ పనులు పూర్తయి ఏడాది పూర్తయింది. అయితే భవనాన్ని ప్రారంభించకపోవడంతో నిరుపయోగంగా ఉండేది. ఈ విషయమై ఆంధ్రజ్యోతి కథనాన్ని ప్రచురించడంతో అధికారులు స్పందించారు. కార్యక్రమంలో జెడ్‌పీటీసీ పైలా జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాధంశెట్టి నీలబాబు, సర్పంచ్ ఇందల రామారావు, ఎంపీటీసీ ఇందల నూకరత్నం, వెటర్నరీ ఏడీ సిహెచ్ గోపాల్, పశువైద్యాధికారి రాంబాబు, సుకన్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం జన్మభూమి

పెందుర్తి : ప్రజా సంక్షేమమే జన్మభూమి లక్ష్యం అని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. నగర పరిధి 70వ వార్డులో గ్రామాలకు సంబంధించి పురుషోత్తపురం హైఫీల్డ్స్ స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ కుటిల రాజకీయం కోసం జన్మభూమిని



కలపాకలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు

రాద్ధాంతం చేస్తోందని ఈ విషయం ప్రజలు గ్రహించాలన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రుణ, వడ్డీ మాఫీ చెక్కులు, విద్యార్థులకు ఉపకారవేతనాలు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు గల్లా వెంకటరమణ, టీడీపీ నేతలు ఆళ్ల తాతారావు, పిల్లల అప్పలనాయడు, బొబ్బరి నరసింహనాయుడు, రోమాల శ్రీనివాసరావు, అయిత ఎర్నిబాబు, డుంబారి రామారావు, ప్రకాశరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జన్మభూమి సద్వినియోగం చేసుకోండి

సబ్బవరంరూరల్ : విద్యతోనే మానవాళి అభివృద్ధి సాధ్యం అని జెడ్పీటీసీ సభ్యుడు గేదెల సత్యనారాయణ అన్నారు. మండలంలోని టెక్కలిపాలెం, రాయపురఅగ్రహారం, ఎల్లుప్పి, బోదివలస గ్రామాల్లో శుక్రవారం 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమం ఎంపీడీవో బాబూరావు, తహశీల్దార్ పైల రామారావు నిర్వహించారు. ఎల్లుప్పిలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యావికాసంపై ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి వేలాది కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది విద్యపై ప్రభుత్వం రూ.5 వేల కోట్లు ఖర్చు చేయనుందన్నారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాతి కానుకలు, విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేశారు. కార్యక్రమాల్లో డీటీ ఆనంద్‌కుమార్, ఈవోపీఆర్డీ సూర్యనారాయణ, సర్పంచ్‌లు కాకర సత్యవతి, అధికారులు పాల్గొన్నారు.



రేషన్‌కార్డులు అందిస్తున్న జెడ్పీటీసీ సత్యనారాయణ

మహిళలకు ముగ్గుల పోటీ

నరవ: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా నగర పరధి 57వ వార్డు నరవ గ్రామంలో గురువారం సాంస్కృతిక సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జన్మభూమి అధికారి తేజ మాట్లాడుతూ అధికారుల్లో జవాబుదారీ తనాన్ని పెంచుతూ ప్రజల్ని భాగస్వామ్యం చేస్తూ ప్రజాసమస్యల పరిష్కారం వేగవంతం చేయడానికి జన్మభూమి-మా ఊరు కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసారు. వార్డు అధ్యక్షుడు ఒమ్మి సత్యం, టీడీపీ అర్బన్ జిల్లా కమిటీ సభ్యుడు జి.మాధవరావు,స్థానిక నేతలు లింగం అప్పలరాజు,జె.శ్రీనివాస్,శానిటరీ అధికారి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



నరవలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

సంక్షిప్తం

స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సబ్బవరంరూరల్, జనవరి 5: మండలంలోని ఆరిపాక శివారు లగిశెట్టిపాలెం పరిధిలో ఉన్న ఆర్యభట్ట పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు శుక్రవారం 'స్వచ్ఛభారత్' అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మురుగుదొడ్లు నిర్మించుకొని వినియోగించాలని నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్.రంగరాజు మాట్లాడుతూ.. స్వచ్ఛగ్రామాల సాకారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తమతమ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి మరుగుదొడ్లు నిరించేలా కృషి చేసి సమాజ వికాసానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

పాడి రైతులకు సంక్రాంతి బోనస్ పంపిణీ

సబ్బవరంరూరల్, జనవరి 5: మండలంలోని బంగారమ్మపాలెంలో శుక్రవారం విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు సంక్రాంతి నగదు పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డెయిరీ డైరెక్టర్ శరగడం శంకరరావు హాజరై రైతులు బోనస్ నగదును అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 183 మంది రైతులకు రూ.7.78 లక్షలు బోనస్ అందించామన్నారు. అదే విధంగా 40 మంది రైతులకు వడ్డీలేని రుణాలు రూ.40 వేల చొప్పున అందచేయడం జరిగిందన్నారు. ప్రతి ఏడాది రైతులకు డెయిరీ ఆధ్వర్యంలో 5 బోనస్‌ల కింద రూ.125 కోట్లు అందచేస్తున్నామన్నారు. రైతుల అభివృద్ధే ధ్యేయంగా డెయిరీ పనిచేస్తోందని డెయిరీ అందిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, డెయిరీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. ప్రైవేటు డెయిరీలను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దొడ్డి.అరుణ,దొడ్డి.ప్రకాష్,సర్పంచ్ దాడి.అప్పారావు,దేవస్థానం చైర్మన్ దొడ్డి రాజుకోటి తదితరులు పాల్గొన్నారు.



రైతులకు బోనస్ అందచేస్తున్న డెయిరీ డైరెక్టర్ శరగడం శంకరరావు

5కె రన్ విజయవంతం చేయాలి

▸ ప్రత్యేకాధికారి విజయప్రసాద్

పరవాడ, జనవరి 5 : జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం పరవాడలో ఆదివారం ఉదయం నిర్వహించనున్న 5కే రన్ విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి బి.విజయప్రసాద్ పిలుపునిచ్చారు. 5కే రన్ నిర్వహణ విషయమై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆదివారం ఉదయం 7 గంటలకు పరవాడ సంతబయలు వద్ద 5కే రన్ ప్రారంభమవుతుందని మండల పరిషత్ జంక్షన్, బంగ్లా జంక్షన్ నుంచి సినిమాహాల్ జంక్షన్ గుండా పరవాడకు చేరుకుంటుదని పేర్కొన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, ఎంపీపీ, జెడ్పీటీసీ కార్యక్రమానికి హాజరవుతారని పేర్కొన్నారు. ఎంపీడీవో కె.కరుణకుమారి, ఎంఈవో ఎం.సునీత వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాలికల పాఠశాలకు డస్ట్‌బిన్లు వితరణ

పరవాడ, జనవరి 5 : స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలకు స్టీల్ ప్లాంట్ పవర్ గ్రిడ్ సంస్థ డస్ట్ బిన్లు సమకూర్చింది. సంస్థ జనరల్ మేనేజర్ కెపి బాలనారాయణ్ రెండు డస్ట్‌బిన్లు శుక్రవారం పాఠశాల సిబ్బందికి అందజేశారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్న సంకల్పంతో డస్ట్‌బిన్లను అందజేశామని ఈ సందర్భంగా జీఎం పేర్కొన్నారు. విద్యార్థినిలంతా పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఏజీఎం బీఎస్ఆర్ మూర్తి, పాఠశాల హెచ్‌ఎం వై.జగన్నాథ్‌దాస్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



డస్ట్‌బిన్లు అందజేస్తున్న పవర్‌గ్రిడ్ జీఎం బాలనారాయణ్

చంద్రన్న బీమా చెక్కు పంపిణీ



చెక్కు అందిస్తున్న కమిటీ సభ్యులు

సబ్బవరంరూరల్, జనవరి 5: ఈ నెల 2న సబ్బవరం జోడుగుళ్ల జంక్సన్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడు గండి నాయుడు కుటుంబ సభ్యులకు చంద్రన్న భీమా పథకంలో రూ.5 వేల చెక్కు ను ఎన్టీఆర్ కమిటీ సభ్యులు శుక్రవారం అందచేసారు. మండల టీడీపీ పార్టీ ప్రధాన్య కార్యదర్శి కొరాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకంలో ప్రతి ఒక్కరూ చేరాలని సూచించాలి.ఈ కార్యక్రమంలో సి.ఎ.కనకమ్మ,భీమా మిత్ర వెంకటలక్ష్మీ,ఎన్టీఆర్ కమిటీ సభ్యులు బర్ల రమణ,పల్ల.తాతారావు, చింతల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

వేపగుంట జనవరి 5: వేపగుంట దరి శానాతివానిపాలెం సర్వేనెంబరు 22లో ఆక్రమణల తొలగింపు కార్యక్రమంను రెవెన్యూ అధికారులు చేపట్టారు. దీనిలో భాగంగా పెందుర్తి ఎం.ఆర్.ఓ. లాలం నాయుడు ఆదేశాను సారం ఇక్కడ క్వారీ వద్ద నూతనంగా నిర్మించిన పాకలను తొలగించారు.

ఈ అక్రమ నిర్మాణాలపై ఆంధ్రజ్యోతిలో కథనం రావటంతో అధికారులు స్పందించిన విషయం తెలిసిందే. దీనిపై ఇప్పటికే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రమీలా గాంధీ ఆక్రమణ జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన విషయం తెలిసిందే.

దీనిపై ఆమె ఎమ్.ఆర్.ఓ.సుధాకర్‌నాయుడుకు ఆదేశాలు ఇవ్వటంతో శుక్రవారం వి.ఆర్.ఓ జామిరాము సిబ్బందితో వెళ్లి పాకలు తొలగించారు. ఇదే ప్రాంతంలో ఇళ్ల ఒకచోట మరుగుదొడ్ల ప్రభుత్త స్థలంలో మంజూరు చేయటం కూడా వివాదంగా ఉంది. ఇప్పటికైనా వివిధ శాఖల అధికారులు పూర్తిస్థాయిలో సమన్వయంతో పనిచేస్తే కాని ఈ అక్రమణలకు చెక్ పడే అవకాశం కనిపించటం లేదు.

విద్యావికాసంపై ర్యాలీ

ఎన్‌ఏడీ జంక్షన్, జనవరి 5: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా నగర పరిధి 67వ వార్డు బుచ్చిరాజుపాలెంలో విద్యావికాసంపై శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కళాశాలల విద్యార్థులు పాల్గొని విద్యాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని నినాదాలు చేశారు.



కొలిక్కిరాని బైపాస్ రహదారి విస్తరణ పనులు

- ఎన్‌ఏడీ ఫ్లైఓవర్ నిర్మాణం ప్రారంభమైతే తీవ్రం కానున్న ట్రాఫిక్ వెతలు
- బాధితులకు పునరావాసం కోసం ప్రారంభం కాని చర్యలు



విస్తరించాల్సిన రహదారి



రహదారిని అనుసంధానం చేయడానికి నరసింహనగర్‌లో తొలగించాల్సి ఇళ్లు

గోపాలపట్నం, జనవరి 5 : శివారు ప్రాంత ప్రజలతో పాటు నగరంలోకి వచ్చే ప్రజలకు ట్రాఫిక్‌తో నిత్యం హడలెత్తించే ఎన్‌ఏడీ జంక్షన్‌లోని ఫ్లైఓవర్ నిర్మాణం పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. మూడు నెలల క్రితమే ఈ ఫ్లైఓవర్ నిర్మాణం పనుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. కాగా ప్రస్తుతం ఫ్లైఓవర్ నిర్మాణం పనులు ప్రారంభం కావడంతో త్వరలో ప్రజలకు ఊరట కలిగే అవకాశం ఉన్నా ఫ్లైఓవర్ నిర్మాణం పనులు పూర్తయ్యే వరకూ కొద్ది నెలల పాటు ట్రాఫిక్ సమస్యతో వేలాది మందికి ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. అయితే ఈ సమస్యకు కాస్త చెక్‌పెట్టాలంటే బంక్‌కూడలి నుంచి గోపాలపట్నం కొండవాలు ప్రాంతాలు, ఎన్‌ఎస్‌టీఎల్ మీదుగా జాతీయ రహదారిని కలిపే బైపాస్ రహదారి పనులు జరగాల్సిందే. అయితే ఎన్నో ఏళ్లుగా ప్రతిపాదనలో ఉన్న ఈ బైపాస్ రహదారి ఎన్‌ఎస్‌టీఎల్ సంస్థ గోడ తొలగింపు విషయం కారణంగా చాలా ఏళ్లుగా ప్రతిపాదనకే పరిమితమైంది. కాగా పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు కృషితో ఎట్టకేలకు ఈ రహదారి విస్తరణ కోసం పనులు ప్రారంభం కావడం, యాధృచ్ఛికంగా ఎన్‌ఏడీ ఫ్లైఓవర్ కూడా మంజూరు కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం ఫ్లైఓవర్ నిర్మాణం పనులు ప్రారంభించినా రహదారి విస్తరణ పనులు మాత్రం ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్న చందాన మారడంతో ఎన్‌ఏడీ ఫ్లైఓవర్ నిర్మాణం పనులు నేపథ్యంలో ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తప్పవనిపిస్తున్నది.

బైపాస్ విస్తరణ పనుల్లో జాప్యం

బంక్ కూడలి నుంచి గోపాలపట్నం కొండవాలు మీద నుంచి ఎన్‌ఎస్‌టీఎల్ మీదుగా జాతీయ రహదారిని కలిపే బైపాస్ రహదారి నిర్మాణం పనుల్లో భాగంగా సుమారు 5 నెలల క్రితమే రహదారి విస్తరణకు కావల్సిన విధంగా విద్యుత్ స్తంభాల మార్పిడి కోసం సుమారు రూ.కోటితో పనులు ప్రారంభించారు.అయితే ప్రస్తుతం విద్యుత్ స్తంభాల మార్పిడి పనులు మాత్రమే జరుగుతున్నా రహదారి విస్తరణ మాత్రం నాలుగు నెలల నుంచి నత్తనడకనే జరుగుతున్నాయి.రహదారి విస్తరణలో భాగంగా గోపాలపట్నం బంక్ కూడలిలోని కొండవాలు ప్రాంతాన్ని నరసింహనగర్ వరకూ చదునుచేసి విడిచిపెట్టారు.రెండు నెలల నుంచి ఇదే స్థితిలో పనులు నిలిచిపోయాయి.

ఇవీ ఆటంకాలు...

రహదారి విస్తరణ కోసం గతంలో సుమారు 60 అడుగుల మేర రహదారి విస్తరణ చేయడానికి ప్రతిపాదించారు. అయితే ఈ ప్రతిపాదన వలన కొండవాలు ప్రాంతంలో చాలా నిర్మాణాలు పూర్తిగా తొలగించే అవకాశం ఉండటంతో రహదారి విస్తరణ కేవలం 30 అడుగులకే పరిమితం చేశారు. అయితే దీనికి సంబంధించి కూడా పూర్తిగా స్పష్టత లేదు. విస్తరణలో భాగంగా నరసింహనగర్ నుంచి లక్ష్మీనగర్ వరకూ పలు నిర్మాణాలు పాక్షికంగాను బంక్ కూడలిని బైపాస్ కలిసే చోట మాత్రం సుమారు 9 నిర్మాణాలు పూర్తిగా తొలగించాల్సి ఉంటుంది. వీటిలో నాలుగు పూరిళ్లు, ఐదు షెడ్లు ఉన్నాయి. వీటిని పూర్తిగా తొలగిస్తే గాని రహదారి బంక్ కూడలి వద్ద సింహాచలం రోడ్డు అనుసంధానం జరగదు. అయితే పూర్తిగా నిర్మాణాలు తొలగిపోయే బాధితులకు నేటి వరకూ పూర్తిగా సమాచారం లేదు. తమ ఇళ్లు ఎప్పుడు తొలగిస్తారు, తమకు పునరావాసం ఎక్కడ కల్పిస్తారు అనే విషయాలపై వారికి నేటికీ స్పష్టత లేదు. ముందస్తుగా ఎటువంటి ప్రణాళిక లేకుండా ఉన్నఫలంగా నిర్మాణాలు తొలగిస్తే ఇబ్బందులు ఎదురవుతాయని బాధిత కుటుంబీకులు ఆవేదన చెందుతున్నారు. రహదారి విస్తరణ కోసం పనులు ప్రారంభించి ఐదు నెలలు గడుస్తున్నా ఈ విషయంపై చర్యలు తీసుకోలేదు. దీంతో ఈ తొలగింపులు విషయం కూడా కాస్త సమస్యాత్మకంగా మారే అవకాశం ఉంది.

షిప్‌యార్డు గుర్తింపు యూనియన్ అధ్యక్షుడిగా మాతా

మల్కాపురం. జనవరి 5: షిప్‌యార్డు గుర్తింపు యూనియన్ అధ్యక్షులుగా మాతా వెంకటరమణ ఎన్నికయ్యారు. మొన్నటి వరకు గుర్తింపు యూనియన్ అధ్యక్షుడిగా ఉన్న భీమారావు పదవీ విరమణ పొందడంతో ఆయన స్థానంలో మిగతా కార్యవర్గం మాతా వెంకటరమణను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ షిప్‌యార్డు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తమ యూనియన్ సభ్యులతో రాజీలేని పోరాటం చేస్తానని అన్నారు. అలాగే షిప్‌యార్డు అభివృద్ధి కోసం అధికారుల సలహాలను తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకొని ఆ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. షిప్‌యార్డులో కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. తనను ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులకు వెంకటరమణ కృతజ్ఞతలు తెలిపారు.

డీసీఐను ప్రైవేటుపరం చేయవద్దు



ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్న కార్యకర్తలు

మల్కాపురం, జనవరి 5: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లాభాలలో ఉన్న డ్రెడ్జింగ్ కార్పొరేషన్‌ను ప్రైవేటు పరం చేయాలనే ఆలోచనను విడనాడాలని వైఎస్‌ఆర్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కలిదండి బద్రీనాథ్ పేర్కొన్నారు. మల్కాపురం ప్రధాన కూడలిలో డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డీసీఐ)ను ప్రైవేటుపరం చేయవద్దు అంటూ అఖిల పక్షాల పార్టీల ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీసీఐ వల్ల ఎన్నో లాభాలను ఆర్జిస్తునప్పటికీ ప్రైవేటుపరం చేయాలని ప్రభుత్వాలు ఆలోచించడం వలన ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని వివరించారు. అనంతరం డీసీఐను ప్రైవేటుపరం చేయకుండా ఉండాలంటే తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని ప్రజలను కోరుతూ ఓట్లను సేకరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు అప్పారావు. సన్యాసిరావు, పెంటారావు, వైసీపీ 49వ వార్డు అధ్యక్షులు పిలక రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎస్ కళాశాలలో అక్షరాస్యత ఆవశ్యకతపై సదస్సు

సింధియా, జనవరి 5: షిప్‌యార్డు జూనియర్ కళశాలలో శుక్రవారం విద్యార్థులకు నేటి సమాజంలో విద్యకున్న ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ నిరక్షరాస్యతను రూపుమాపేందుకు ప్రతీ విద్యార్థి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అక్షరాస్యతతోనే సమాజం అభివృద్ధి సాధిస్తుందని, ఈ విషయాన్ని అందరూ గుర్తించాలని కోరారు. ఈ సదస్సులో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



రిటైర్డ్ ఉద్యోగులకు మెడల్స్‌ను అందజేస్తున్న సీఎండీ శరత్‌బాబు

రిటైర్డు ఉద్యోగులకు సిల్వర్ మెడల్స్ బహూకరణ

మల్కాపురం. జనవరి 5: షిప్‌యార్డులో ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు శుక్రవారం సిల్వర్ మెడల్స్‌ను సీఎండీ శరత్‌బాబు అందజేశారు. షిప్‌యార్డులో గల హంసధ్వని ఆడిటోరియంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని విశ్రాంత ఉద్యోగులకు కంపెనీ నిబంధనల ప్రకారం సిల్వర్ మెడల్స్‌ను అందజేశారు. ఈసందర్భంగా సీఎండీ శరత్‌బాబు మాట్లాడుతూ షిప్‌యార్డుకు ఉజ్వల భవిష్యత్ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో షిప్‌యార్డు గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి గల్లా అప్పారావు, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.



నాగేంద్రకాలనీ రేషన్‌డిపో వద్ద బారులుతీరిన ప్రజలు

చంద్రన్న కానుకల కోసం బారులు

గోపాలపట్నం, జనవరి 5: చంద్రన్న సంక్రాంతి కానుకల కోసం రేషన్‌డిపోల వద్ద లబ్ధిదారులు బారులు తీరుతున్నారు. సంక్రాంతి పండుగ సమీపించడంతో రేషన్ సరుకులు తీసుకునేవారితో పాటు సంక్రాంతి కానుకలను తీసుకోవడానికి కూడా లబ్ధిదారులు రేషన్ డిపోలకు చేరుతున్నారు. దీంతో రేషన్ డిపోలు ఎంతో రద్దీగా కనిపిస్తున్నాయి. నగర పరిధి 66వ వార్డు నాగేంద్రకాలనీలోని రేషన్‌డిపో వద్ద రెండు రోజుల నుంచి అసాధారణ రద్దీ కనిపిస్తున్నది. సమీపంలో ఉన్న రేషన్ డిపో మూతపడటంతో పరిసర ప్రాంతాల ప్రజలు నాగేంద్రకాలనీలోని రేషన్‌డిపోకు రావడంతో ఉదయం నుంచి రాత్రి వరకూ రేషన్‌డిపో వద్ద జనాలు బారులుతీరుతున్నారు. కాగా పరిసర ప్రాంతాల్లోని అన్ని రేషన్‌డిపోల్లో ఇదే పరిస్థితి ఉంది.

పేదలకు దుస్తుల పంపిణీ

గాజువాకటౌన్, జనవరి 5: పేదవిద్యార్థులకు చేయూతనిచ్చేందుకు స్వచ్ఛందసంస్థలు ముందుకు రావాలని బీజేపీ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్ర కోరారు. ఎల్‌వీనగర్‌లో పేదవిద్యార్థులకు దుస్తులు, నగదు అందజేశారు. పేదల సంక్షేమానికి ప్రతిఒక్కరు సహకరించాలన్నారు. కార్యక్రమానికి బీజేపీ నగర ఉపాధ్యక్షుడు దీనంకొండ కృష్ణంరాజు అధ్యక్షత వహించారు.



క్షీణించిన పారిశుధ్యం

ఫార్మాసిటీ పునరావాస కాలనీల్లో పేరుకుపోతున్న చెత్త
డ్రైనేజీల్లో తొలగించని పూడిక
పెరుగుతున్న దోమలతో స్థానికుల ఇబ్బందులు
అధికారులు చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్

అగనంపూడి, డిసెంబర్ 27: ఫార్మాసిటీ పునరావాస కాలనీలో పారిశుధ్యం క్షీణించింది. ఎక్కడికక్కడే చెత్తకుప్పలు పేరుకుపోయాయి. డ్రైనేజీల్లో పూడిక తీయకపోవడంతో మురుగు, వాడుక నీరు రోడ్డుపైకి వచ్చేస్తోంది. దీంతో స్థానికంగా వున్న నివాసితులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. జీవీఎంసీ పారిశుధ్య కార్మికులు పూర్తిస్థాయిలో పనులు చేపట్టకపోవడంతో చెత్తకుప్పలు పెరుకుపోయి మురుగు నీరు నిలిచిపోతోంది. ముఖ్యంగా కాలనీలో లేమర్తి ప్రాథమిక పాఠశాల సమీపంలో పరిస్థితి దారుణంగా వుంది. కాలువల్లోని మురుగు రహదారిపైకి వచ్చేస్తోంది. దీనీ కారణంగా స్థానికంగా వుండలేని పరిస్థితి దాపురించిందని పలువురు పేర్కొంటున్నారు. చెత్త, మురుగు నీరు నిల్వ ఉండడం వలన దోమలు వృద్ధి చెంది రాత్రుళ్ల కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయని వాపోతున్నారు. ఫార్మాసిటీ పునరావాస కాలనీ ఈ-బోనంగి, పాలకాలయ్యపేట, ఏదూరివానిపాలెం, కొత్తపాలెం, దొప్పవానిపాలెం, ప్రాంతాల్లో పారిశుధ్య సమస్య పట్టి పీడిస్తోంది. జీవీఎంసీ పారిశుధ్య కార్మికులను పూర్తి స్థాయిలో ఇక్కడ నియమించకపోవడం వల్లే ఈ ప్రాంతంలో పారిశుధ్యం క్షీణించిందని స్థానికులు మండిపడుతున్నారు. జీవీఎంసీ శానిటరీ విభాగం అధికారులు ఇప్పటికైనా స్పందించి కార్మికుల సంఖ్యను పెంచి పునరావాస కాలనీల్లో పూర్తి స్థాయిలో పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.


ఫార్మాసిటీ కాలనీ ఈ-బోనంగి వద్ద చెత్త కుప్పలు


ప్రధాన వీధుల్లో రహదారిపై పారుతున్న మురుగునీరు

డీసీఐ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజాబ్యాలెట్

అక్కిరెడ్డిపాలెం, జనవరి 5: డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రైవేటీకరణను నిరసిస్తూ భెల్ హెచ్‌పీవీపీ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం కర్మాగారం వద్ద ప్రజాబ్యాలెట్ నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి జీటీపీ ప్రకాష్ మాట్లాడుతూ డీసీఐ ప్రైవేటీకరణను కార్మికులతోపాటు ప్రజలందరూ ఐక్యంగా వ్యతిరేకించి కేంద్రప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జీ రాంబాబు, ఎస్.జగన్నాథరావు, షహబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. అక్కిరెడ్డిపాలెంలో సీపీఎం ఆధ్వర్యంలో డీసీఐ ప్రైవేటీకరణకు నిరసనగా ప్రజాబ్యాలెట్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు లోకేష్, కోటీశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పెందగంట్యాడ జంక్షన్‌లో...

పెదగంట్యాడ: డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సీఐటీయూ నేతలు పెదగంట్యాడ జంక్షన్‌లో ప్రజాబ్యాలెట్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యకమ్రంలో సీఐటీయూ నేత ఎన్ రామారావు, వైసీపీ నేత తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ లాభాలబాటలో వున్న డీసీఐను ప్రైవేటీకరణ చేస్తాననడం అన్యాయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వలాభం కోసం ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం ప్రజలకు, కార్మికులకు మంచిది కాదన్నారు.

కార్యక్రమంలో డిల్లీరావు, కణితి అప్పలరాజు, పులి రమణారెడ్డి, యెళ్ళేటి శ్రీనివాసరావు, జెర్రిపోతలు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.


అక్కిరెడ్డిపాలెంలో ప్రజాబ్యాలెట్ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు


నిరసన తెలుపుతున్న సీటూ నేతలు

ఉక్కులో పెట్టుబడుల ఉపసంహరణ వద్దు

సీఐటీయూ నేతల నిరసన

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 5: ఉక్కు కర్మాగారంలో పదిశాతం పెట్టుబడుల ఉపసంహరణ ప్రతిపాదనకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలపడం దారుణమని స్టీల్ సీఐటీయూ నేతలు ధ్వజమెత్తారు. దీనిని ఖండిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. యూనియన్ అధ్యక్షుడు అయోధ్యరాం మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో వుందని, ప్రతీఏడాది డివిడిండ్ల రూపంలో రూ.వేలకోట్లు ప్రభుత్వానికి చెల్లిస్తోందన్నారు. ఇలాంటి సంస్థల్లో పెట్టుబడులు ఉపసంహరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నిరసన కార్యక్రమంలో సింహాచలం, వెంకటేశ్వరరావు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆరోగ్యంపై అవగాహన శిబిరం

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 5: పిల్లల మెరుగైన ఆరోగ్యంకోసం హెల్త్ ఇన్ ఎడ్యుకేషన్ కార్యక్రమం ఈనెల 6నుంచి పలు పాఠశాలల్లో జరుగుతాయని కేర్ ఎన్ గ్రో వ్యవస్థాపకులు డాక్టర్ మేఘన తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు, పిల్లల సమస్యలపై తల్లిదండ్రులకు పలు సూచనలు, సలహాలు తెలియజేస్తామన్నారు. ఉక్కునగరం చైతన్య పబ్లిక్ స్కూల్‌లో ఈకార్యక్రమం ఈనెల 6న ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

నేడు ప్రభుత్వ రంగ సంస్థలపై కేంద్ర వైఖరి సదస్సు

ఉక్కుటౌన్‌షిప్, జనవరి 5: ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ విశాఖ పర్యటనలో భాగంగా శనివారం స్టీల్ ప్లాంట్‌లో ప్రభుత్వ రంగ సంస్థలు కేంద్ర ప్రభుత్వ వైఖరి అశంపై జరిగే సదస్సులో ప్రసంగిస్తారని ఉక్కు ఏఐటీయుసీ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని ఉక్కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎల్‌ఎంఎం పార్కులో యూనియన్ ఏర్పాటుచేసిన కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సదస్సులో భాగంగా ప్రభుత్వ రంగ సంస్థల కేంద్రం అవలంభిస్తున్న వైఖరిపై విస్తృతంగా చర్చ జరుతుందన్నారు. మరో వైపు విశాఖ ఉక్కు కర్మాగారంలో 10 శాతం పెట్టుబడులు ఉపసంహరణ ప్రతిపాదనకు ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి విష్ణుదేవసాయి పార్లమెంట్‌లో వెల్లడించడాన్ని ఆయన త్రీవంగా ఖడించారు. నవ్యాంధ్రప్రదేశ్‌లో అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ఇప్పుడిప్పుడే నష్టాలు నుంచి బయట పడుతోందని ఇలాంటి సమయంలో పెట్టుబడులు ఉపసంహరణ నిర్ణయం కర్మాగారం, ఉద్యోగులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ప్లాంట్ పరిరక్షణకు సంబంధించి అన్ని యూనియన్లుతో కలిసి ఐక్యపోరాటం చేయడానికి సిద్ధంగా వున్నామని వెల్లడించారు. సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు బోసుబాబు, నాయకులు సోమన్న, మసేన్‌రావు, కేఎస్ఎన్ రావు, నరేశ్ కుమార్, రామకృష్ణ, త్రినాథ్, మిశ్రా, రాజబాబు, అప్పారావు, జయ, దేవుడు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ

సంక్షిప్తం



భెల్ హెచ్‌పీవీపీ త్రిఫ్ట్ అండ్ కోపరేటివ్ సొసైటీ కార్యాలయం

భెల్, త్రిఫ్ట్ సొసైటీ ఎన్నికలకు రంగం సిద్ధం!

అక్కిరెడ్డిపాలెం, జనవరి 5: భెల్ హెచ్‌పీవీపీ ఎంప్లాయిస్ త్రిఫ్ట్ అండ్ కో-ఆపరేటివ్ సొసైటీ పాలకవర్గ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. అయిదేళ్లకోకసారి నిర్వహించే సొసైటీ ఎన్నికలను ఫిబ్రవరి 1న నిర్వహించనున్నారు. సొసైటీ ఎన్నికల అధికారి ఎన్నికల షెడ్యుల్‌ను ప్రకటించినప్పటికీ దీనిపై ఈనెల 5 వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్టు ప్రకటించినప్పటికీ ఎటువంటి అభ్యంతరాలు రాకపోవడంతో ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈనెల 18న విడుదలచేయనున్న షెడ్యుల్ ప్రకారం ఈనెల 23న నామినేషన్‌ల స్వీకరణ, 24న నామినేషన్‌ల పరిశీలన, 25న ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, ఫిబ్రవరి 1న ఎన్నికలు నిర్వహించనున్నారు. 669 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొని 8 మంది డైరెక్టర్లను ఎన్నుకోనున్నారు. ఎన్నికైన డైరెక్టర్‌లలో అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కార్యదర్శిని ఎన్నుకోనుండగా, కోశాధికారిని భెల్ యాజమాన్యం నియమించనున్నది.

తరగిపోతున్న గెడ్డలు

పెదగంట్యాడ, జనవరి 5: జీవీఎంసీ 50వవార్డు సత్యనారాయణపురంలో గెడ్డకుఆనుకుని సుమారు 200గజాల స్థలాన్ని స్థానికంగా వుంటున్న ఓవ్యక్తి సుమారు. రూ.12,00,000లకు అమ్మకాలు సాగించారంటూ గురువారం కాలనీ అసోసియేషన్ సభ్యులు స్థానిక తహసీల్దారుకు పిర్యాదు చేశారు. దీంతో ఆర్‌ఐ పావని, విఆర్‌వో ఆనంద్‌లు స్థలాన్ని పరిశీలించారు. సర్వే నిర్వహించి ఎంత స్థలం గెడ్డలో కలిసిందో ఆభాగాన్ని తొలగిస్తామని తహసీల్దారు పార్వతీశ్వరరావు తెలిపారు.

ఎన్‌టీఆర్ జలసిరిపై సమీక్ష

వీశాఖపట్నం, జనవరి 5: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్‌టిఆర్ జలసిరి పథకంలో భాగంగా రైతులకు రాయితీపై ఇస్తున్న సోలార్ పంప్‌సెట్లపై శుక్రవారం ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. నెడ్‌క్యాప్ (ఎన్‌ఆర్‌ఈడిసిఎపి) వైస్ చైర్మన్ ఎండీ ఎం.కమలాకరబాబు, ఏపీ ఎస్‌పీడీసిఎల్ సీఎండీ ఎంఎం నాయక్, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై.దొర ఆధ్వర్యంలో జరిగిన సమీక్షలో ఛానల్ పార్టనర్స్ మరియు సప్లయర్స్ పాల్గొన్నారు. హెచ్.వై.దొర మాట్లాడుతూ ఏపీఈపీడీసీఎల్ పరిధిలో ఇప్పటి వరకూ 4,100 మంది రైతులు సోలార్ పంప్‌సెట్లకు చెల్లించామని, ఇప్పటివరకూ 2,721 సోలార్ పంప్‌సెట్లు అమర్చామన్నారు.

విశాఖ తూర్పు

నియోజకవర్గం

ఎంవీపీ కాలనీ - ఆరిలోవ - ఏయూ - ఆశీల్‌మెట్ట - బీచ్‌రోడ్ - పెదవాల్తేరు
మద్దిలపాలెం - విశాలాక్షినగర్ - వెంకోజీపాలెం - రామ్‌నగర్ - సిరిపురం

కృష్ణా కళాశాలలో 'విద్య-వికాసం'పై అవగాహన కార్యక్రమం

మద్దిలపాలెం: డాక్టర్ వీఎస్‌కృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం 'విద్య-వికాసం'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యారంగ చరిత్రపై శాస్త్రీయంగా అవగాహన పెంచుకుంటే వర్తమానానికి ఉపయుక్తమవుతుందని చెప్పారు. జవహర్‌నాలెడ్జ్ సెంటర్ ద్వారా విద్యార్థులకు నైపుణ్యత పెంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఉత్తమ ప్రతిభ విద్యార్థులకు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సహాయంతో ఉపకారవేతనాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

నిత్యం ట్రాఫిక్ జామ్‌లే

శివాజీ పార్కు స్టేట్ బ్యాంక్ కాలనీ మెయిన్ రోడ్డు పక్కన ఉన్న షాపుల వల్ల వాహన చోదకులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీ ప్రవేశంలో రోడ్డు మీదకు ఈ షాపులు ఏర్పాటు చేయడం. వీటిఅవసరం మీద వచ్చిన వారు తమ వాహనాలు రోడ్డు మీదనే నిలిపి గంటల కొలది సమయం షాపింగ్ చేయడం వల్ల తరచూ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్నది. ఈ రోడ్డు నుంచిఆదర్శనగర్ కాలనీకి వెళ్లేందుకు కూడా ఇదే రోడ్డు కావడంవల్ల రాక పోకలు సాగించాల్సిన వారంతా ఇబ్బంది పడుతున్నారు. ఇదే షాపుల వద్దకు ఆకతాయిలు చేరి వెకిలి చేష్టలు చేస్తున్నారు. రోడ్డు నుంచి రాకపోకలు సాగించేందుకు మహిళలు ఇబ్బంది పడుతున్నారు. జీవీఎంసీ, ట్రాఫిక్ పోలీస్ అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

ఈ-పాస్ యంత్రాలు పనిచేయక ఇక్కట్లు

రేషన్ షాపుల వద్ద పడిగాపులు

సంక్రాంతి కానుకలందక నిరాశ

పెదవాల్తేరు, జనవరి 5: సంక్రాంతి ముందు నిరుపేదలకు నిత్యావసరాలు అందిస్తే వారు ఆనందోత్సాహాలతో సంక్రాంతి జరుపుకుంటారని ప్రభుత్వంఆశిస్తే,ఆలక్ష్యాన్ని ఈ-పాస్ యంత్రాలు దెబ్బతీస్తున్నాయి. సంక్రాంతి కానుకల కోసం ఎంతో ఆశతో వస్తున్న లబ్ధిదారులు పడిగాపులు పడుతున్నా ప్రయోజనం దక్కడం లేదు. దీంతో ఉసూరు మంటున్నారు. గ్రేటర్ 17, 18వ వార్డుల్లో పరిస్థితి ఇందుకు ఉదాహరణ. జీవీఎంసీలో చాలాచోట్ల ఇదే పరిస్థితి ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలు విడుదల చేసిన విషయం తెలిసిందే. సంక్రాంతి కానుకలో భాగంగా నూనె, కంది పప్పు, శనగ పప్పు, బెల్లం తదితర వస్తువులు ప్రత్యేక ప్యాకెట్లలో అందజేస్తున్నారు. పండగ నాటికి ఎంతో ఉపయుక్తమయ్యే వస్తువులు కావడంతో నిరు పేదలు ఉదయం ఐదు గంటలకే రేషన్ షాపుల వద్ద క్యూ కడుతున్నారు.



పెదవాల్తేరు రేషన్ డిపో వద్ద ఉదయం ఐదు గంటలకే క్యూలో ఉన్న లబ్ధిదారులు

తీరా ఎనిమిది గంటలకు డీలర్ వచ్చి రేషన్ డిపో తెరిచాక వారి ఆశపై నీళ్లుచల్లినట్లవుతోంది. రేషన్ డిపో లో ఈ-పాస్‌లు మొరాయించడం, జనాలకు రేషన్ వేరుగా, చంద్రన్న సంక్రాంతి కానుకలకు వేర్వేరుగా వేలిముద్ర తీసుకుంటడడంతోమరీఅలస్యమవుతోంది. సాయంత్రం ఐదు గంట లైనా కొద్ది మందికే సరుకులు అందుతుండడంతో మిగిలినవారుఉసూరు మంటూ వెనుదిరుగుతున్నారు. పనులు మానుకుని ఎన్నాళ్లిలా వస్తువుల కోసం తిరగగలమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని ఈ-పాస్ యంత్రాలు సత్వరం పనిచేసేలా చూడాలని, అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని సూచిస్తున్నారు.



సరుకుల పంపిణీ పరిశీలిస్తున్న దృశ్యం

రేషన్ బియ్యం వినియోగించాలి

పెదవాల్తేరు: ప్రభుత్వం సమున్నత ఆశయంతో అందిస్తున్న రేషన్ బియ్యాన్ని ప్రతి ఒక్క లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ఫుడ్ కమిటీ సభ్యులు ఎల్.బి.వెంకటరావు అన్నారు. చినవాల్తేరు పరిధిలోని పలు డిపోలను శుక్రవారం ఆయన పౌరసరఫరాల శాఖ ఆర్ఐ కె.అనిల్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. చంద్రన్న సంక్రాంతి కానుక సరిగా అందుతున్నదీ లేనిదీ అడిగి తెలుసుకున్నారు. రేషన్ బియ్యాన్ని బయట ఎక్కువ ధరకు అమ్ముకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మాకిన ప్రసాద్, డీలర్లు ఉన్నారు.

శ్రీకాంత్‌నగర్‌కు ఆర్టీసీ నూతన సిటీ సర్వీస్

ఆరిలోవ: ఆరిలోవ ఒకటో వార్డు శ్రీకాంత్ నగర్‌కు ఆర్టీసీ అధికారులు శనివారం నుంచి సిటీ బస్సు నడపాలని నిర్ణయించారు. తమ కాలనీకి సిటీ బస్సు వేయాలని చాలా కాలంగా స్థానికుల కోరికను అధికారులు ఇన్నాళ్లకు నెరవేర్చారు. రూట్ పరిశీలన జరిపిన అనంతరం శనివారం 11 గంటల నుంచి ఈ బస్సు నడపాలని నిర్ణయించారు. అధికారుల నిర్ణయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కేన్సర్ రోగుల కోసం స్వచ్ఛంద రక్తదానం



రక్తదానం చేస్తున్న ఆసుపత్రి సిబ్బంది

విశాఖపట్నం, జనవరి 5, (ఆంధ్రజ్యోతి) : కేన్సర్ రోగుల కోసం మహాత్మాగాంధీ కేన్సర్ ఆసుపత్రి సిబ్బంది శుక్రవారం స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఎంవీపీలోని ఆసుపత్రి ఆవరణలో లయన్స్ రక్తనిధి సహకారంతో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరాన్ని ఆసుపత్రి ఎమ్‌డీ వి.మురళీకృష్ణ, మెడికల్ డైరక్టర్ సీతారామస్వామి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేన్సర్‌ను మొదటి దశలోనే గుర్తించాలని, సరైన ఆహార నియమావళి, ఆరోగ్య సూత్రాలు పాటించడం ద్వారా ఉపశమనం పొందవచ్చునని తెలిపారు. కేన్సర్ రోగుల శస్త్ర చికిత్స సమయంలో రక్త ఆవశ్యకతను గుర్తించి ఆసుపత్రి సిబ్బంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా 80 మంది వైద్యులు, ఉద్యోగులు రక్తదానం చేశారు. ఆసుపత్రి సిబ్బంది, లయన్స్ రక్తనిధి సిబ్బంది, వైద్యులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ జలసిరిపై సమీక్ష

విశాఖపట్నం, జనవరి 5: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్‌టిఆర్ జలసిరి పథకంలో భాగంగా రైతులకు రాయితీపై ఇస్తున్న సోలార్ పంప్‌సెట్లపై శుక్రవారం ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. నెడ్‌క్యాప్ (ఎన్‌ఆర్‌ఈడిసిఎపి) వైస్ చైర్మన్ ఎండీ ఎం.కమలాకర బాబు, ఏపీఎస్‌పీడీసిఎల్ సీఎండీ ఎంఎం నాయక్, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై.దొర ఆధ్వర్యంలో జరిగిన సమీక్షలో ఛానల్ పార్టనర్స్ మరియు సప్లయర్స్ పాల్గొన్నారు. హెచ్.వై.దొర మాట్లాడుతూ ఏపీఈపీడీసీఎల్ పరిధిలో ఇప్పటి వరకూ 4,100 మంది రైతులు సోలార్ పంప్‌సెట్లకు చెల్లింపులు జరిపారని, ఇప్పటివరకూ 2,721 సోలార్ పంప్‌సెట్లు అమర్చామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 31 తేదీలోపు పూర్తి చేయాలని సోలార్ ఛానల్ పార్టనర్స్‌ను నెడ్‌క్యాప్ ఎండి ఎం.కమలాకరబాబు ఆదేశించారు. ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ మాట్లాడుతూ త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన సహకారాన్ని సోలార్ ఛానల్ పార్టనర్స్‌కి అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్లు బొడ్డు శేషకుమార్, టివీఎస్ చంద్రశేఖర్, సోలార్ అండ్ కమర్షియల్ జనరల్ మేనేజర్ డి.సుమన్ కళ్యాణి పాల్గొన్నారు.

మద్యం సేవించి ఆటోనడిపిన డ్రైవర్‌కు జైలు, జరిమానా

ఆరిలోవ: మద్యం సేవించి ఆటో నడిపిన మట్ట వెంకటరావు అనే వ్యక్తికి మూడు రోజులు జైలు, 200 రూపాయల జరిమానా విదిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. గతనెల 31న తెన్నేటి పార్క్ వద్ద ఆరిలోవ ట్రాఫిక్ జోన్ ఎస్ఐ ఎం.జ్యోతి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా వెంకటరావు ఆటో నడుపుకొంటూ వచ్చాడు. బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు నిర్వహించగా అతను మద్యం సేవించి ఉన్నట్లు తేలడంతో కేసు నమోదు చేశారు. కేసు పరిశీలించిన న్యాయమూర్తి ఈ విధంగా తీర్పు చెప్పారు.

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413




మాట్లాడుతున్న డీన్ వెంకయ్య

తోటగరువు హైస్కూల్లో ఆదిత్య ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

ఆరిలోవ: తోటగరువు ఉన్నత పాఠశాలలో ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు సేవా శిబిరం ఏర్పాటు చేశారు. కళాశాల డీన్ కె.వెంకయ్య ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువ మంది నిరుపేదలు ఉన్నందున ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం వారికి ఎంతో ఉపయుక్తమవుతుందని అన్నారు. శిబిరంలో భాగంగా నిరుపేదలకు వైద్య సేవలు, వీధుల్ని శుభ్రం చేయడం, ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ప్రయోజనాలు తదితర అంశాలపై ప్రజల్ని చైతన్యపరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు డానియల్ కుమార్, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు, టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి బుడుమూరు గోవింద్, ఆదిత్య బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.జగదీశ్వరరావు, ఎన్‌ఎస్‌ఎస్ పీఓలు డాక్టర్ పి.వి.రామ్, జి.కె.పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్లు



ఉషారాణి, నివేదిత, హరిత, ఎం.లక్ష్మి, సుజాత, చంద్రశేఖర్

ఎంవీపీకాలనీ,జనవరి 5: వివిధ విభాగాల్లో పరిశోధనలు చేసిన ఆరుగురికి ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్లు ప్రకటించింది. సంస్కృత విభాగంలో రెక్టార్ కె.గాయత్రిదేవి మార్గదర్శకత్వంలో సూర్యకిరణాలు సకల రోగాలను నివారించడమే కాక మనోవాంఛలను, ఐశ్వర్యకారకాలను, సిద్ధిని, మోక్షాన్ని కలిగిస్తాయని 'మయూర విరచిత సూర్య సేతకే వైద్యాంశహ యాకమ్ అధ్యయనమ్' అనే అంశంపై టి.ఉషారాణి చేసిన పరిశోధనలకు డాక్టరేట్ ప్రకటించింది. బోటనీ విభాగంలో ఆచార్య పి.బలరామస్వామి మార్గదర్శకత్వంలో గిరిజనులు అటవీ ఉత్పత్తులను ఔషధాలుగా, ఆహారంగా, నారలుగా తయారు చేయడంలో కలిగివున్న నైపుణ్యాలపై 'నాన్ టింబర్ ఫారెస్ట్ ప్రొడక్ట్స్ ఆఫ్ ట్రైబ్స్ ఇన్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ఆంధ్రప్రదేశ్ ఇండియా' అనే అంశంపై డాక్టర్ వియస్ కృష్ణా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు టి.ఎం.ఎ.నివేదిత చేసిన పరిశోధనలకు డాక్టరేట్ లభించింది. ఇంజనీరింగ్ కెమిస్ట్రీ విభాగంలో ఆచార్య బి.వెంకటేశ్వరరావు మార్గదర్శకత్వంలో జల కాలుష్యాన్ని తగ్గించేందుకు సింథసిస్ అండ్ క్యారక్టరైజేషన్ ఆఫ్ మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్‌పై చేసిన పరిశోధనలకు హరితకు డాక్టరేట్ లభించింది. బోటనీ విభాగంలో ఆచార్య డి.సంధ్యాదీపిక మార్గదర్శకత్వంలో దానిమ్మసాగులో ప్రబలే తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పరిశోధనలు చేసిన లక్ష్మి మొట్టాడికి డాక్టరేట్ లభించింది. మెటలర్జీ ఇంజనీరింగ్ విభాగంలో ఆచార్య భార్గవరామ్మోహనరావు, ఆచార్య అవధాని మార్గదర్శకత్వంలో పరిశోధనచేసిన స్టీల్ ప్లాంట్ ఉద్యోగి చంద్రశేఖర్‌కు డాక్టరేట్ లభించింది. ఈయన షెడ్యూలింగ్‌లో నూతన విధానం ద్వారా స్టీల్ తయారీకి ఉపయోగపడే విధానాలపై పరిశోధనలు చేశారు. ఎకనామిక్స్ విభాగంలో ఆచార్య సిహెచ్.అప్పారావు మార్గదర్శకత్వంలో పరిశోధనలు చేసిన ఎ.ఆర్.టి.సుజాతకు డాక్టరేట్ లభించింది. మహిళలు సూక్ష్మ పరిశ్రమలు స్థాపించి అభివృద్ధి చెందుతున్న విధానం, ఎదుర్కొంటున్న సమస్యలపై ఈమె అధ్యయనం చేశారు.

విశాఖ దక్షిణం నియోజకవర్గం

నగర మార్కెట్లోకి కూర పెండ్లం



జ్ఞానాపురం, జనవరి 5: నగర మార్కెట్లోకి కూర పెండ్లం దుంపలు వచ్చేశాయి. రాజమండ్రి, రావులపాడు తదితర ప్రాంతాలనుంచి జ్ఞానాపురం హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌కు రైతులు ఈ సరుకును తరలించారు. వీటి ధర పది కిలోలు రూ.170లుగా పలికింది.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243
ikm.krishnamurty@gmail.com

రైల్వే స్టేషన్‌లోని వెళ్లాలంటే కష్టం

విశాఖ రైల్వేస్టేషన్ మెయిన్ గేట్లకు ఎదురు వివిధ రకాల వాహనాలు నిలుపుతున్నారు. ఆటోలు, ట్యాక్సీ, క్యాబ్‌లు, జీపులు గేట్లకు ఎదురుగా గొలుసుకట్టుగా నిలిపి వాటి డ్రైవర్లు రైల్వే స్టేషన్ నుంచి బయటకు వచ్చే ప్రయాణికులను పిలుస్తున్నారు. వాహనాల కెపాసిటీ మేరకు ప్రయాణికులు ఎక్కేవరకు వాటిని అలాగే ఉంచుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రయాణికులను రైల్వే స్టేషన్‌కు వచ్చే ఆటోలు, ట్యాక్సీలు ఇదే పంథాను అవలంభిస్తున్నాయి. దీంతో మెయిన్ రోడ్డు నుంచి రైల్వే స్టేషన్‌లోకి రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- తాటికొండ జగదీష్, స్టీల్‌ప్లాంట్

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 7013642413



డ్రైనేజీలు పూడుకుపోయాయి

కొత్తజాలరిపేట ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న డ్రైనేజీలు పూడుకుపోయాయి. డ్రైనేజీ గోడల అంచులు కూలి పడిపోవడం, డ్రైనేజీలపై ఉన్న సిమెంట్ పలకలు విరిగి అందులోనే పడిపోవడంతో అవి పూడుకుపోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన మురుగు, వ్యర్థాలు దిగువకు పోయేందుకు వీలులేకుండా ఉంది. రెండు నెలలుగా ఇదే పరిస్థితి. వీటి నుంచి విపరీతమైన దుర్వాసన వెలువడుతున్నది. దోమలు వృద్ధి చెంది స్థానికులను బాధిస్తున్నాయి. డ్రైనేజీలను సరిచేసి, ఇందులో చేరిన పూడిక, డెబ్రిస్ వంటివి తొలగించాలని జీవీఎంసీ అధికారులకు రెండు మార్లు విజ్ఞప్తి చేశాం. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- ఎం.బి.రాజు, కొత్తజాలరిపేట

ఘనంగా ధనుర్మాస పూజలు

అల్లిపురం, జనవరి 5: అల్లిపురం వెంకటేశ్వరమెట్ట వద్ద ఉన్న బలిగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ధనుర్మాస పూజలు చేశారు.



కుట్టు మెషీన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



గర్భిణులకు సీమంతం చేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి, కృష్ణబాబు

ప్రజా సంక్షేమమే ధ్యేయం

▸▸ **ఎమ్మెల్యే వాసుపల్లి**

పూర్ణామార్కెట్, జనవరి 5: ప్రజా సంక్షేమం, అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. వన్‌టౌన్‌లోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించి అభివృద్ధి బాటలో నడిపించడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు చెప్పారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్టు చెప్పారు. పేదలందరికీ ప్రభుత్వ గృహాలు అందించాలన్న లక్ష్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు వెళుతున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించడానికి కృషి చేస్తున్నామని విశాఖ పోర్టు ట్రస్ట్ చైర్మన్ ఎం.టి.కృష్ణబాబు చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఖర్చుకు వెనుకాడడం లేదని, పోర్టు రక్షణ గోడను 11 అడుగులకు పెంచామని చెప్పారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు గర్భిణులకు సీమంతం చేశారు. టీడీపీ మహిళా నాయకురాలు కేదారి లక్ష్మి, నాయకులు జర్రిపోతుల ప్రసాద్, బంగారి రవిశంకర్, రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హస్త కళలను ప్రోత్సహించాలి

▸▸ **మంత్రి కామినేని శ్రీనివాస్**

ఎంవీపీ కాలనీ, జనవరి 5: దేశీయ సంప్రదాయమైన హస్త కళాకారుల ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా మేటి కళాత్మక వస్తువుల తయారీకి వారిని ప్రోత్సాహించిన వారం అవుతామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సీబీఎండీ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను శుక్రవారం రాత్రి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హస్తకళల ఉత్పత్తులలో నాణ్యత, నైపుణ్యం నిండుగా కనిపిస్తున్నాయన్నారు. ఎంపీ డాక్టర్ కంభంపాటి హరిబాబు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్, సోము వీర్రాజు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. క్రాఫ్ట్ బజార్‌లో కొలువుదీరిన గ్రామీణ, చిన్న తరహా ఉత్పత్తిదారుల వస్తువులు, బెంగాలీ జూట్ వస్తువులు, ఖాదీ వస్త్రాలు, గిరిజన తేనే పరిశీలించారు. క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ కన్వీనర్ ఎం.ఎం.ఎన్.పరశురామరాజు పాల్గొన్నారు.



ఉత్పత్తులను తిలకిస్తున్న మంత్రి కామినేని

ఆస్పత్రి ఎదుట మృతుని బంధువుల ఆందోళన

మహారాణిపేట, జనవరి 5: వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా కారణంగానే మృతి చెందాడంటూ రోగి బంధువులు మహారాణిపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి వద్ద శుక్రవారం ఆందోళన చేశారు. శుక్రవారం మహారాణిపేటలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో గొల్లలపాలేనికి చెందిన వల్లా అప్పారావు (69) అనే చికిత్స పొందుతూ మృతి చెందారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్య కారణంగానే అప్పారావు మృతి చెందడానికి అతని కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేశారు.

మహారాణిపేట పోలీసులు వచ్చి నచ్చజెప్పడంతో వారు మృతదేహాన్ని తీసుకుని వెళ్లిపోయారు.

రైతులకు సోలార్ పంప్ సెట్లు త్వరితగతిన అమర్చాలి

▸▸ **31లోగా పూర్తి చేయాలి**

▸▸ **ఈపీడీసీఎల్ సీఎండీ దొర**

▸▸ **ఎన్‌టీఆర్ జలసిరిపై సమీక్ష**

విశాఖపట్నం, జనవరి 5: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్‌టీఆర్ జలసిరి పథకంలో భాగంగా రైతులకు రాయితీపై ఇస్తున్న సోలార్ పంప్‌సెట్లపై శుక్రవారం ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. నెడ్‌క్యాప్ (ఎన్ఆర్ఈడిసిఎపి) వైస్ చైర్మన్ ఎండీ ఎం.కమలాకర బాబు, ఏపీఎస్‌పీడీసిఎల్ సీఎండీ ఎంఎం నాయక్, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై.దొర ఆధ్వర్యంలో జరిగిన సమీక్షలో చానల్ పార్టనర్స్, సప్లయర్స్ పాల్గొన్నారు. హెచ్.వై.దొర మాట్లాడుతూ ఏపీఈపీడీసీఎల్ పరిధిలో ఇప్పటి వరకూ 4,100 మంది రైతులు సోలార్ పంప్‌సెట్లకు చెల్లింపులు జరిపారని, ఇప్పటివరకూ 2,721 సోలార్ పంప్‌సెట్లు అమర్చామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 31 తేదీలోపు పూర్తి చేయాలని సోలార్ ఛానల్ పార్టనర్స్‌ను నెడ్‌క్యాప్ ఎండీ ఎం.కమలాకరబాబు ఆదేశించారు. ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ మాట్లాడుతూ త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన సహకారాన్ని సోలార్ చానల్ పార్టనర్స్‌కి అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్లు బొడ్డు శేషకుమార్, టివీఎస్ చంద్రశేఖర్, సోలార్ అండ్ కమర్షియల్ జనరల్ మేనేజర్ డి.సుమన్ కళ్యాణి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న హీరో రేవంత్

విమాక్స్‌లో సారథి చిత్ర యూనిట్ సందడి

జగదాంబ సెంటర్, జనవరి 5: విశాఖ నుంచి హీరోగా సినీ చిత్ర రంగంలో అడుగు పెడుతున్న తనను ప్రేక్షకులు ఆదరించాలని హీరో రేవంత్ కోరారు. ఆయన హీరోగా నటించిన సారథి చిత్రం శుక్రవారం విడుదలైంది. ఈ సందర్భంగా యూనిట్ సభ్యులు విమాక్స్ థియేటర్‌కు ఉదయం షోకు వచ్చారు. చిత్రం విడుదల సందర్భంగా హీరో రేవంత్ కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, నిర్మాత, డైరెక్టర్‌గా విజయవాడకు చెందిన అల్లం భువన్ వ్యవహరించారన్నారు. ఎంతో బాగా చిత్రాన్ని తెరకెక్కించారన్నారు. అనంతరం ప్రేక్షకులతో కలిసి యూనిట్ సభ్యులు చిత్రాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు అల్లం భువన్, విమాక్స్ వాసు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ రవిరాజును సత్కరిస్తున్న దృశ్యం

'పెరుగుతున్న కిడ్నీ రోగులు'

మహారాణిపేట, జనవరి 5 : ప్రపంచవ్యాప్తంగా కిడ్నీ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ టి.రవిరాజ్ తెలిపారు. శుక్రవారం ఆంధ్ర వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిగ్రస్తులకు హిమోడయాలసిస్ విధానం అతి ఖరీదైన చికిత్సగా మారిందన్నారు. హిమో డయాలసిస్ చికిత్స తాత్కాలిక ఉపశమనమనేని తెలిపారు. జీవన్ ధాన్ విధానం ద్వారా కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరుపుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పీవీ సుధాకర్, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

లక్ష తులసి పూజ రేపు

మహారాణిపేట, జనవరి 5: శ్రీకృష్ణ చైతన్య మఠంలో వ్యాస పూజా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు కృష్ణ చైతన్యమఠం అధ్యక్షుడు శ్రీ మద్ త్రిదండి స్వామి బీపీసీ కేశవ మహారాజ్ తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ వద్ద కృష్ణ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 7న లక్ష తులసి పూజ చేయనున్నట్టు చెప్పారు.

4 ఆంధ్రజ్యోతి
విశాఖ సిటీ • శనివారం
6 జనవరి 2018
www.andhrajyothy.com

విశాఖ ఉత్తరం నియోజకవర్గం

అక్కయ్యపాలెం - కంచరపాలెం - సీతమ్మధార - మర్రిపాలెం - రైల్వే న్యూ కాలనీ - సీతంపేట - తాటిచెట్లపాలెం - మురళీనగర్ - మాధవధార

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేకం



వన్‌టౌన్, జనవరి 5: శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక క్షీరాభిషేకాన్ని నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు ఈ ప్రత్యేక పాలాభిషేకాన్ని ఉభయదాతలతో జరిపారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో అమ్మవారికి పంచామృతాభిషేకాలు చేశారు.



తాటిచెట్లపాలెం : మహిళలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



అక్కయ్యపాలెం : 12వ వార్డులో విద్యావికాసంపై నిర్వహిస్తున్న ర్యాలీ



మురళీనగర్ : బర్మా క్యాంపులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జన్మభూమితో ప్రజా సమస్యల పరిష్కారం

» ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

అక్కయ్యపాలెం/ తాటిచెట్లపాలెం : జన్మభూమి-మా ఊరు కార్యక్రమంతో అనేక ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నరు. అబీద్‌నగర్‌లోని షాదీఖానా కల్యాణమండపంలో 33, 34 వార్డులకు శుక్రవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హులం దరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక నుంచి అర్హులు ఉంటే ఒకే కుటుంబంలో ఇద్దరు కూడా పింఛను పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాల మేరకు ప్రతి ఒక్కరికి ఇల్లు పథకం ద్వారా అర్హులందరికీ గూడు కల్పిస్తామన్నారు. ప్రధాని-చంద్రన్న బీమా గుర్తింపు కార్డులు జీవీఎంసీ సిబ్బంది ఇంటింటికి వచ్చి ఇస్తారన్నారు. అంతకుముందు గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జీవీ ఎంసీ ఏడీసీ మూర్తి, జడ్పీ రమణమూర్తి, ఏపీడీ చిట్టిబాబు, హౌసింగ్ ఏఈ వర్మ, ఏఎంహెచ్‌వో మురళీమోహన్ తదితరులు ఆయా వార్డుల టీడీపీ, బీజేపీ అధ్యక్షులు వి.రాఘవమ్మ, వాసుపల్లి రాజు, కొప్పిశెట్టి శంకరావు, మాజీ కార్పొరేటర్ ముత్యాలనాయుడు, నాయకులు భీశెట్టి నూకేశ్వరరావు, బి.సంజీవ్‌నాయుడు, మోకిని సత్తిబాబు, కె.అప్పలనర్సమ్మ పాల్గొన్నారు.

అలాగే 12వ వార్డులో తెలుగుయువత నాయకుడు ముక్కా కిశోర్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యా వికాసంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్డులోని వివిధ ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. జన్మభూమి కమిటీ కన్వీనర్ తారా పద్మజ, వై.రమణ, వి.నాగలక్ష్మి, అండన్‌వాడీ టీచర్ జె.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మురళీనగర్‌లో..

మురళీనగర్ : నగర పరిధి 38వ వార్డు బర్మాకాంప్, 39వ వార్డు మాధవధార ఉడా కాలనీలో శుక్రవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమ్నాన నిర్వహించి విద్య-ప్రాధాన్యం అంశపై అవగాహన కల్పించారు. వార్డు శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాధవధార ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే 38వ వార్డు బర్మాకాలనీలో జరిగిన కార్యక్రమంలో వార్డు ఇంజనీరింగ్ ఏఈ గుప్తా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సూరిబాబు ఆధ్వర్యంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జన్మభూమి

కంచరపాలెం, జనవరి 5 : జీవీఎంసీ పరిధి కొండవాలు ప్రాంతాలు 35, 37, 36 వార్డులకు సంబంధించి శనివారం కైలాసపురం దరి డీఎల్‌బీ మైదానంలో 'జన్మభూమి-మా ఊరు' నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి సంబంధిత వార్డు ప్రజలు పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

నరసింహనగర్ రైతుబజార్‌లో మార్కెటింగ్ డీడీ తనిఖీలు



తనిఖీలు నిర్వహిస్తున్న డీడీ సుధాకర్

అక్కయ్యపాలెం, జనవరి 5 : నరసింహనగర్ రైతుబజార్‌లో మార్కెటింగ్ శాఖ ఉపసంచాలకులు (డీడీ) పీవీ సుధాకర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైతులు కూరగాయలు ఎక్కడ నుంచి తీసుకొని వస్తున్నారని ఆరా తీశారు. కార్డులో ఉన్న కూరగాయలు మాత్రమే విక్రయించేలా చర్యలు చేపట్టాలని ఎస్టేట్ అధికారి జగదీశ్వరరావును ఆదేశించారు. రైస్, కిరాణా షాపుల్లో స్టాక్‌కు సంబంధించిన బోర్డులు ఉండాలని చెప్పారు. డీడీతో పాటు ఆ శాఖ సీనియర్ అసిస్టెంట్ అశోక్ ఉన్నారు.

ఘనంగా గ్యార్వీషరీఫ్ చందనోత్సవ యాత్ర



ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

మర్రిపాలెం జనవరి 5 : గ్యార్వీషరీఫ్ ఉత్సవాల్లో భాగంగా మసీద్ -ఇ-అల్‌ఖదీర్ అధ్వర్యంలో జాకీర్ హుస్సేన్‌నగర్‌లో శుక్రవారం చందనోత్సవ యాత్రను ఘనంగా నిర్వహించారు. మసీదులో శుక్రవారం తెల్లవారుజామున ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించారు. చిన్నారులు ఖురాన్ పఠించారు. సాయంత్రం వార్డులోని పలుకాలనీలలో చందనోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉర్స్ కమిటీ అధ్యక్షుడు షేక్ నూరి, మసీద్ కమిటీ అధ్యక్షుడు ఉస్మాన్ అలీ, కార్యదర్శి అన్సర్ అలీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ సర్వర్ కమిటీ సభ్యులు మున్నా, జిలాని, ఖాజా నిజాముద్ధీన్ అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

డీసీఐ ప్రైవేటీకరణపై వైసీపీ, సీపీఎం ప్రజాబ్యాలెట్

కంచరపాలెం, జనవరి 5 : డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరుతూ వైసీపీ, సీపీఎం నేతలు శుక్రవారం ప్రజాబ్యాలెట్ నిర్వహించారు. కంచరపాలెం రైతు బజారు వద్ద నిర్వహించిన సంతకాల సేకరణ, బ్యాలెట్ కార్యక్రమంలో వైసీపీ ఉత్తర సమన్వయకర్తలు పసుపులేటి ఉషాకిరణ్, సత్తి రామకృష్ణారెడ్డి, సీపీఎం నాయకురాలు బొట్టా ఈశ్వరమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విశాఖ నగరాభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు కీలకంగా



ప్రజాబ్యాలెట్, సంతకాలు సేకరిస్తున్న వైసీపీ, సీపీఎం నేతలు

పాత్ర పోషిస్తున్నప్పటికీ వాటిని ప్రైవేటుపరం చేసేందుకు పూనుకోవడం దురదృష్టకరమన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుని డీసీఐ ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు చేపడతామన్నారు. దాదాపు రెండు నెలలు నుంచి డీసీఐ ఉద్యోగులు ఆందోళన చేపడుతున్నా స్థానిక ఎంపీ హరిబాబు గాని, బీజేపీ నాయకులు గాని వారిని పరామర్శించకపోవడం విచాకరమన్నారు. డీసీఐ ఉద్యోగుల వెంట సీపీఎం, వైసీపీలు దన్నుగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ 36వ వార్డు నాయకుడు కాయిత పైడి రత్నాకర్‌రావు, జిలాని, సీపీఎం నాయకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణ ధ్రువపత్రాల పంపిణీ



ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులు

కంచరపాలెం, జనవరి 5 : స్థానిక అశోక్ నగర్‌లో గల బౌద్ధాలయంలో నిర్వహిస్తున్న కంప్యూటర్ ఉచిత శిక్షణలో కోర్సు పూర్తిచేసి తుది పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం మెరిట్ ధ్రువపత్రాలను ఆంధ్ర బౌద్ధ సమాజం ప్రధాన కార్యదర్శి కె.రాజుగణేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తాము నేర్చుకున్న నైపుణ్యంతో జీవనోపాధిని పొంది ఆదర్శంగా నిలవాలన్నారు. బౌద్ధాలయంలో ఉచితంగా కంప్యూటర్, టైలరింగ్ తదితర కోర్సుల్లో వందలాదిమంది శిక్షణను పొంది పలుచోట్లు ఉపాధిని పొందుతున్నారన్నారు. కంప్యూటర్ శిక్షణను అందించిన టీచర్ సునీల్‌ను రాజుగణేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిమళ,అన్నపూర్ణ తదితరలు పాల్గొన్నారు.

బహిరంగ మల, మూత్ర విసర్జన నిర్మూలనపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కంచరపాలెం, జనవరి 5 : ఆరు బయట మల మూత్ర విసర్జన చేయడం ద్వారా అనారోగ్యం ప్రబలుతుందని జీవీఎంసీ కంచరపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.మేరీ పేర్కొన్నారు. జన్మభూమి-మన ఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాఠశాల విద్యార్థులు ఒపెన్ డెఫికేషన్ ఫ్రీ (ఓడీఎఫ్)పై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పీఎస్ఎన్.మూర్తి ఝాన్సీ రాణి, నళిని తదితరలు పాల్గొన్నారు.

ఫుట్‌ప్రింట్స్ ఆఫ్ గోల్డ్ మైనింగ్ హెరిటేజ్ ఇన్ ఇండియా పుస్తకావిష్కరణ

సీతంపేట, జనవరి 5 : ద్వారకానగర్‌లో గల పౌరగ్రంథాలయంలో ప్రజాస్పందన ఆధ్వర్యంలో విశ్రాంత ఇండియన్ బ్యూర్ ఆఫ్ మైన్స్, మినిసీ ఆఫ్ మైన్స్ నాగపూర్ డాక్టర్ ఆదిభట్ల శాంతారామ్ రాసిన ఫుట్‌ప్రింట్స్ ఆఫ్ గోల్డ్ మైనింగ్ హెరిటేజ్ ఇన్ ఇండియా పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రజా స్పందన వ్యవస్థాపకులు సీఎస్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏయూ ఉపకులపతి జి.నాగేశ్వరావు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనింగ్ వ్యవస్థ చరిత్రను తన జీవితంలో నేర్చుకున్న అంశాలను పుస్తక రూపంలో డాక్టర్ ఆదిభట్ల శాంతారామ్ చక్కగా రూపొందించారన్నారు. రచయిత డాక్టర్ ఎ.శాంతారామ్ మాట్లాడుతూ మైనింగ్‌లు మూసివేయడం వల్ల ఉద్యోగ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఏయూ వీసీ నాగేశ్వరరావు, రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు తదితరులు

అవకాశాలు, రాబడి కోల్పోయామన్నారు. తాను రాసిన పుస్తకంలో మైనింగ్ చరిత్రను తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.ఉమామహేశ్వరరావు, ఆచార్య చందు సుబ్బారావు, పలువురు సాహితీప్రియులు పాల్గొన్నారు.

పెందుర్తి
నియోజకవర్గం

నేటి నుంచి సింహాద్రిలో సౌత్ రీజియన్ స్పోర్ట్స్ మీట్

పరవాడ, జనవరి 5: సింహాద్రి సూపర్ థర్మల్ విద్యుత కేంద్రం (ఎన్టీపీసీ)కి చెందిన దీపాంజలినగర్ ప్రాంగణంలో శని, ఆదివారాల్లో సౌత్ రీజియన్ స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహిస్తారు. ఈ పోటీల్లో రామగుండం, సింహాద్రి, కుడిగి, కయాముళ్లం, వల్లూర్ ప్లాంట్‌ల నుంచి ఉద్యోగులు పాల్గొంటారని పీఆర్‌వో మల్లయ్య తెలిపారు.

సింహాద్రి ఎన్టీపీసీ గ్రూప్ జనరల్ మేనేజర్ (జీజీఎం) నవ్‌కుమార్ సిన్హా ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు.

కోటనరవ రోడ్డు విస్తరించాలి

కోటనరవ కొత్తపాలెం రోడ్డును విస్తరించాలి. ప్రయాణికుల రాకపోకల సామర్థ్యానికి తగ్గట్టు రోడ్డు లేకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు ఇరుకుగా ఉండటంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు తప్పించుకునేందుకు ఇబ్బంది పడాల్సి వస్తోంది. రోడ్డు మొత్తం గోతులమయంగా ఉంది. ట్రాఫిక్ నిలిచిపోతోంది. స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు నిత్యం ఉద్యోగాలకు ఇదే రోడ్డునుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ప్రత్యామ్నాయ మార్గంలేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. సాధారణ ప్రయాణికులు కూడా ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు విస్తరించి ఆధునీకరించాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం

- కె.రామచంద్రరావు, నరవ

శ్మశానవాటికను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

▸ మాలమహానాడు జాతీయ గౌరవ అధ్యక్షులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్

సబ్బవరం, జనవరి 5: మండలంలో నల్లరేగులపాలెం గ్రామానికి చెందిన దళితుల శ్మశానవాటికను అదే గ్రామానికి చెందిన అగ్రకులస్తులు ఆక్రమించిన నేపథ్యంలో సదరు వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే సర్వే నంబర్ 9,10,11,12లో గల సుమారు 2ఎకరాలు ప్రభుత్వభూమిని నల్లరేగులపాలెం గ్రామానికి చెందిన దళితులు శ్మశానవాటికగా కొన్ని సంవత్సరాలుగా వినియోగించుకుంటున్నారు. ఆ భూమిపై కన్నేసిన అదేగ్రామానికి చెందిన క్షత్రియ కుటుంబీకులు కొందరు ఆక్రమించుకోవటమే కాక ఇదేమని ప్రశ్నించిన దళితులపై దౌర్జన్యానికి దిగటమేకాక కులం పేరుతో దూషించారని గత రెండు నెలలు కిందట తహశీల్దార్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పట్లో కేసు నమోదుచేసిన పోలీసులు, రెవెన్యూ అధికారులు ఇప్పటివరకూ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈనేపథ్యంలో మాలమహానాడు కేంద్రకమిటికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో శుక్రవారం కమిటీ తరపున కృష్ణస్వరూప్ నల్లరేగులపాలెం గ్రామానికి వెళ్లి విచారించారు. దళితులు ఫిర్యాదు చేయటం జరిగిందో అది వాస్తవమేనని అయినప్పటికీ రెవెన్యూ అధికారులు, పోలీసులు బాధితులకు ఎటువంటి న్యాయం చేయకపోవటం విచారకరమన్నారు. కేవలం అధికారులు అగ్రకులాల వారికి కొమ్ముకాస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకుని కబ్జాదారులపై తగిన చర్యలు తీసుకోకపోతే ఈనెల 22న ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాలమహానాడు ఏపీ ప్రధాన కార్యదర్శి దాసరి రామచంద్రరావు, జిల్లా అధ్యక్షుడు నత్తల శంకరావు, కార్యదర్శి రమేష్, సబ్బవరం మండల శాఖ అధ్యక్షుడు కాకర అప్పారావు, కార్యదర్శి రామకోటి అప్పారావు, కాకర సత్యవతి, కనకలక్ష్మి తదితరులు ఉన్నారు.



వినతిపత్రం ఇస్తున్న సబ్బవరం దళితనేతలు

లారీ ఢీ కొని వ్యక్తికి తీవ్రగాయాలు

సబ్బవరం,జనవరి 5 : మండలకేంద్రం ఇరువాడ పెట్రోల్‌బంక్‌వద్ద గురువారం రాత్రి ఓద్విచక్రవాహనాన్ని లారీ ఢీ కొన్న ప్రమాదంలో ద్విచక్రదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఇతనిని స్థానికులు 108లో విశాఖకేజీహెచ్‌కు తరలించారు. పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లి కోడూరు పంచాయతీకి చెందిన బుగతపాలెంనకు చెందిన కర్రి శివ(25)అనే లారీ డ్రైవర్ ద్విచక్ర వాహనంపై గురువారం సాయంత్రం సబ్బవరం వచ్చి తిరిగి రాత్రి 9గంటలు తర్వాత తిరిగి వెళ్తుండుగా సబ్బవరం ఇరువాడ పెట్రోల్ బంక్ సమీపంలో అనకాపల్లి నుండి సబ్బవరం వైపు వస్తున్న లారీ ఢీకొంది. ఈసంఘటనలో కర్రి శివ తలకు తీవ్రగాయం కావడంతో స్పృహతప్పి పడిపోయాడు. ఇది గమనించిన స్థానికులు అతనిని 108కి ఫోన్ ద్వారా సమాచారం అందించి కేజీహెచ్‌కు తరలించారు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. బాధితుడు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి లారీ డ్రైవర్ కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లారీ డ్రైవర్ అరెస్టు

సబ్బవరం, జనవరి 5: లారీ ఢీకున్న ప్రమాదంలో ఓవ్యక్తి మృతికి కారణమైన లారీ డ్రైవర్‌ను స్థానిక ఎస్సై కె ప్రభాకర్ రెడ్డి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వివరాల్లోకి వెలితే ఈనెల 2న సబ్బవరం కోమటి వీదికి చెందిన కర్రి నాయుడు(35)అనే వ్యవసాయకూలీ జోడుగుళ్ల వద్దకు వచ్చి తిరిగి వెల్తుండగా ఉదయం 7గంటలసమీపంలో అనకాపల్లి నుంచి పెందుర్తి వెల్తున్న లారీ ఢీకొట్టింది. ఈసంఘటనలో నాయుడు అక్కడికక్కడే మృతి చెందాడు.

అయితే ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలంలో లారీని వదిలి డ్రైవర్ పరారయ్యాడు, దీంతో కేసు నమోదు చేసిన పోలీసుల దర్యాప్తు అనంతరం లారీ డ్రైవర్ దరావతు వినోద్‌కుమార్(25)ను అదుపులోకి తీసుకొని అనకాపల్లి కోర్టుకు తరలించినట్లు తెలిపారు. అయితే లారీ డ్రైవర్ నల్గొండ జిల్లా, పంచనాయత్ తండాకు చెందిన వాడుగా గుర్తించారు.

'మలసాల'కే ఆర్ఈసీఎస్ పగ్గాలు?

చైర్మన్ పదవికి ఎంపిక చేస్తూ ముగ్గురు ఎమ్మెల్యేలు సిఫార్సు!

మంత్రి గంటా సైతం అంగీకారం! - అమరావతికి రమణరావు

కశింకోట, జనవరి 5 : కశింకోట మండలం అమీన్‌సాహెబ్‌పేటకు చెందిన మలసాల రమణరావుకు ఆర్ఈసీఎస్ చైర్మన్ పీఠం దాదాపుగా ఖరారైనట్టు ప్రచారం జరుగుతోంది. ఇప్పటి వరకు చైర్మన్‌గా వ్యవహరించిన కొటాన అప్పారావు పదవీకాలం గత ఏడాది జూన్ 25తో ముగిసింది. దీంతో చైర్మన్ పదవి రమణరావుకు కేటాయించేందుకు సంస్థ పరిధిలోని ఎమ్మెల్యేలు పీలా గోవిందసత్యానారాయణ, బండారు సత్యనారాయణ మూర్తి, పంచకర్ల రమేష్‌బాబులు అంగీకరించారని సమాచారం. దీంతో పాటు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ లేఖలు కూడా రాశారని తెలిసింది. అలాగే మంత్రి గంటా శ్రీనివాసరావు కూడా అంగీకారం తెలిపారని చెప్పుకుంటున్నారు. ఎమ్మెల్యేల లేఖలు సహకార కమిషనర్, సహకార మంత్రికి అందించేందుకు రమణరావు అమరావతికి పయనమయ్యారు. దీంతో ఈ పదవి ఎవరిని వరిస్తుందన్న ఉత్కంఠకు తెరపడినట్టైంది. ఇదిలా వుంటే, ప్రస్తుతం రమణరావు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా, విశాఖ డెయిరీ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.



మలసాల రమణరావు

ముగిసిన ఫ్రైండ్‌షిప్ క్రికెట్ కప్ టోర్నీ

పెందుర్తి, జనవరి5: రాథోగణేష్ ఆధ్వర్యంలో సన్‌గీత్ నిర్వహణలో క్రిష్ణరాయపురంలో నిర్వహించిన ఫ్రైండ్‌షిప్ క్రికెట్ కప్ టోర్నీ గురువారం రాత్రి ముగిసంది,ఈసందర్భంగా టోర్నీ విజేతగా యుసీసీ చినవాల్తేరు క్రికెట్ టీమ్ నిలవగా రన్నరప్‌గా మోడలింగ్‌బాయ్స్ టీమ్ నిలిచింది.విజేతలకు సీఐ జె,మురళీటీడీపీ అర్బన్ కార్మదర్శి అయిత సింహాచలంనాయడు సీనీనటుడు ప్రసన్నకుమార్, ప్రత్రికా సంపాదకులు వివి రమణమూర్తి, ఐరా రాష్ట్ర కార్యదర్శి వాల్మికి నాగరాజుపాల్గొని ట్రోఫిని అందజేశారుతొలుత సంస్థ నిర్వాహకులు గణేష్ సంస్థ సాధించిన విజయాలు వివరించారు. జి.సుదాకర్,టీఎంటీ మంగళరావు.ద్వారంసపూడి సాయిష్‌రెడి ్డకృష్ణమోహన్ పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

డీసీఐ ప్రైవేటీకరణకు నిరసనగా ప్రజాబ్యాలెట్

వేపగుంట,జనవరి 5: లాభాల భాటలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థయైన డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ప్రయివేటికరణను నిరసిస్తూ ప్రజా బ్యాలెట్ కార్యక్రమంను వేపగుంట కూడలిలో శుక్రవారం నిర్వహించారు. వేపగుంట కూడలిలో వెళ్లే పాదచారులు, ఉద్యోగులు, విద్యార్థుల అభిప్రాయాలను స్వీకరించి బ్యాలెట్ ద్వారా వారి నిర్ణయం స్వీకరించి డబ్బాలో వేయటం జరిగింది. అదేవిదండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను తెలపుతూ ముద్రించిన పుస్తకాన్ని అమ్మకం చేయటం జరిగింది. కార్యక్రమంలో సి.పి.ఎం నాయకులు అప్పలరాజు, బి.రమణి, ఆనంతలక్ష్మీ, లావన్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ విద్య అవసరం

▸ జన్మభూమి కో ఆర్డినేటర్ గోపన్న



మాట్లాడుతున్న జీవీఎంసీ అధికారులు

వేపగుంట, జనవరి 5 : నాయుడుతోట కృష్ణాద్రి కళ్యాణమండపంలో జన్మభూమి మాఊరులో భాగంగా విద్యా వికాసంపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం జన్మభూమి కో ఆర్డినేటర్, టౌన్ ప్లానింగ్ టి.పి.ఎస్. ఎస్.గోపన్న మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి విద్య అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యలేనిది మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. తల్లి దండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు చదువు నేర్పించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రవేశపెట్టిన పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జీవీఎంసీ యుసిడి సిబ్బంది తిరుమలరావు, జన్మభూమి కమిటి సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, దమర్‌సింగ్ శ్రీదేవి, వివిధ కాలనీలకు చెందిని మహిళా సంఘాలు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి'తో సమస్యలు పరిష్కారం

పరవాడ, జనవరి 5: జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఎంపీడీవో కె.కరుణకుమారి తెలిపారు. భరణికంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జన్మభూమి- మా ఊరు గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. వృద్ధాప్య, వితంతు, పింఛన్లుతో పాటు విద్యార్థులకు ఉపకార వేతనాలు, డ్వాక్రా మహిళలకు రాయితీ రుణాలను ఆమె అందజేశారు. సర్పంచ్ బొండా తాతారావు, డిప్యూటీ తహసీల్దార్ శ్యామకుమార్, స్థానిక నాయకురాలు బొండా సన్నిదేముడు, అధికారులు పాల్గొన్నారు.

చేతులు శుభ్రతపై విద్యార్థులకు అవగాహన

పెందుర్తి, జనవరి 5: రోటరీ క్లబ్,విశాఖ పోర్ట్ సిటీ,భాగవతుల చారటీబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పెందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నీరు- పారిశుధ్యం పరిశుభ్రతలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రస్ట్ సమన్వయకర్త కె.శ్రీనివాసరావు వీడియోఫిల్మ్‌లు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చేతులు శుభ్రపరుచుట, మరుగుదొడ్ల వినియోగం వివరించారు. 'చేతిలో ఆరోగ్యం' పుస్తకం హెచ్‌ఎం పైడపునాయుడు విద్యార్థులకు అందజేశారు

సినిమా గైడ్

పెందుర్తి

నటరాజ్ స్ర్కీన్ 1: ఎంసీఏ
స్ర్కీన్ 2: ఒక్క క్షణం (మార్నింగ్ షో) (సెకండ్ షో)
హలో (మ్యాట్నీ, ఫస్ట్ షో)